




epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com








సంపుటి : 17 సంచిక : 189 | 17-08-2025 ఆదివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00




## భారీ వర్షాలతో ప్రభుత్వం

# అప్రమత్తం

**సహాయక బృందాలతో సిద్ధం.. సీఎం**

## తెలంగాణకు భారీ

# వర్షసూచన

- వర్షలతో పొంగిపొర్లుతున్న వాగులు వంకలు
- ఆదిలాబాద్ జిల్లాలో దంచికొడుతున్న వానలు
- సింగూరు గేట్లు ఎత్తడంతో మూసుకున్న వనదుర్గామాత ఆలయం

2లో

తెలంగాణ రాష్ట్రంలోని నాలుగు జిల్లాలకు భారత వాతావరణ విభాగం ఐఎండీ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. తెలంగాణలో భారీవర్షాలు కురుస్తున్నాయి. వారం రోజులుగా కురిసిన వర్షాలకు వాగులు.. వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో ఉద్యోగస్తులు వర్క్ ఫ్రం హోం చేస్తున్నారు. అవపరమైతే తప్ప జనాలను బయటకు రావద్దని హెచ్చరిస్తున్నారు.



## క్రమశిక్షణా కమిటీకి రాజగోపాల్

# వ్యవహారం: పిసిసి

**మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యవహారం క్రమశిక్షణా కమిటీ చూసుకుంటుందని, ఆయన ఏ ఉద్దేశంతో అన్నారో తెలుసుకుంటామని తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. తనకు మంత్రి పదవి రాకుండా అడ్డుకుంటున్నారని మునుగోడు నియోజక వర్గం అభివృద్ధికి నిధులు ఇవ్వకుండా వివక్ష చూపిస్తున్నారని రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు.**

ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాజగోపాల్ రెడ్డి వ్యవహారం పరిశీలించాలని క్రమశిక్షణ కమిటీని ఆదేశించామని, రాజగోపాల్ రెడ్డి వ్యవహారాన్ని క్రమశిక్షణ కమిటీ చూసుకుంటుందని తెలియజేశారు. బిసి రిజర్వేషన్ల విషయంలో త్వరలో స్పష్టత వస్తుందని, మార్వాడీలు మనలో ఒకరని, వారిని వెళ్లగొట్టే హక్కు ఎవరికీ లేదని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఇదిలావుంటే తెలంగాణ ప్రాజెక్టుల గురించి టిడిపి ఆలోచించడం లేదని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తెలిపారు. కూటమి ప్రభుత్వం నుంచి టిడిపి బయటికి రావాలని అన్నారు. అద్దంకి మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రాజెక్టులకు అన్యాయం జరుగుతోందని మండిపడ్డారు. తమ వాట కోసం.. తాము కొట్లాడితే మీకు వ్యతిరేకం ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఆంధ్రా నీటి పంపకాల్లో బిజెపి నష్టం కలిగిస్తోందని అద్దంకి దయాకర్ విమర్శించారు.



## పోలవరంను కూలవరం

# అనగలరా?

- అక్కడో నీతి..ఇక్కడో నీతా
- కాళేశ్వరంను ఎందుకు రిపేర్ చేయరు
- బిజెపి, కాంగ్రెస్‌ల తీరుపై మండిపడ్డ కెటిఆర్

పేజీ 2లో



కాళేశ్వరం ప్రాజెక్టుకు ఒక నీతి.. పోలవరం ప్రాజెక్టుకు మరో నీతా? అని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన పలు ప్రశ్నలు సంధించారు. ఎన్నికల వేళ అనుమానాస్పదంగా కుంగిన మేడిగడ్డ పిల్లర్లపై విమర్శలు చేస్తున్నారు.



## లాపతా ఓట్ అంటూ

# రాహుల్ పోస్ట్

- నిమిషం నిడివితో ఎక్స్‌లో వీడియో
- నేటినుంచి బీహార్‌లో ఓట్ అధికార్ యాత్ర
- సెప్టెంబర్ 1 వరకు బీహార్ అంతటా రాహుల్ పర్యటన

2

## భారీ వర్షాల నేపథ్యంలో

# అప్రమత్తం కండి



- వాగులు వంకలు పొంగే ప్రమాదం ఉంది
- కలెక్టర్లు క్షేత్రస్థాయికి వెళ్లి సమాచారం సేకరించాలి
- సహాయ బృందాలతో సమన్వయం చేసుకోవాలి
- అధికారులకు సిఎం రేవంత్ రెడ్డి ఆదేశం

పేజీ 2లో

భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. వాతావరణ శాఖ సమాచారం ప్రకారం.. జగిత్యాల మినహా 15 జిల్లాల్లో అధిక వర్షపాతం, మిగతా జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైందని సీఎం తెలిపారు. నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, వికారాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందనే వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఉదయం ఉన్నతాధికారులతో మాట్లాడారు.

## వర్ష నష్టాలు

# జరక్కుండా చూడండి

- కల్వర్టుల, కాజ్‌వేల వద్ద అప్రమత్తం
- ఆర్ అండ్ బి అధికారులకు సూచన
- అధికారులతో సమీక్షించిన మంత్రి కోమటిరెడ్డి

తెలంగాణ వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఆర్‌అండ్‌బీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశించారు. అధిక వర్షాలు, వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులు, వంతెనల వివరాలపై ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షించారు.

పేజీ 2లో




# తెలంగాణకు భారీ వర్షసూచన

## వర్షలతో పొంగిపొర్లుతున్న వాగులు వంకలు

## ఆదిలాబాద్ జిల్లాలో దంచికొడుతున్న వానలు

## సింగూరు గేట్లు ఎత్తడంతో మూసుకున్న వనదుర్గామాత ఆలయం



హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలోని నాలుగు జిల్లాలకు భారత వాతావరణ విభాగం ఐఎండీ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. తెలంగాణలో భారీవర్షాలు కురుస్తున్నాయి. వారం రోజులుగా కురిసిన వర్షాలకు వాగులు.. వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో ఉద్యోగస్తులు వర్క్ ఫ్రం హోం చేస్తున్నారు. అవపరమైతే తప్ప జనాలను బయటకు రావద్దని హెచ్చరిస్తున్నారు. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలకు ఐఎండీ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. మరో పదకొండు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. మిగతా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసి.. మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని తెలిపింది. ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో కూడిన వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో 3రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఇదిలావుంటే ఆదిలాబాద్ జిల్లాలో కుండపోతగా వర్షం కురుస్తున్నది. జిల్లాలోని పలు జిల్లాల్లో శనివారం తెల్లవారుజాము నుంచి ఎడతెరపిలేకుండా వాన పడుతున్నది. దీంతో వాగులు ఉధృతంగా ప్రవహిస్తు న్నాయి. సిరికొండ మండలం లో చికమాగన్ వాగు ఉప్పొంగింది. దీంతో పలు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. నార్నూర్, గాదిగూడ మండలాల్లో లోతట్టు ప్రాంతాలు, పంట పొలాలలో వర్షపునీరు చేరి జలమయమయ్యాయి. గాదిగూడ మండలంలోని ఖడ్కి, లోకారికే, అర్జుని, దాబా, మేడిగూడ, చిత్తగూడ, నార్నూర్‌లోని బాబేఝరి ప్రధాన రహదారులపై లో లేవల్ కల్వర్టులపై వరద నీరు ప్రవహించడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. భారీ వర్షానికి ఉమ్మడి మండలంలోని జనం ఇండ్లకే పరిమితమయ్యారు. అత్యవసర సమయంలోనే బయటికి రావాలని, సమస్యలుంటే నేరుగా సంబంధిత శాఖ లేదా డయల్ 100కి సమాచారం అందించాలని నార్నూర్ సీఐ పేందూర్ ప్రభాకర్ తెలిపారు. ఉట్నూరు మండలం దంతనపల్లి వద్ద రోడ్డుపై చెట్టు- కూలిపడిపోయింది. దీంతో ఉట్నూరు నుంచి జన్నారం వైపు రాకపోకలు నిలిచిపోయాయి. ఇదిలా ఉండగా మెదక్ జిల్లాలో సింగూరు ప్రాజెక్ట్ కు భారీగా వరద చేరడంతో గేట్లు- ఎత్తారు. వరద తాకిడితో ఏడుపాయల వనదుర్గా అమ్మవారి దేవాలయాన్ని మూసేశారు. మెదక్ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం ఏడుపాయల వనదుర్గా మాత ఆలయాన్ని పూజారులు, అధికారులు మూసివేశారు. సింగూరు ప్రాజెక్టు గేట్లు- ఎత్తడంతో అమ్మవారి ఆలయం వద్ద మంజీరా నది ఉధృతంగా ప్రవహిస్తోంది. వరద ఉధృతి తగ్గిన తర్వాత ఆలయాన్ని తెరుస్తామని అధికారులు తెలిపారు. అప్పటి వరకూ రాజగోపురంలో అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పూజలు కొనసాగుతాయని వెల్లడించారు. ఏటా భారీ వరద పో-టె- త్తడంతో అమ్మవారి ఆలయాన్ని ఇలా మూసివేస్తారు.

## భారీ వర్షాలతో ప్రభుత్వం అప్రమత్తం

### సహాయక బృందాలతో సిద్ధంగా ఉండాలన్న సిఎం

హైదరాబాద్: తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపిన నేపథ్యంలో ఉన్నతాధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో సహాయక బృందాలను సిద్ధంగా ఉంచాలన్నారు. ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలను ముందుగానే మోహరించాలని చెప్పారు. భారీవర్షాల సూచన నేపథ్యంలో ఉన్నతాధికారులతో సీఎం మాట్లాడారు. వాగులు పొంగే ప్రమాదమున్న జిల్లాల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. లోతట్టు- ప్రాంతాల్లోని కుటు-ంబాలను సహాయక శిబిరాలకు తరలించాలని చెప్పారు. జలాశయాలను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని సూచించారు.

## భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి

### కిన్నరసానికి భారీగా వరదనీరు చేరిక

గోదావరి పరివాహకంలో కురుస్తున్న వర్షాలతో భద్రాచలం(ఇఠశసశ-ఠశశెప) వద్ద గోదావరి నీటిమట్టం క్రమేపీ పెరుగుతోంది. నీటిమట్టం శుక్రవారం ఉదయం 6 గంటలకు 23.6 అడుగులకు చేరింది. 12 గంటలకు 25.4, 4గంటలకు 26.3అడుగులకు చేరగా.. రాత్రికి 28 అడుగుల వరకు చేరే అవకాశం ఉన్నట్టు- అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా భద్రాచలం గోదావరి స్నానఘట్టాలపై నుంచి నీరు ప్రవహిస్తోంది. భక్తులు, పర్యాటకులకు తెలిసేందుకు ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు- చేశారు. పాల్వంచ మండలంలోని కిన్నెరసాని జలాశయానికి ఎగువ ప్రాంతం నుంచి భారీగా వరదనీరు చేరుతోంది. 404.70 అడుగులకు నీటి మట్టం పెరిగింది. మహబూబాబాద్ జిల్లాలోని పాకాల కొత్తగూడం నుంచి గుండాల, ఇల్లెందు, టేకులపల్లి, కొత్తగూడెం అటవీ ప్రాంతాల నుంచి జలాశయానికి 1,700 క్యూసెక్కుల చొప్పున నీరు చేరడంతో డ్యాం అధికారులు అప్రమత్తమయ్యారు. డ్యాం సామర్థం 407 అడుగులు కాగా 404.70 అడుగులకు నీరు చేరడంతో లోతట్టు- ప్రాంతాల ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేశారు. జలాశయం దిగువ ప్రాంతం లో ఉన్న లోతట్టు- గ్రామాల ప్రజలు వాగులు దాటొద్దని హెచ్చరికలు జారీ చేశారు.

# పోరాట యోధులను విస్మరించిన మోడీ

## స్వాతంత్ర్య ఉద్యమంలో ఆర్ఎస్ఎస్ పాత్ర లేదు

## సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

విజయవాడ,

స్వాతంత్య్ర సంగ్రామంలో ప్రాణాలర్పించిన ఆజాద్ చంద్రశేఖర్, భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు పేర్లు ప్రధాన ప్రస్తావించకపోవడం శోచనీయం అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. స్వాతంత్య్ర సంగ్రామంలో కాంగ్రెస్, సీపీఐదీ తిరుగులేని పాత్ర.. ఆర్ఎస్ఎస్ కు స్వాతంత్ర్య సంగ్రామంతో ఎలాంటి సంబంధం లేదని తేల్చి చెప్పారు. ఆర్ఎస్ఎస్ ను ప్రధాన మంత్రి మోడీ ప్రశంసించడం సీపీఐ ఖండిస్తోంది.. దేశంలో పేదరికం తగ్గిందని ప్రధాని ప్రస్తావించారు.. అయితే, 50 కోట్ల మంది వరకు బియ్యం, గోధుమలు, ఉచిత రేషన్ కార్డుల ద్వారా ఎందుకు పంపిణీ చేస్తున్నారు అని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు 47.72 అడుగుల మేర కేంద్ర ప్రభుత్వం నిర్మించాలి అని డిమాండ్ చేశారు. 196 టీ-ఎంసీల నీరు నిల్వ చేయాలి.. పోలవరం నిర్వాసితులకు పరిహారం పంపిణీ, ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి అని సీపీఐ రామకృష్ణ కోరారు. ఇక, పోలవరం- బనకచర్ల ప్రాజెక్టులో ప్రైవేట్ వ్యక్తుల జోక్యం చేసుకుంటే సీపీఐ చూస్తూ ఊరుకోదు అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తేల్చి చెప్పారు. పోలవరం- బనకచర్ల ప్రాజెక్టు ఒక అంబక్ ప్రాజెక్ట్.. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం పథకం ప్రారంభించడం సీపీఐ స్వాగతిస్తోంది.. ఆర్టీసీలో 3 వేల బస్సులు కొనుగోలు చేసి మహిళలకు ఉచిత ప్రయాణం సాఫీగా సాగేలా చేయాలి అని కోరారు. రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన ప్రభుత్వ రంగ విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయాలి.. అలాగే, ప్రభుత్వ అధ్వర్యంలోని కళాశాలలో నాణ్యమైన విద్య బోధించేలా చర్యలు తీసుకోవాలి సీపీఐ రామకృష్ణ డిమాండ్ చేశారు.

# పోలవరంను కూలవరం అనగలరా?

## అక్కడో నీతి..ఇక్కడో నీతా

## కాళేశ్వరంను ఎందుకు రిపేర్ చేయరు

## బిజెపి, కాంగ్రెస్‌ల తీరుపై మండిపడ్డ కెటిఆర్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

కాళేశ్వరం ప్రాజెక్టుకు ఒక నీతి.. పోలవరం ప్రాజెక్టుకు మరో నీతా? అని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన పలు ప్రశ్నలు సంధించారు. ఎన్నికల వేళ అనుమానాస్పదంగా కుంగిన మేడిగడ్డ పిల్లర్లపై విమర్శలు చేస్తున్నారు. 24 గంటల్లో భాజపా నేతలు ఎన్డీఎస్ఏను దించి భారత రాష్ట్ర సమితిపై బురదజల్లారు. కొట్టుకుపోయిన పోలవరం కాఫర్ డ్యామ్‌పై భాజపా నేతలు మౌనంగా ఉన్నారు. పోలవరం కాఫర్ డ్యామ్ రెండోసారి కొట్టుకుపోయినా ఎన్డీఎస్ఏకు కనిపించట్లేదా అని ప్రశ్నించారు. మేడిగడ్డలో 2 పిల్లర్లకు పగుళ్లు వస్తే కూలేశ్వరం అని విమర్శిస్తున్నారు. కాంగ్రెస్, భాజపా నేతలకు పోలవరాన్ని కూలవరం అనే ధైర్యం ఉందా అని కేటీఆర్ ప్రశ్నంచారు.జాతీయ హోదా ఇచ్చి మరీ.. సాక్షాత్తూ ఎన్డీఏ ప్రభుత్వం నిర్మిస్తున్న పోలవరం కాఫర్ డ్యామ్, రెండో సారి కొట్టుకుపోయినా ఎన్డీఎస్ఏకు కనిపించడం లేదా అని కేటీఆర్ ప్రశ్నించారు. కాళేశ్వరంలోని మేడిగడ్డలో రెండు పిల్లర్లకు పగుళ్లు వస్తే కూలేశ్వరం అని కారుకూతలు కూసిన కాంగ్రెస్, బీజేపీ నేతలకు 'పోలవరంను.. కూలవరం' అనే దమ్ము ధైర్యం ఉందా..? అని అడిగారు.తెలంగాణకు వరప్రదాయిని అయిన కాళేశ్వరం ప్రాజెక్టుకు ఒక నీతి.. పోలవరం ప్రాజెక్టుకు మరో నీతా..? అని ప్రశ్నించారు. ఏకంగా 10 అడుగుల వెడల్పు.. 7 నుంచి 8 అడుగుల లోతుకు కుంగిన పోలవరం కాఫర్ డ్యామ్‌ను గుట్టుచప్పుడు కాకుండా ఏపీలో యుద్ధప్రాతిపదికన రిపేర్ చేస్తుంటే.. తెలంగాణలో మాత్రం 20 నెలలు కావస్తున్నా మేడిగడ్డ బ్యారేజీ వద్ద తట్టెడు సిమెంట్‌కు దిక్కులేకపోవడానికి ప్రధాన కారణం ముఖ్యమంత్రి మూర్ఖత్వమే అని కేటీఆర్ మండిపడ్డారు. 2020లో పోలవరం డయాఫ్రం వాల్ రెండేండ్లకే కొట్టుకుపోయినా ఇప్పటికీ ఉలుకు లేదు, పలుకూ లేదు. మరోసారి ఏపీలో పోలవరం కాఫర్ డ్యామ్ గోదావరిపాలైనా, ఇటు- తెలంగాణలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలి 8 మంది మరణించినా ఇప్పటికీ ఎన్డీఎస్ఏ అడ్రస్ లేదు. పంజాబ్‌నే తలదన్నే స్థాయిలో తెలంగాణలో వ్యవసాయ విప్లవాన్ని సృష్టించి, దేశానికే అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ రైతును తీర్చిదిద్దిన కేసీఆర్‌పై కక్షతో కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీజేపీ పార్టీలు సాగిస్తున్న మూకుమ్మడి కుట్రలను కాలరాస్తాం.. తెలంగాణకు జీవనాడి అయిన కాళేశ్వరం ప్రాజెక్టును కంటికి రెప్పలా కాపాడుకుంటాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. జై తెలంగాణ.. జై కాళేశ్వరం.. అని కేటీఆర్ నినదించారు.

# లాపతా ఓట్ అంటూ రాహుల్ పోస్ట్

నిమిషం నిడివితో ఎక్స్‌లో వీడియో
నేటినుంచి బీహార్‌లో ఓట్ అధికార్ యాత్ర
సెప్టెంబర్ 1 వరకు బీహార్ అంతటా రాహుల్ పర్యటన

న్యూఢిల్లీ/పాట్నా,

ఓట్ చోరీకి పాల్పడుతోందంటూ ఎన్నికల కమిషన్‌పై వరుస విమర్శలు గుప్పిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ మరోసారి ఓట్ల చౌర్యంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. హాస్యం, వ్యంగ్యం మేళవించిన స్పూఫ్ వీడియోను శనివారంనాడు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఎన్నికల సంఘం బీహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు వ్యతిరేకంగా, ప్రజల ఓటు- హక్కుపై జరుగుతున్న దాడికి వ్యతిరేకంగా లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ ఆదివారం 'ఓటు- అధికార్ యాత్ర'ను చేపట్టనున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నేత అఖిలేష్ ప్రసాద్ సింగ్ తెలిపారు. ఆయన శనివారం పాట్నాలో జరిగిన మీడయా సమావేశంలో మాట్లాడుతూ.. బీహార్‌లో ఓటు- అధికార్ యాత్రను ససారం నుంచి రాహుల్ గాంధీ ప్రారంభించనున్నారు. ఈ యాత్ర బహుశా సెప్టెంబర్ 1న ముగియనుంది. ఈ యాత్ర ముగిసేవరకు రాహుల్ రాష్ట్రంలోనే ఉండనున్నారు. ఈ యాత్ర కోసం ముందుగానే అనుమతులు తీసుకున్నాము. ఈ యాత్ర రాష్ట్రంలోని 25 జిల్లాలను కవర్ చేస్తుంది. ఆగస్టు 20, 25, 31 తేదీల్లో యాత్రకు విరామం. సెప్టెంబర్ 1 పాట్నాలో జరిగే ర్యాలీతో ఈ యాత్ర ముగుస్తుంది. ఈ యాత్రలో బీహార్ అసెంబ్లీ ప్రతిపక్షనేత తేజస్వియాదవ్ పాల్గొంటారు. ఆర్‌జెడితోపాటు- ఇండియా బ్లాక్‌లోని ఇతర పార్టీలైన వామపక్ష పార్టీల నేతలు కూడా పాల్గొనున్నారని ఆయన అన్నారు. బిహార్ ఓటర్ల జాబితాలో లోపాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పిస్తున్న సంగతి తెలిసిందే. దీనికి వ్యతిరేకంగా 'లాపతా ఓటు-' అనే -టైటిల్‌తో వీడియోను ఎక్స్‌లో శనివారం విడుదల చేశారు. నిమిషం నిడివి ఉన్న ఆ వీడియోలో.. పోలీసు స్టేషన్‌లో ఓ వ్యక్తి తన ఓటు- చోరీ చేశారని, ఇంకా లక్షల ఓట్లు- చోరీ అయ్యాయని అధికారులకు ఫిర్యాదు చేస్తారు. పోలీసు సిబ్బంది చెక్ చేసి అందులో తమ ఓట్లు- కూడా గల్లంతుకావడంతో నిర్ఘాంతపోతారు. అలా ఆ వీడియా ముగుస్తుంది. దీనిని రాహుల్ తన అధికారిక ఎక్స్‌లో పోస్టు చేస్తూ.. ఓటర్లందరూ చైతన్యంతో ఓ ఉద్యమంలా ముందుకు సాగాలి. మీ ఓటు- చోరీ అయితే మీ ప్రాథమిక హక్కు చోరీ అయినట్లే అని పేర్కొన్నారు. దీనికి వ్యతిరేకంగా మనమందరం ఉద్యమంగా పోరాడి మన హక్కులను కాపాడుకుందామన్నారు. ఓట్ల చోరీ అనేది 'డూ ఆర్ డై' సమస్యగా కాంగ్రెస్ పేర్కొంది. ఓట్లు- గల్లంతైన వారి కోసం ఓ వెబ్ పోర్టల్‌ను కూడా ప్రారంభించింది. అందులో పోల్ ప్యానెల్ నుంచి ఓట్ల గల్లంతుకు వ్యతిరేకంగా నమోదు చేసుకోవడానికి, అధికారుల నుంచి జవాబుదారీతనం కోరడానికి, డిజిటల్ ఓటరు జాబితాల డిమాండ్‌కు మద్దతు తెలియజేయడానికి ఆ వెబ్ పోర్టల్‌ను ప్రారంభించింది.

# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తం కండి

## వాగులు వంకలు పొంగే ప్రమాదం ఉంది

## కలెక్టర్లు క్షేత్రస్థాయికి వెళ్లి సమాచారం సేకరించాలి

## సహాయ బృందాలతో సమన్వయం చేసుకోవాలి

## అధికారులకు సిఎం రేవంత్ రెడ్డి ఆదేశం

హైదరాబాద్,

భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. వాతావరణ శాఖ సమాచారం ప్రకారం.. జగిత్యాల మినహా 15 జిల్లాల్లో అధిక వర్షపాతం, మిగతా జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైందని సీఎం తెలిపారు. నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, వికారాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందనే వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఉదయం ఉన్నతాధికారులతో మాట్లాడారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలను ముందుగానే మోహరించామని, వారు కలెక్టర్లతో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపడతారని సీఎం తెలిపారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు- ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలని సీఎం ఆదేశించారు. నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని సీఎం ఆదేశించారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలని.... పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు- చేసి పర్యవేక్షణ చేయాలన్నారు. నిరంతరాయంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వర్షపు నీరు నిల్వ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించి అంటు-వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున నగర, పురపాలక, గ్రామ పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సీఎం ఆదేశించారు. వైద్యారోగ్య శాఖ తగినంత మందులు అందుబాటు-లో ఉంచుకోవాలని... అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ప్రాణనష్టం, ఆస్తినష్టం,పశునష్టం చోటుచేసు కోకుండా జాగ్రత్తలు వహించాలని సీఎం తెలిపారు. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య, పురపాలక, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్డీఆర్‌ఎఫ్ సిబ్బంది సమన్వయంతో సాగాలని సీఎం సూచించారు. హైదరాబాద్ నగరంలో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్‌ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్‌ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# వర్ష నష్టాలు జరక్కుండా చూడండి

## కల్వర్టుల, కాజ్‌వేల వద్ద అప్రమత్తం

## ఆర్ అండ్ బి అధికారులకు సూచన

## అధికారులతో సమీక్షించిన మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్,

తెలంగాణ వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఆర్‌అండ్‌బీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశించారు. అధిక వర్షాలు, వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులు, వంతెనల వివరాలపై ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షించారు. వరద ప్రవాహాలకు రాష్ట్ర వ్యాప్తంగా 454 చోట్ల ఆర్ అండ్ బీ రోడ్లు దెబ్బతిన్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. 629 కిలో మీటర్ల రోడ్డు దెబ్బతిన్నట్లు- అధికారులు నివేదిక ఇచ్చినట్లు- చెప్పారు. రోడ్ల మరమ్మత్తులపై పనులు ప్రారంభించినట్లు- పేర్కొన్నారు. గత ప్రభుత్వం వేసిన నాణ్యతా రహిత రోడ్ల వల్లే ఇలాంటి పరిస్థితులు ఏర్పాడ్డాయని ఆరోపించారు. భారీ వర్షాల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన రోడ్ల డ్యామేజీపై అధికారులతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..భారీ వర్షాల కారణంగా 22 చోట్ల రోడ్లు తెగిపోతే వెంటనే 4 చోట్ల తాత్కాలిక పునరుద్ధరణ చేసినట్లు- మంత్రి వెంకట్ రెడ్డి చెప్పుకొచ్చారు. 171 చోట్లలో ఇంకా కాజ్ వే, కల్వర్టులు వద్ద వరద ప్రవాహం ఉన్నట్లు- పేర్కొన్నారు. 108 రాకపోకలకు ఇబ్బంది ఉన్న ప్రాంతాలను గుర్తించినట్లు- చెప్పారు. 71 చోట్ల క్లియర్ చేయగా.. మిగతా చోట్ల సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్లు- వివరించారు. వాగుల వెంట 58 కి.మీ రోడ్డు కోతకు గురైందని, అందులో 378 మీటర్ల రోడ్డును ప్రభుత్వం మూసివేసిందని తెలిపారు. మొత్తంగా 147 చోట్లలో కాజ్ వే, మైనర్ బ్రిడ్జిలు, కల్వర్టులు తాత్కాలికంగా, శాశ్వతంగా పునరుద్ధరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టనున్నట్లు- వెల్లడించారు. భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అవసరమైతే తప్ప రావొద్దని మంత్రి సూచించారు. వర్షాలు తగ్గుముఖం పట్టేవరకు కల్వర్టులు, లో లెవెల్ వంతెనలు, కాజ్ వేల వద్ద ఇంజినీర్లు విధిగా తరచూ క్షేత్ర స్థాయి పరిశీలన చేయాలన్నారు. ప్రాణనష్టం జరగకుండా ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలన్నారు. అందుకు పోలీస్, విద్యుత్, రెవెన్యూ, నీటిపారుదల, పంచాయతీ రాజ్ శాఖల విభాగాలతో ఆర్ అండ్ బీ అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రజా రవాణాకు ఎక్కడా ఇబ్బంది లేకుండా తెగిన రోడ్లు, కల్వర్టులు వద్ద తాత్కాలిక పునరుద్ధరణ చర్యలు వెంటనే చేపట్టాలన్నారు. అధికారులు జిల్లా హెడ్ క్వార్టర్స్‌లోనే ఉండాలని, క్షేత్ర స్థాయి పరిస్థితులు ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని మంత్రి ఆదేశించారు.

# రక్తి కట్టని నేతల రాజకీయ డ్రామాలు !

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడివడ్డాక లెక్కలు తీస్తే రెండు రాష్ట్రాల్లోనూ అప్పులు విపరీతంగా పెరిగాయి. ఒకరిపై ఒకరు బురదజల్లుకుంటున్నారే తప్ప..సమస్య గురించి మాట్లాడడం లేదు. అప్పులు తీర్చే విధమేమిటో చెప్పడం లేదు వేలకోట్లు వడ్డీలకు చెల్లిస్తున్నారు తప్ప, దుబారా అరికట్టే ప్రయత్నం చేయడం లేదు. దుబారా నేతల జీతాలు, విమానాలు, హెలికాప్టరల్ ఖర్చు కింద ఉంది. అలాగే ఉచిత పథకాల కిందా పద్దు ఉంది. ఇవన్నీ అరికట్టకుండా ఐదేళ్లు పాలించినా అప్పులుపెరుగుతాయే తప్ప తగ్గవని గుర్తించాలి. ప్రజలు కూడా ఉచితాలకు అలవాటు పడితే మనమీదే భారం పడుతుందని గమనించాలి. ఇకపోతే ఎపిలో చంద్రబాబు అమరావతి, పి-4 అంటూ పరుగులు తీస్తున్నారు. అమరావతిలో ఉన్న భూమి చాలదన్నట్లు మరో 45 వేల ఎకరాలకు టెండర్ పెట్టారు. జగన్‌ను విమర్శిస్తూ...మరిన్ని అప్పులు చేసేస్తున్నారు. వడ్డీల భారం ప్రజలకు తప్పడం లేదు. గమ్మత్తు ఏంటంటే రెండు రాష్ట్రాల్లో కూడా ఇదే పద్దతి కొనసాగుతోంది. అప్పులు తేవడం, వడ్డీలు కట్టడం ఇదే పాలనగా సాగుతోంది. సకాలంలో జీతాలు చెల్లించడం కూడా ఘనకార్యంగా చెప్పుకుంటున్నారు. మరోవైపు రాజకీయంగా ఎదురుదాడితో నిరంతరం విమర్శలకు పదను పెడుతున్నారు. ఎపిలో జగన్‌ను విమర్శించడంతోనే టిడిపి నేతల కాలం గడిచిపోతోంది. పెన్షన్లు పెంచాం, స్త్రీశక్తి పథకం అమలు చేశాం, సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసాం అన్న నినాదం మార్మోగుతోంది. పులివెందుల విజయంతో బ్రహ్మాండం ద్దలు అయినట్లుగా ప్రచారం చేసుకుంటున్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ తమపై కేసులు పెడతామని బెదిరించారని సింగపూర్ ప్రభుత్వ నేతలు తన పర్యటన సందర్భంలో చెప్పినట్టు చంద్రబాబు నాయుడు మంత్రివర్గ సమావేశంలో వివరించారని సమాచారం. జగన్‌ను రాజకీయంగా అణగదొక్కితేనే టిడిపి నిలుస్తుంది. అందుకే పులివెందులలో నానా డ్రామాలు ఆడారు. జగన్ అధికారంలో ఉండగా అంతకుమించి అన్నట్లుగా వ్యవహరించారు. ఇప్పుడు టిడిపికి సమయం వచ్చింది. ఈ క్రమంలో సింగపూర్ పర్యటన తరవాత తాను వారిని బాబు దువ్వి, క్షమాపణలు కూడా చెప్పాననన్న రీతిలో చంద్రబాబు వివరణ ఇచ్చుకున్నారు. వారు మళ్లీ అమరావతికి రావడానికి విముఖంగా వున్నారని, ఆఖరుకు పెట్టుబడిదారుల సమావేశానికి రావడానికి కూడా బలవంతంగా ఒప్పించానని కూడా చంద్రబాబు చెప్పుకొచ్చారు. అయితే జగన్‌పై తాము కేసులు పెడతామని చెప్పినట్టు- ఆయన సింగపూర్‌లో వుండగానే టిడిపి అధికారిక ట్విటర్‌లో పేర్కొన్నారు. ఇంతకూ ఎవరి మీద ఎవరు కేసులు పెడతామన్నారనేది త్వరలో తేలనుంది. అయితే జగన్ వర్సెస్ కూటమి అన్నట్లుగా ఎపి రాజకీయాలు సాగుతున్నాయి. చెల్లి షర్మిల కూడా సమయం చిక్కినప్పుడల్లా అన్న జగన్‌పై చిర్రున లేస్తున్నారు. మొత్తంగా జగన్‌కుకాలం కలసి రావడం లేదు. ఇదిలావుంటే ఇక తెలంగాణలో బిసి రిజర్వేషన్ల రాజకీయం నడుస్తోంది. స్థానిక ఎన్నికలు ముగిసే వరకు ఇదే నడుస్తుంది. తెలంగాణ రాజకీయాల్లో ఒక విచిత్రం ఏమంటే కీలకమైన మూడు పార్టీలూ మిగిలిన రెండు పార్టీలూ కుమ్మక్కు అయ్యాయని పరస్పరం ఆరోపించుకుంటున్నాయి. బిసి బిల్లు గట్టెక్కక పోవడానికి బిఆర్ఎస్, బిజెపిలు కుమ్మక్కయ్యాయని కాంగ్రెస్ ఆరోపిస్తుంది. కాంగ్రెస్, బిఆర్ఎస్ కుమ్మక్కయ్యిందని బిజెపి ఆరోపిస్తోంది. కాంగ్రెస్, బిజెపి కుమ్మక్క య్యిందని బిఆర్ఎస్ ఆరోపిస్తోంది. మొత్తంగా తమాషా రాజకీయాలు నడిపిస్తున్నారు. బిజెపి, బిఆర్ఎస్ ఒకటేనని కాంగ్రెస్ అంటుంటే...కాంగ్రెస్ బిజెపితో కుమ్మక్కయిందని బిఆర్ఎస్ తిట్టిపోస్తుంటుంది. నేనేం తక్కువ అన్నట్టు కాంగ్రెస్, బిఆర్ఎస్ 'మ్యాచ్ ఫిక్సింగ్' అంటుంటుంది బిజెపి. మొత్తంగా రాజకీయంగా మైలేజీ కోసం మూడు రాజకీయ పార్టీలు నానా తంటాలు పడుతున్నాయి. బిసి రిజర్వేషన్ లెక్కలు తేలేలా లేవు. స్థానిక ఎన్నికలకు కేవలం పార్టీపరంగా రిజర్వేషన్లను అమలు చేసుకోక తప్పదు. ఇదిలావుంటే పానకంలో పుడకలా తాజాగా కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రేవంత్‌పై బాహాటంగా తిరుగుబాటు ప్రకటించారు. మునుగోడే ముఖ్యం అంటూనే తన మంత్రి పదవి కోరికనుపదేపదే వల్లె వేస్తున్నారు. తనకు మంత్రి పదవి ఇస్తానని మాట తప్పారని ఆరోపిస్తున్నారు. వచ్చే పదేళ్లు నేనే ముఖ్యమంత్రిగా వుంటానని రేవంత్ చెప్పడంలో రాజకీయంగా దాడి ప్రారంభంచారు. రాజగోపాల్ గతంలో బిజెపిలో చేరి, మునుగోడులో చతికిల పడి, మళ్లీ ఎన్నికల ముందే కాంగ్రెస్‌లోకి వచ్చి ఎమ్మెల్యేగా గెలిచారు. కాంగ్రెస్‌లో రాడానికి మంత్రి పదవిని డిమాండ్ చేసినట్లు చెబుతున్నారు. ఇప్పుడు మంత్రి పదవి లేకుంటే ఆయన రాజకీయ మనుగడ కష్టంగా మారనుందన్న రీతిలో మాట్లాడుతున్నారు. అయితే మంత్రి పదవి అన్నది రాహుల్ పెట్టే భిక్ష. ఆయన ఒకే చేస్తేనే ఇక్కడ పదవి వస్తుంది. ఇది జగమెరిగిన సత్యం. రాజగోపాల్ ఏదయినా రాహుల్‌తో తేల్చుకోవాలి. కాకా పట్టాల్సింది అక్కడే. ఇక తెలంగాణ రాజకీయాల్లో మరో తమాషా ఏమంటే బిజెపిలో కేంద్రమంత్రులు బండి సంజరు, కిషన్ రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్‌లు మూడు శిబిరాలైతే బిఆర్ఎస్‌లో కెసిఆర్ గాక కెటిఆర్, కవిత, హరీశ్‌ల మధ్య ప్రత్యక్ష పోటీనే నడుస్తున్నది. తమ పార్టీని బిజెపిలో కలిపేందుకు కొన్ని దయ్యాలు పని చేస్తున్నాయని కవిత అంటుంటే, ఆమె వెనక అదృశ్య శక్తులు చేరి ఇలా మాట్లాడిస్తున్నాయని విధేయ నేతల ఆరోపణ. కాంగ్రెస్‌లో సరే ఎలాగూ వేర్వేరు నేతలు పోటీ పడుతూనే వుంటారు. ఈ రాజకీయ మాయాజాలంలో ఎవరు ఏమిటో ప్రజలకు బాగా తెలుసు. వారు దగ్గరనుంచి అన్నీ గమనిస్తున్నారని ఆయా పార్టీల నేతలు గుర్తించాలి. తమ డ్రామాలను ప్రజలు గుర్తిస్తున్నాని కూడా గమనించాలి. ఇలాగే రాజకీయ డ్రామాలు ఆడితే ఏదో ఒకరోజు ఓప్పుడో ఒకప్పుడు వారు తమ అక్కసు వెళ్లగక్కగ తప్పదు.

## పాక్ వరద మృతులు 321కి చేరిక

**లాహోర్,**

పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌ల్లోని పలు ప్రాంతాల్లో వరదలకు మృతి చెందిన వారి సంఖ్య 321కు చేరుకుంది. ఈ విషయాన్నిఅక్కడి అధికారులు వెల్లడించారు. గల్లంతయిన వారి కోసం గాలిస్తున్నారు. గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఆకస్మిక వరదల కారణంగా రెండు రోజుల్లోనే 321 మంది మరణించినట్లు- అధికారులు వెల్లడించారు. ఖైబర్‌పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోనే 307 మంది చనిపోయినట్లు- ఆ రాష్ట్ర విపత్తు నిర్వహణ విభాగం పేర్కొంది. ఖైబర్‌పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని లోయర్ దిర్, బజౌర్, అబోటాబాద్, జబ్రారీతో సహా పలు ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో భారీ విధ్వంసం చోటు-చేసుకుంది. వరదల కారణంగా పదుల సంఖ్యలో భవనాలు, పాఠశాలలు దెబ్బతిన్నాయి. పలు వంతెనలు కూడా కొట్టు-కుపోయాయి. అనేక రహదారులు జలదిగ్బంధమయ్యాయి. వరదల్లో అనేక మంది గల్లంతైనట్లు- అధికారులు వెల్లడించారు. వీరికోసం ముమ్మర గాలింపు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికి తీసేందుకు దాదాపు 2వేల మందితో ఆపరేషన్ కొనసాగుతున్నట్లు- అధికారులు వెల్లడించారు. మరోవైపు పాక్‌లోని మరిన్ని ప్రాంతాలకు భారీ వర్ష ముప్పు ఉన్నట్లు- స్థానిక వాతావరణ విభాగం హెచ్చరికలు జారీ చేసింది.

## ముంబైలో భారీ వర్షంతో అతలాకుతలం

### వరదలు ముంచెత్తడంతో జనం అవస్థలు

**ముంబై,**

భారీ వర్షాలు ముంబైని ముంచెత్తుతున్నాయి.గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు శనివారం వరదలు ముంబైని అతలాకుతలం చేశాయి. వీధులు, రోడ్లపై భారీ ఎత్తున వరద నీరు నిల్చిపోవడంతో జనజీవనం స్తంభించిపోయింది. విక్రోలీ పార్క్ సైట్ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడి ఇద్దరు చనిపోయారు.. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. శనివారం భారీ వర్షాలు కురుస్తాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. మరోవైపు భారీ వర్షాలతో లాతోర్ జిల్లా వణికిపోతోంది. జిల్లాలో టెర్నా, మంజారా నదుల ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. భారీ వరద ముంపు ఉన్నందున నది పరివాహక ప్రాంతంలో ప్రజలు వెంటనే ఖాళీ చేయాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. లాతూర్ జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఒఃఉ) రెడ్ అలర్ట్ జారీ జారీ చేసింది. శనివారం తెల్లవారుజామున 1 గంటల నుంచి4 గంటల మధ్య ముంబైలో అత్యంత భారీ వర్షపాతం నమోదైంది.పశ్చిమ ,తూర్పు శివారు ప్రాంతాలు అత్యధికంగా దెబ్బతిన్నాయి. పశ్చిమాన మరోల్ ఫైర్ స్టేషన్ లో 207 మిమీ,నారియల్వాడి స్కూల్, శాంటాక్రూజ్ 202 మిమీ వర్షపాతం నమోదు అయింది. తూర్పున ఠాగూర్ నగర్ స్కూల్, విక్రోలి 196 మిమీ , బిపి ఆఫీస్, విక్రోలి195 మిమీ లవర్షం కురిసింది.

## శ్రీరాం సాగర్‌కు భారీగా వరదనీరు

### జలకళ సంతరించుకున్న ప్రాజెక్ట్

**నిజామాబాద్,**

ఉత్తర తెలంగాణ వరప్రదాయనిగా పేరుగాంచిన శ్రీ రామసాగర్ ప్రాజెక్టు కు భారీగా వరదనీరు చేరుతోంది. ఎగువన గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు మహారాష్ట్ర బాబ్లీ, విష్ణుపురి, మాలేగావ్ ప్రాజెక్టుల నుండి ఎస్సారెస్పీ ప్రాజెక్టులోకి 89,466 వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులు 80.501 టిఎంసిలు ఉండగా శనివారం మధ్యాహ్నం వరకు 1082.30 అడుగులు 51.659 టిఎంసిలుగా ఉందని ప్రాజెక్టు ఎ.ఇ.ఇ.రవి తెలిపారు. ప్రధాన కాలువ కాకతీయ ద్వారా 4,625 వేల క్యూసెక్కులు, మంచి నీటి అవసరాలకు మిషన్ భగీరథ ద్వారా 231 క్యూసెక్కులు, అలీ సాగర్ ఎత్తిపోతల పథకానికి 180 క్యూసెక్కులు, ఆవిరి రూపంలో 541 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నామన్నారు. గత ఏడాది ఇదే రోజున ప్రాజెక్టు నీటిమట్టం 1081.10 అడుగులు 48.071 టిఎంసిలుగా ఉందని.. జూన్ 1 నుండి ఇప్పటివరకు 46.930 టిఎంసిల నీరు వచ్చి చేరిందని వివరించారు. జూన్ 1 నుండి ఇప్పటివరకు 8.937 టిఎంసీ ల నీరు విడుదల చేశామని అధికారులు తెలిపారు.గోదావరి నదిలో భారీగా వరద నీరు పెరిగే అవకాశం ఉన్నందున గోదావరి నదీ పరిసర ప్రాంతాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అలాగే పశువుల కాపర్లు, గొర్ల కాపరులు, చేపలు పట్టేవారు, రైతులు మరియు సామాన్య జనం గోదావరి నదిని దాటే ప్రయత్నాలు చేయవద్దని ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.చక్రపాణి తెలిపారు.

## ఉచిత బస్స్ టికెట్‌తో సెల్ఫీ పంపండి: లోకేశ్

**అమరావతి**

రాష్ట్రంలో మహిళా సాధికారత ఎలా ఉందో ప్రపంచానికి చాటుదామని విద్య, ఐటీ- శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ఉచిత బస్సు టికెట్‌తో సెల్ఫీ దిగి ట్యాగ్ చేయాలని మహిళలను కోరారు. సురక్షితంగా.. గౌరవంతో కూడిన ఉచిత బస్సు ప్రయాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ మహిళకు కల్పిస్తోందని వెల్లడించారు. మహిళలకు కల్పిస్తున్న ప్రతి ఉచిత బస్సు టికెట్ ఆశ, స్వేచ్ఛ, గౌరవంతో కూడినదని వ్యాఖ్యానించారు. ఇది స్వాతంత్య్రం, సమానత్వంతో కల్పించిన అవకాశం అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్త్రీ శక్తి, ఉచిత బస్సు ప్రయాణ పథకంతో మహిళలకు సాధికారత కల్పించడం గర్వంగా ఉందని మంత్రి లోకేశ్ అన్నారు.

## డివైడర్‌ను ఢీకొన్న కారు

### భారీగా బయటపడ్డ గంజాయి

**హైదరాబాద్,**

రంగారెడ్డి జిల్లా విజవాడ హైకేలో ఉన్న అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాటసింగారం వద్ద కారు డివైడర్‌ను ఢీకొట్టింది. ప్రమాదానికి గురైన కారులో 16 కేజీల గంజాయి ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. మహబూబాబాద్‌కు చెందిన భూక్యా నాయక్ ఒడిశా నుంచి మహారాష్ట్రకు గంజాయి తరలిస్తుండగా ప్రమాదం జరిగినట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది. నిందితుడు భూక్యా నాయక్‌తో పాటు- సెల్‌ఫోన్, 16 కేజీల గంజాయి, కారును స్వాధీనం చేసుకున్నట్టు- పోలీసులు తెలిపారు.

## హాస్టల్ నిర్వాహకుడిపై మహిళల దాడి

**హైదరాబాద్,**

మాదాపూర్‌లో ఉమెన్స్ హాస్టల్ నిర్వాహకుడిపై మహిళలు దాడి చేసిన ఘటన కలకలం రేపింది. మాదాపూర్ ఇమేజ్ గార్డెన్ రోడ్డులో అర్ణవ్ ప్లాజాలో ఉన్న ఎన్‌పీపీ ఎగ్జిక్యూటివ్ ఉమెన్స్ హాస్టల్‌లో 16 ఏళ్ల బాలిక ఉంటోంది. బాలికపై హాస్టల్ నిర్వాహకుడు సత్య ప్రకాష్ లైంగిక దాడికి పాల్పడ్డాడని ఆరోపిస్తూ కొందరు మహిళలు ఆందోళనకు దిగారు. పూలకుండీలను ధ్వంసం చేసిన మహిళలు, సత్యప్రకాష్‌పై దాడికి దిగారు. హాస్టల్‌లో గొడవ జరుగుతోందని డయల్ 100కు సమాచారం రావడంతో పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని పరిస్థితి అదుపు చేశారు. దాడికి పాల్పడిన మహిళలతో పాటు-, సత్య ప్రకాష్‌ను మాదాపూర్ పీఎస్‌కు తరలించారు. మైనర్ బాలికపై లైంగిక దాడి జరగలేదని, కావాలనే పథకం ప్రకారం తనపై దాడి చేశారని సత్య ప్రకాష్ ఆరోపించారు. అయితే కేసును విచారి స్తున్నామని పోలీసులు తెలిపారు.

## కంగనా రనౌత్ ద్విపాత్రాభినయం

### అటురాజకీయం ..ఇటు సినిమా రంగం

### ఆడవారి నెలసరి బాధలపై హాట్ కామెంట్స్

**న్యూఢిల్లీ,**

నటి, ఎంపి కంగనా రనౌత్ ఏ విషయంలో అయినా ముక్కుసూటిగా ఉంటారు. ఎంపిగా ఆమె హిమాచల్ మండి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. నెలసరి సమయంలో ఉండే బాధ, ఇబ్బందులు సామాన్య మహిళలకే కాదు.. సెలబ్రిటీలకు తప్పవన్నారు నటి, ఎంపీ కంగనా రనౌత్. వారు కూడా ఈ సమస్యలకు అతీతం కాదన్నారు. సినీరంగం నుంచి రాజకీయ రంగ ప్రవేశం చేసిన కంగనా తాజాగా ఈ రెండు రంగాలను పోలుస్తూ మహిళగా తాను ఎదుర్కొంటున్న సమస్యను పంచుకున్నారు. ఈ రెండు రంగాలు పూర్తిగా భిన్నమైనవి. ఇండస్ట్రీలో హీరోయిన్స్‌కు కారవాన్‌లు ఉంటాయి. అవుట్‌డోర్ చిత్రీకరణల సమయంలో ప్రత్యేకమైన సదుపాయాలు కూడా చిత్రబృందం ఏర్పాటు చేస్తుంది. దాంతో పీరియడ్స్ సమయంలో మరింత శ్రద్ధ తీసుకునే వీలుంటుంది. వాష్‌రూమ్‌లకు వెళ్లే సదుపాయం ఉంటుంది. విశ్రాంతి కూడా తీసుకోవచ్చు. అవసరం అనుకుంటే టీమ్‌తో చెప్పి మినరల్ వాటర్‌ను కూడా వేడి చేసి ఉపయోగించుకోవచ్చు. కానీ, ఇప్పుడు నేను ఉంటోన్న రంగం పూర్తిగా వేరు. ఒక్కోసారి పర్యటనలో భాగంగా రోజుకు 12 గంటలు ప్రయాణించాల్సి వస్తుంది. కనీసం టాయిలెట్‌కు వెళ్లడానికి కూడా ఉండదు. నాకే కాదు.. ఇతర ఎంపీలకు కూడా ఇదే సమస్య ఉంది. అందరూ అనుకునేంత చిన్న ఇబ్బంది కాదిది. పెద్ద విపత్తుతో పోల్చొచ్చు. దీన్ని వర్ణించడం కూడా అసాధ్యం అని తెలిపారు. తన నటనతో నాలుగు జాతీయ అవార్డులను సొంతం చేసుకున్న ఈ నటి.. 2024లో భాజపా తరఫున హిమాచల్‌ప్రదేశ్‌లోని మండీలో ఎంపీగా పోటీ- చేసి విజయం సాధించారు. అమ్మాయిలు వయసులో ఉండి ఏదైనా సాధించాలనే పట్టుదలతో ఉన్నప్పుడు ఒక పెళ్లి అయ్యి పిల్లలు ఉన్న వ్యక్తి మీతో సంబంధం పెట్టుకోవాలని ప్రయత్నిస్తే అది మగవాడి తప్పు కాదు. మీరు పెళ్ళి అయిన వాళ్ళతో సంబంధం పెట్టుకోవడం మీ తప్పు అని జనాలు ఎప్పుడూ మహిళను తప్పుగా చూస్తారు. ఇలాంటి సందర్భాల్లో అమ్మాయి తప్పు చేసినట్లే, మగవాడి తప్పు చేశాడు అని ఎవరు అనుకోరంటూ కంగనా అభిప్రాయపడింది. అలాగే డేటింగ్ యాప్స్ వాడకం గురించి కంగనా మాట్లాడుతూ.. ఇవి సమాజంలో మురికి కాలువ లాంటివని.. ఆత్మవిశ్వాసం లేనివారు, ఎవరో ఒకరి గుర్తింపు కోసం చూసేవాళ్లు మాత్రమే ఇలాంటివి వాడుతారని కంగాన చెప్పుకొచ్చింది. పెద్దలు కుదిర్చిన వివాహం ద్వారా అయిన లేదా చదువుకున్న -టైంలో అయిన అమ్మాయిలు తమ పార్ట్‌నర్‌లను వెతుక్కోవాలని కంగనా సూచించింది. అలాగే లివ్-ఇన్ రిలేషన్‌లు అమ్మాయిలకు సురక్షితం కాదని కంగనా చెప్పుకొచ్చింది. ఇలాంటి రిలేషన్‌లో అమ్మాయిలకు గర్భం వస్తే కుటుంబం నుంచి సరైన తోడు ఉండదని చెప్పుకొచ్చింది. ఇకపోతే నెలసరి బాధలపై ఇటీవల నటి జాన్వీ కపూర్ కూడా స్పందించిది. అబ్బాయిలకు ఈసమస్య ఉంటే తెలిసేదని వ్యాఖ్యానించింది.

## రజనీకి చంద్రబాబు, మోడీల అభినందనలు

### కృతజ్ఞతలు తెలిపిన తలైవా రజనీ కాంత్

**చెన్నై,**

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకు అగ్ర కథానాయకుడు రజనీకాంత్ ధన్యవాదాలు తెలిపారు. తలైవా ఇండస్ట్రీకి వచ్చి 50 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా రెండు రోజుల నుంచి సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కూడా ఆయనకు అభినందనలు తెలిపారు. చంద్రబాబు పోస్ట్‌ను షేర్ చేసిన రజనీ.. ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.మీ మాటలు నా హృదయాన్ని తాకాయి. మీ అభినందనలు నాకు ఆనందాన్నిచ్చాయి. మీ సందేశం నా మనసుకు హత్తుకుంది. ఈ శుభాకాంక్షలు నాలో స్ఫూర్తి నింపాయి. మీ లాంటి వ్యక్తుల ప్రేమ, స్నేహంతో నేను సినిమా పరిశ్రమలో ఉత్తమంగా రాణించడానికి కృషిచేస్తాను అంటూ చంద్రబాబుకు రజనీకాంత్ థాంక్స్ చెప్పారు. ఆగస్టు 15 నాటికి సూపర్ స్టార్ ఇండస్ట్రీలో ప్రవేశించి 50 ఏళు పూర్తయిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయనతో ఉన్న ఫొటోను పంచుకొని ఏపీ సీఎం శుభాకాంక్షలు తెలిపారు. రజనీకాంత్ తన సినిమాలతో ప్రేక్షకులను అలరించడమే కాకుండా సందేశాలు కూడా ఇస్తారని కొనియాడారు. సామాజిక సమస్యలపై కూడా పలు చిత్రాలు తీశారని.. అవి ఎంతోమందిని కదిలించాయని తెలిపారు. ఎక్స్ వేదికగా ప్రధాని మోదీ కూడా రజనీకాంత్‌కు విషెస్ చెప్పారు. ఆయన పోషించిన వైవిధ్యమైన పాత్రలు ప్రేక్షకులపై ఎంతో ప్రభావం చూపాయన్నారు. ఇలాగే మరిన్ని విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు. మోదీకి సైతం రజనీకాంత్ కృతజ్ఞతలు తెలిపారు. తానెంతగానో గౌరవించే నాయకుడి నుంచి అభినందనలు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ పోస్టు పెట్టారు.

## రజనీకాంత్ స్టైలే వేరు

### నేటి తరంలోనూ రజనీకి అభిమానులు

### అభినందనలు తెలిపిన పవన్ కళ్యాణ్

**అమరావతి,**

అగ్ర కథానాయకుడు రజనీకాంత్ సినిమా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏపీ డిప్యూటీ- సీఎం పవన్‌కల్యాణ్ శుభాకాంక్షలు చెప్పారు. నటుడిగా స్వర్ణోత్సవ సంబరాలు చేసుకుంటున్న రజనీకాంత్ మరిన్ని విభిన్న పాత్రలతో సినీ ప్రియులను మెప్పించాలని ఆకాంక్షించారు. వెండితెరపై 'సూపర్ స్టార్ రజని' అని -టైటిల్ కనిపించగానే థియేటర్లు ఏ విధంగా మార్మోగుతాయో పలుమార్లు చెన్నైలో చూశా. తరాలు మారుతున్నా సినీ ప్రియుల్లో ఆ ఆనందోత్సాహాల వన్నె తగ్గలేదు. ఆ స్థాయి అభిమానులను దక్కించుకున్న కథానాయకుడు రజనీకాంత్. నటుడిగా అయిదు దశాబ్దాల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్నారు. సినీ జీవితంలో స్వర్ణోత్సవం చేసుకుంటున్న సూపర్ స్టార్ రజనీకాంత్‌కి హృదయ పూర్వక శుభాకాంక్షలు. ఆయన ప్రయాణం ఎందరికో స్ఫూర్తిగా నిలిచింది. ప్రతినాయక పాత్ర పోషించినా, కథానాయకుడిగా మెప్పించినా తనదైన స్టైల్‌ను చూపించి ప్రేక్షకుల మదిలో చెరగని ముద్ర వేశారు.ఆయన నడకలో, సంభాషణలు పలకడంలో, హావభావ విన్యాసంలో ప్రత్యేకతను చూపిస్తారు. రజనీకాంత్‌స్టైల్‌కి నవతరం ప్రేక్షకుల్లోనూ అభిమానులున్నారు. నటు-డిగా స్వర్ణోత్సవ సంబరాలు చేసుకుంటున్న రజనీకాంత్ మరిన్ని విభిన్న పాత్రలతో సినీ ప్రియులను మెప్పించాలని ఆకాంక్షిస్తున్నాను. ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు అందించాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు.

## చందానగర్ ఖజానా దోపిడీని ఛేదించిన పోలీసులు

### నిందితులను అదుపులోకి తీసుకుని సొత్తు స్వాధీనం

**హైదరాబాద్**

హైదరాబాద్ చందానగర్‌లోని ఖజానా జ్యువెలరీ దోపిడీ కేసును పోలీసులు ఛేదించారు. ప్రత్యేకబృందాలు నిఘా పెట్టి వారిని పట్టుకున్నారు. నిందితులను అదుపులోకి తీసుకొని వారి నుంచి నాటు తుపాకులు, బులెట్లు- స్వాధీనం చేసుకున్నారు. కేసు వివరాలను మాదాపూర్ డీసీపీ వినీత్ మీడియాకు వెల్లడించారు. నిందితులు ఖజానా జ్యువెలరీ వద్ద 20 రోజులు రెక్కీ నిర్వహించినట్లు- తెలిపారు. దోపిడీకి మొత్తం ఏడుగురు వ్యక్తులు వచ్చినట్లు- పేర్కొన్నారు. బైకులపై వచ్చి దోపిడీ చేసి, మళ్లీ బైకులపైనే పరారయ్యారు. నకిలీ నంబర్ ప్లేట్లతో వచ్చి చోరీకి పాల్పడి.. ఆ తర్వాత వాటిని మార్చుకున్నారు. నగర శివారులో, భద్రతాసిబ్బంది ఎక్కువగా లేని దుకాణాన్ని ఎంచుకొని దోపిడీకి పాల్పడ్డారు. 10 కిలోల వెండి ఆభరణాలు, వస్తువులతో పరారయ్యారు. ఈ ముఠా గతంలో కోల్‌కతా, బిహార్, కర్ణాటకలో దోపిడీలకు పాల్పడినట్లు- గుర్తించాం. రెండేళ్లుగా హైదరాబాద్‌లో ఉంటూ చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ ఉన్నారు. ఈ బిహార్ ముఠా హైదరాబాద్‌లో చేసిన తొలి చోరీ ఇది. ఇతర రాష్ట్రాలకూలీలను నియమించుకునేవాళ్లు జాగ్రత్తగా ఉండాలి. కూలీలకు ఏమైనా నేర చరిత్ర ఉందా అని ఆరా తీయాలి. లేబర్ సప్లయ్ ఏజెన్సీలు తమ వద్దకు వస్తున్న వారి వివరాలు మాకు ఇస్తే బాగుంటుందని వినీత్ తెలిపారు.

సెలవులతో శ్రీశైలంలో భక్తుల రద్దీ

భారీగా తరలి వచ్చిన భక్తులు

నంద్యాల,

శ్రీశైలం మల్లన్న దర్శనం కోసం భక్తులు తరలివస్తున్నారు. వారాంతపురు వరుస సెలవులు రావటంతో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు చర్యలు తీసుకున్నారు. పవిత్రమైన శ్రావణమాసం... జనాలు గుళ్ల బాట పట్టారు. శ్రావణమాసం చివరి వారం కావడంతో శ్రీశైలం మల్లన్న ఆలయానికి పో-టె-త్తారు. మల్లన్న క్షేత్రంలో భక్తులు రద్దీ భారీగా పెరిగింది. కృష్ణాష్టమి విశేషమైన రోజు కావడంతో భక్తులు తెల్లవారుజామున పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించారు. భక్తుల రద్దీ కారణంగా ఈనెల 18 వరకు శ్రీస్వామివారి గర్భాలయ,అభిషేకాలు సామూహిక అభిషేకాలు.. నిలిపివేశారు. శ్రీమల్లికార్జునస్వామివారి స్పర్శ దర్శనం కూడా రద్దు చేసి భక్తులందరికి అలంకార దర్శనానికి మాత్రమే అనుమతిస్తున్నారు. ఇప్పటికే క్యూ కాంప్లెక్స్‌లు భక్తులతో నిండిపోయాయి. సర్వదర్శనానికి గంటల తరబడి వేచి చూస్తున్నారు. శనివారం, ఆదివారం సెలవు రోజులు కావడంతో తెల్లవారుజాము నుంచే భక్తులు పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి, స్వామి అమ్మవార్ల దర్శనార్థం క్యూలైన్లలో బారులు తీరారు. శ్రీస్వామి అమ్మవారి దర్శనానికి సుమారు గంట నుండి 2 గంటల సమయం పడుతుంది. భక్తుల రద్దీ పెరగడంతో ఆలయ క్యూలైన్లలో భక్తులు ఇబ్బందులు కలుగకుండా అల్పాహారం... మంచినీరు ...బిస్కెట్స్... పాలు అందిస్తున్నామని ఆలయ ఈవో తెలిపారు

అక్షరకళం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# సంబురాలు చేసుకోండి, కానీ..!

2025 ఆగస్టు 14న స్టాండర్డ్ అండ్ పూర్ (ఎస్ అండ్ పీ) గ్లోబల్ రేటింగ్స్ భారత సార్వభౌమాధికార క్రెడిట్ రేటింగ్‌ను 'బీబీబీ (మైనస్)' నుంచి 'బీబీబీ'కి పెంచింది. తద్వారా 18 ఏండ్ల సుదీర్ఘ కాలం తర్వాత ఇన్వెస్ట్‌మెంట్ గ్రేడ్‌లో అత్యల్ప స్థాయిలో ఉన్న రేటింగ్‌కు ముగింపు పలికినట్టు అయ్యింది. చాలా కాలంగా ఎదురుచూస్తున్న ఈ రేటింగ్ సవరణ ఆర్థిక రంగంతోపాటు పాలకులకు ఆనందాన్ని కలిగించింది. అధికార పార్టీ నేతలు, మద్దతుదారులు ఈ అప్‌గ్రేడ్‌ను దేశ ఆర్థిక స్థిరత్వానికి నిదర్శనమని పేర్కొంటున్నారు. కానీ, అనుమానాస్పదమైన అంకెలు, సందేహాస్పదమైన డేటా, నెరవేరని సామాజిక-ఆర్థిక వాగ్దానాల నీడలో భారత ఆర్థిక వ్యవస్థలో మార్పులను గత కొన్నేండ్లుగా గమనిస్తున్న నాలాంటి ఫైనాన్షియల్ జర్నలిస్టు, కార్పొరేట్ న్యాయవాదికి రేటింగ్ అప్‌గ్రేడ్‌పై ఆచితూచి స్పందించాల్సిన సందర్భం ఇది. భారత క్రెడిట్ రేటింగ్ అప్‌గ్రేడ్ అవ్వడం కేవలం ఒక సంకేతం కాదు. గ్లోబల్ ఇన్వెస్టర్లు, రుణదాతల్లో భారత పబ్లిక్ ఫైనాన్స్, క్రెడిట్ విశ్వసనీయత గణనీయంగా మెరుగుపడిందనడానికి నిదర్శనం. భారత కంపెనీలు ఇప్పుడు గ్లోబల్ మార్కెట్‌లో చౌకగా నిధులను పొందవచ్చు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) పెరిగే అవకాశం ఉంది. రూపాయి, సావరిన్ బాండ్లు విశ్వసనీయతను సంతరించుకుంటాయి. విదేశీ రుణ ఖర్చులు తగ్గుతాయి. మన ఎగుమతులపై అమెరికా 50 శాతం సుంకాలను విధించడంతో భారత్ వాణిజ్య రంగంలో సవాళ్లను ప్రస్తుతం ఎదుర్కొంటున్నది. ఈ నేపథ్యంలో బలమైన క్రెడిట్ రేటింగ్ ఉండటం ఎంతో కీలకం. ఎస్ అండ్ పీ తాజా రేటింగ్ అనేది బలమైన స్థూల ఆర్థిక మౌలిక అంశాలు, మెరుగైన ద్రవ్య విశ్వసనీయత, స్థిరమైన ఆర్థిక ఏకీకరణలపై ఆధారపడింది. భారత రుణ-జీడీపీ నిష్పత్తి ప్రస్తుతమున్న 83 శాతం నుంచి 2029 ఆర్థిక సంవత్సరం నాటికి 78 శాతానికి తగ్గుతుందని ఈ ఏజెన్సీ అంచనా వేసింది. కేంద్ర ప్రభుత్వం మాత్రం వచ్చే మూడేండ్ల సగటు జీడీపీ వృద్ధిరేటు 6.8 శాతం ఉండవచ్చని భావిస్తున్నది. కరోనా మహమ్మారి తర్వాత పునరుద్ధరణ, మౌలిక సదుపాయాలపై పెట్టుబడులతో ఈ వృద్ధి సాధ్యమవుతుందని ప్రభుత్వం చెప్తున్నది. అయితే, ఈ వెలుగుజిలుగుల శీర్షికల నడుమ భారత ఆర్థిక పథం సంక్లిష్టంగా ఉన్నదని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. 2014 నుంచి భారత ఆర్థిక వ్యవస్థలో మెరుగుదల కనిపిస్తున్నప్పటికీ, బీజేపీ పాలనలో అధికారిక డేటా రిపోర్టింగ్, విధాన ఫలితాలపై మొదటినుంచీ వివాదాలున్నాయి. స్వతంత్ర పరిశీలకులు, ఆర్థిక నిపుణులు డేటా సమగ్రతను ప్రశ్నిస్తూనే ఉన్నారు. ముఖ్యంగా భారత ఆర్థిక శాఖ మాజీ సలహాదారు అర్వింద్ సుబ్రమణియన్ అనేక ఆరోపణలు చేశారు. 2012 తర్వాత జీడీపీ వృద్ధి గణాంక విధానంలో సర్దుబాట్ల వల్ల 2-2.5 శాతం అధికంగా అంచనా వేశారని ఆయన అంటున్నారు. జీడీపీ సగటు వృద్ధిరేటు 7 శాతమని అధికారిక గణాంకాలు చెప్తున్నాయి. కానీ, ఇతర అంచనాలు మాత్రం అది 5 శాతం ఉండొచ్చని సూచిస్తున్నాయి. ఇది విధానాలు, రాజకీయాలపై పర్యవసానాలను కలిగి ఉంటుంది. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని ప్రధాని మోదీ పదే పదే చెప్పే వాగ్దానం నేరవేరలేదు. లీక్ అయిన 2017-18 నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్ (ఎన్‌ఎస్‌ఎస్‌వో) నివేదిక ప్రకారం దేశంలో నిరుద్యోగిత రేటు 6.1 శాతం. ఇది గత 45 ఏండ్లలో అత్యధికం. ఈ నివేదిక విడుదలను ఆలస్యం చేస్తూ, పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పీఎల్‌ఎఫ్‌ఎస్)ను హైలైట్ చేయాలని ప్రభుత్వం చూసింది. కానీ, అర్బన్, యువతలో నిరుద్యోగంపై అంచనాలను చాలా తక్కువ చేసి చూపడం కొనసాగుతున్నదని విమర్శకులు అంటున్నారు. 2011-12 నుంచి 2018 మధ్యకాలంలో 1.5 కోట్ల మంది ఉద్యోగాలు కోల్పోయారు. నిరంతరం ఉద్యోగాల సృష్టి కోసం అత్యధిక డిమాండ్ ఉండే, అధిక జనాభా ఉన్న ఈ దేశంలో ఇది పెద్ద ఎదురుదెబ్బ. దేశంలో తయారీ రంగంలోని పరిశ్రమలను ప్రోత్సహించడానికి, ఎగుమతులను పెంచడానికి ఉద్దేశించిన ప్రత్యేక కార్యక్రమం 'మేక్ ఇన్ ఇండియా'. ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టినప్పటికీ, 2014లో జీడీపీలో 15 శాతం ఉన్న తయారీరంగం వాటా 2022 నాటికి 13 శాతానికి పడిపోయింది. అదే సమయంలో దీర్ఘకాల ఉద్యోగాల సృష్టి లేదా ఎగుమతుల్లో పురోగతి సాధించినట్టు స్పష్టమైన ఆధారాలు లేవు. అందుకు బదులుగా సేవల రంగం, అనధికారిక ఆర్థిక వ్యవస్థ ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. ఇటీవలి సంక్షోభ సమయంలో ఈ బలహీనత బయటపడింది. దేశంలో పేదరికం 5 శాతానికి తగ్గిందని నీతిఆయోగ్ చెప్తున్నది. కానీ, వరల్డ్ బ్యాంక్, ఆక్స్‌ఫామ్ వంటి స్వతంత్ర సంస్థల అంచనాలు భిన్నంగా ఉన్నాయి. భారత్‌లో పేదరికం 1215 శాతానికి దగ్గరగా ఉండవచ్చని వరల్డ్ బ్యాంక్ అంచనా వేసింది. అయితే ఆక్స్‌ఫామ్ నివేదిక ప్రకారం.. భారతదేశంలోని అత్యంత ధనవంతులైన 1 శాతం మంది వద్ద జాతీయ సంపదలో 40 శాతం పోగుబడింది. ఇది 2014లో ఉన్న 22 శాతంతో పోలిస్తే చాలా ఎక్కువ. అసమానతలో గణనీయమైన పెరుగుదలను ఇది సూచిస్తున్నది. ప్రభుత్వం వాగ్దానం చేసినట్టుగా సంపద పెరుగుదల ఫలితాలు సామాన్యులకు చేరలేదు. భారత వృద్ధి దృశ్యం నుంచి అనేక వర్గాలు మినహాయించబడ్డాయి. ఎస్ అండ్ పీ రేటింగ్ అప్‌గ్రేడ్ అనేది భారత ఆర్థిక క్రమశిక్షణ, లోటు నియంత్రణ, ద్రవ్య విజ్ఞతపై ఆధారపడి ఉంది. మహమ్మారి అనంతరం ఉద్దీపనల వల్ల ఆర్థిక లోటు 2020-21లో ఉన్న 9.3 శాతం నుంచి 202526 నాటికి 4.4 శాతానికి తగ్గుతుందని అంచనా వేయబడింది. ద్రవ్య లోటు తగ్గింపు కోసం ప్రభుత్వం సులభమైన, సరళమైన విధానాన్ని ఎంచుకున్నది. మూలధన వ్యయాన్ని 201415లో 1.6 శాతం నుంచి 202526లో 3 శాతానికిపైగా పెంచింది. అదే సమయంలో సంక్షేమం, మౌలిక రంగంలో వయాన్ని బలోపేతం చేస్తున్నది. అయితే, శీర్షికల్లో మాత్రమే కనిపించే పురోగతి ఈ అంకెల గారడీని దాచిపెడుతుందని పరిశీలకులు విమర్శిస్తున్నారు. బడ్జెట్ వెలుపల రుణాలు, బడ్జెట్ పరిధికి మించిన సబ్సిడీలు, నామమాత్రపు జీడీపీ అంచనాలు.. వాస్తవ రుణాలు, లోటు స్థాయిలను మరుగునపరిచాయని చెప్పవచ్చు. 202425 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ ఆదాయం 9.4 శాతం పెరిగినప్పటికీ, అందుకు తగ్గట్టుగా వసూళ్లు మాత్రం లక్ష్యాలను చేరుకోలేదు. దేశ స్థూల ప్రభుత్వ రుణాలు 2020లో జీడీపీలో 88 శాతం ఉండగా, ఇప్పుడు 82 శాతానికి తగ్గాయి. అయినప్పటికీ ఆందోళనకరమైన పరిస్థితి అని చెప్పక తప్పదు. ముఖ్యంగా సంక్షేమం, మౌలిక వసతుల విస్తరణ కోసం దేశీయ రుణాలపైనే ప్రభుత్వం ఎక్కువగా ఆధారపడుతున్నది. వడ్డీ వ్యయాలు కూడా ఎక్కువగా ఉన్నాయి. ఆదాయం-జీడీపీ నిష్పత్తి అత్యల్పంగా ఉండటం భారతదేశం భవిష్యత్తులో ఆర్థికపరమైన ప్రమాదాలకు గురిచేస్తుంది. ప్రభుత్వ రంగంలో పెట్టుబడుల ఉపసంహరణ, డిజిటలైజేషన్, లేబర్ కోడ్‌లు వంటి సంస్కరణ ప్రయత్నాలు జరిగాయి. కానీ, నెమ్మదిగా అమలు చేయడం, బ్యూరోక్రాటిక్ ప్రతిబంధకాలు, మారుతున్న రాజకీయ పరిస్థితుల వల్ల కొన్నిసార్లు అడ్డంకులు ఎదురయ్యాయి. వృద్ధిని క్రమశిక్షణతో సమతుల్యం చేస్తూ ఆర్థిక బలోపేతానికి భారతదేశం కట్టుబడి ఉందని 2025-26 బడ్జెట్ స్పష్టం చేసింది. అయితే, దీన్ని కొనసాగించేందుకు ఆదాయ స్థాయిలు, ఉత్పాదకత వేగంగా వృద్ధి చెందాలి. అదే సమయంలో మూలధన వ్యయం గణనీయంగా పెరగాలి. ఎస్ అండ్ పీ చూపించిన నమ్మకానికి విధానంలో స్థిరత్వం, మౌలిక రంగంలో పెట్టుబడులే ఆధారం. కానీ, ఈ అభివృద్ధి ఫలితాలు అన్ని వర్గాలకు కాకుండా, కొన్ని వర్గాలకే కేంద్రీకృతమయ్యే ప్రమాదం ఉందని విమర్శకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు 2014 నుంచి బీజేపీ అధికారంపై పూర్తి పట్టు సాధించడంతో ఆర్థిక నిర్వహణలో కేంద్రీకృత విధానం ఏర్పడింది. కానీ, దీని వల్ల డేటా స్వతంత్రత క్షీణిస్తుందని విపక్ష నేతలు, ఆర్థికవేత్తలు, మాజీ బ్యూరోక్రాట్లు సహా విమర్శకులు హెచ్చరిస్తున్నారు. ఎన్నికల ముందు తమకు ప్రతికూలంగా ఉన్న సూచీలను అణచివేయడం వంటి చర్యలు నేషనల్ స్టాటిస్టికల్ కమిషన్‌లో రాజీనామాలకు దారితీసింది. అంతేకాదు, రాజకీయ లబ్ధి కోసం గణాంకాల మాయాజాలం పావుగా మారుతున్నదనే భయాందోళనలు వ్యక్తమయ్యాయి. పారదర్శకత ఒక వివాదాస్పద అంశంగా మారింది. విశ్వసనీయ ఆర్థిక నిర్వహణ అంటే గణాంక సంస్థలను బలోపేతం చేయడం, స్పష్టమైన పద్ధతులు, స్వతంత్ర ఆడిట్‌లు, నిజాయితీతో కూడిన రిపోర్టింగ్ ఉండేలా చూడటం. డేటా సమగ్రతపై నెలకొన్న వివాదాలు ఎస్ అండ్ పీ చూపిన విశ్వాసంపై నీలినీడలు కమ్ముకునేలా చేస్తున్నాయి. అంకెలు స్వయం ప్రేరేపిత అంచనాలను కాదు, వాస్తవ పురోగతిని ప్రతిబింబించాలి. కార్పొరేట్ ఇండియా, ప్రపంచ ఇన్వెస్టర్లకు ఈ రేటింగ్ అప్‌గ్రేడ్ సులభసాధ్యత, తమకు పెట్టుబడి వ్యయాలను, ఎఫ్‌డీఐలపై ధీమాలను సమకూరుస్తుంది.

# సుప్రీం తీర్పుతో కళ్లు తెరవాలి

## రాజ్యాంగ రక్షణకే తమ పోరాటం అన్న దాసోజు

హైదరాబాద్,

తెలంగాణలో గవర్నర్ కోటాలో ఇద్దరు ఎమ్మెల్సీ నియామకాలను సుప్రీంకోర్టు నిలిపివేస్తూ తీర్పు వెలువరిండాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ స్వాగతించారు. రాజ్యాంగాన్ని అతిక్రమించి పనిచేసే వారికి ఇదో హెచ్చరిక అన్నారు. బుధవారం హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. ఈ అంశంపై తాను రెండేళ్ల పాటు- పోరాటం చేశానన్నారు. ఇది వ్యక్తులపై పోరాటం కాదని.. రాజ్యాంగ బద్ధ హక్కుల కోసం చేసిన పోరాటమని ఆయన అభివర్ణించారు. రాజ్యాంగ బద్ధంగా ప్రభుత్వాలు పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎవరికి తగినట్లు- వారు రాజ్యాంగాన్ని అనువదించుకొని అమలు చేయడం సరి కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కేసు విషయంలో సెప్టెంబర్ 17వ తేదీన మరోసారి విచారణ జరగనుందని గుర్తు చేశారు. అయితే తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి తన రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇక గతంలో తన అభ్యర్థిత్వాన్ని గవర్నర్ తిరస్కరించారని చెప్పారు. ఈ నేపథ్యంలో ధర్మం గెలిచినట్లుగా తాను భావిస్తున్నానని తెలిపారు. గతంలో హైకోర్టు తమ నియామక నిర్ణయాన్ని సైతం తప్పుబడుతూ తీర్పు ఇచ్చిందని తెలిపారు. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన పాత ఆర్డర్‌ను తీసుకు వచ్చి.. ఈ ఇద్దరితో ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేయించారని వివరించారు. సుప్రీంకోర్టు ఆర్డర్ కాపీ పూర్తిగా వచ్చిన తర్వాత మిగతా వివరాలు తెలుస్తాయన్నారు. సెప్టెంబర్ 17వ తేదీన సుప్రీంకోర్టు ఏం చెప్తుందో చూడాలని తెలిపారు. భవిష్యత్తులో ఏ గవర్నర్ కూడా ఇలాంటి తప్పిదాలు చేయకుండా సుప్రీంకోర్టు ఆర్డర్ ఇవ్వబోతుందని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ స్పష్టం చేశారు. 2024 ఆగస్టు 14న సుప్రీంకోర్టు తీర్పులో మార్పులు చేసిందని గుర్తు చేశారు.

# బెట్టింగ్ యాప్ కేసు

## ఇడి విచారణకు హాజరైన మంచు లక్ష్మి

హైదరాబాద్,

):బెట్టింగ్ యాప్ ప్రమోషన్ల కేసులో సినీ నటి మంచు లక్ష్మి బుధవారం ఇడి విచారణకు హాజరైయ్యారు. బషీర్‌బాగ్‌లోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ప్రాంతీయ కార్యాలయానికి ఉదయం 11 గంటలకు విచారణకు వచ్చిన మంచు లక్ష్మిని అధికారులు సుమారు మూడున్నర గంటల పాటు- విచారించారు. విచారణ అనంతరం మంచు లక్ష్మి మీడియాతో మాట్లాడకుండానే వెళ్లిపోయారు. బెట్టింగ్ యాప్ ప్రమోషన్లకు సంబంధించి తీసుకున్న పారితోషకం గురించి ఇడి అధికారుల ఆరా తీసినట్లు- తెలిసింది. ఇడి అధికారులకు మంచు లక్ష్మి తన బ్యాంకు ఖాతాల వివరాలను అందచేసినట్లు- సమాచారం. కాగా, మంచు లక్ష్మి వైఓఎల్ఓ 247 అనే బెట్టింగ్ యాప్‌ను ప్రమోట్ చేశారు. కాగా, బెట్టింగ్ యాప్‌లు ప్రమోట్ చేశారని సినీ నటు-లు, టివీ హోస్ట్‌లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయన్సర్లపై రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో 29 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో మనీ లాండరింగ్ జరిగిందనే కోణంలో ఇడి ఎన్‌ఫోర్స్‌మెంట్ రిపోర్ట్(ఇసిఐఆర్) రిజిస్టర్ చేసింది. ఈ క్రమంలో వరుసగా సినీ నటులను విచారిస్తోంది. ఈ కేసులో ఇడి మరికొంత మందికి నోటీసులు ఇచ్చే అవకాశం ఉన్నట్లు- తెలుస్తోంది.

# ప్రతికూల వాతావరణ పరిస్థితులు

## శంషాబాద్‌కురావాల్సిన ఐదు విమానాల దారిమళ్లింపు

హైదరాబాద్,

శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు రావలసిన ఐదు విమానాలను అధికారులు దారిమళ్లించారు. పలు ప్రాంతాల నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు రావాల్సిన మూడు విమానాలను విజయవాడకు మళ్ళించిన అధికారులు.. మరో రెండు విమానాలను తిరుపతి, బెంగళూరుకు మళ్ళించారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో వాతావరణం అనుకూలించకపోవడంతో దారి మళ్లించినట్లు- తెలిపారు. బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికే భారీ వర్షాలు కురుస్తున్నాయి. గత మూడు రోజులుగా తెలంగాణతో పాటు- ఏపీలో పలు జిల్లాలు అతలాకుతలం అయ్యాయి. ప్రధాన రహదారులు చెరువుల్లా తలపిస్తున్నాయి.తెలంగాణ, ఏపీల్లో పలు గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. చెరువులు, కుంటలు ఉప్పొంగి పొర్లుతున్నాయి. రానున్న మూడు రోజుల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి , ఖమ్మం, మెదక్, మేడ్చల్ మల్కాజిగిరి, ములుగు, సంగారెడ్డి, సూర్యాపేట, వికారాబాద్ , యాదాద్రి భువనగిరి జిల్లాల్లో పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని రెడ్ అలెర్ట్ జారీ చేసింది ఐఎండీ.

# ఎమ్మెల్సీలపై సుప్రీం తీర్పు చెంపపెట్టు

## కాంగ్రెస్, బిజెపిలకు ఇదో గుణపాఠం కావాలి: కెటిఆర్

హైదరాబాద్,

ఎమ్మెల్సీలు కోదండరాం, అలీఖాన్‌ల నియామకం రద్దు చేస్తూ.. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వాగతించారు. అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన సంచలన తీర్పు అటు- బీజేపీకి, ఇటు కాంగ్రెస్‌కు చెంపపెట్టు అని విమర్శించారు. గతంలో బీజేపీ గవర్నర్ వ్యవస్థను దుర్వినియోగం చేసి బీఆర్ఎస్ పంపిన ఇద్దరు ఎమ్మెల్సీ ప్రతిపాదనలకు అడ్డుపడ్డారని గుర్తు చేశారు. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఆ ప్రక్రియ పెండింగ్‌లో ఉండగానే మరో ఇద్దరి పేర్లను సిఫార్సు చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ గతంలో నామినేట్ చేసిన బడుగు, బలహీనవర్గాలకు చెందిన దాసోజు శ్రవణ్, సత్యనారాయణల అభ్యర్థిత్వాలకు అడ్డుతగిలిన కాంగ్రెస్, బీజేపీల నిజస్వరూపం మరోసారి బట్టబయలైందని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగంపై ఏమాత్రం గౌరవం లేని ఈ రెండు ఢిల్లీ పార్టీల అప్రజాస్వామిక విధానాలు ఎంతమాత్రం సాగనివ్వమని చాటిచెప్పిన న్యాయవ్యవస్థకు బీఆర్ఎస్ పక్షాన శిరస్సు వంచి సలాం చేస్తున్నట్లు కేటీఆర్ స్పష్టం చేశారు.

# రాహుల్‌పైనా మీ విమర్శలు

## జగన్ తీరుపై మండిపడ్డ చామల

హైదరాబాద్,

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి పై వైకాపా అధ్యక్షుడు జగన్ చేసిన వ్యాఖ్యలు సరికాదని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో జగన్ చేసిన వ్యాఖ్యలపై చామల స్పందించారు. ఏపీ ఎన్నికలపై రాహుల్ మాట్లాడలేదనడం సరికాదు. చంద్రబాబు, రేవంత్ వల్లే రాహుల్ మాట్లాడలేదని జగన్ అన్నారు. ఎన్నికల్లో ఓడిపోయినా ఆయన ఆలోచనా విధానం మారలేదు. ఏపీలో తప్పులు జరిగితే ఈసీ, మోదీని విమర్శించండి. వారిని తప్పుపట్టకుండా రాహుల్‌ను విమర్శించడమేంటి?విజయవాడ ధర్నాలో రాహుల్‌తో కలిసి జగన్ పాల్గొనాలని చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు.

# మీరు దాడి చేస్తే..బ్రహ్మోస్‌తో జవాబుచెబుతాం

## పాక్ ప్రధాని వ్యాఖ్యలపై మండిపడ్డ ఓవైసీ

హైదరాబాద్,

:తాము సింధూ జలాల కోసం ఎంత వరకైనా పోరాడతామన్న పాక్ ప్రధాని వ్యాఖ్యలపై మైదరాబాద్ ఎంపిఓవైసీ ఘాటుగా స్పందించారు. ఈ హెచ్చరికలపై తాజాగా హైదరాబాద్ ఎంపీ, ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు. అర్థంలేని మాటలు మాట్లాడొదంటూ ఫైర్ అయ్యారు. మీరు కయ్యానికి కాలు దువ్వితే మేము ఏం ఖాళీగా కూర్చొము అని సమాధానం ఇచ్చారు. మా వద్ద బ్రహ్మోస్ ఉన్నాయి. పాక్ ప్రధాని ఇలాంటి చెత్తమాటలు మాట్లాడటం మానుకోవాలంటూ హెచ్చరించారు. ఇలాంటి బెదిరింపులు భారత్ విషయంలో ఎంతమాత్రం పనిచేయవని స్పష్టం చేశారు. ఇక చాలు అయ్యిందేదో అయిపోయిందని అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. గతంలో పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ 'అణు' హెచ్చరికలు చేయడాన్ని కూడా ఒవైసీ తిప్పికొట్టారు. భారత్ విషయంలో ఆయన మాట్లాడిన మాటలు, వాడిన పదజాలం గర్హనీయమని అన్నారు. అమెరికా వేదిక నుంచి ఆయన ఈ మాటలు మాట్లాడటం దురదృష్టకరమన్నారు.

# కొలిక్కిరాన సినీ కార్మికుల సమస్య

## ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు

హైదరాబాద్,

సినీకార్మికుల వేతనాల పెంపు అంశం ఇంకా కొలిక్కి రాలేదని నిర్మాత, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు తెలిపారు. నిర్మాతలు, ఫెడరేషన్ నాయకుల మధ్య చర్చలు కొనసాగుతున్నాయని, మరో రెండు, మూడు సార్లు చర్చలు జరగాల్సి ఉందన్నారు. పని విధానాలకు అంగీకరిస్తే వేతనాలు పెంచేందుకు నిర్మాతలు సుముఖంగా ఉన్నట్లు- చెప్పారు. వేతనాలు పెంచాలని గత కొద్దిరోజులుగా ఫెడరేషన్ వాళ్లు డిమాండ్ చేస్తున్నారు. అయితే, నిర్మాతల నుంచి కొన్ని షరతులు ఉన్నాయి. ముఖ్యంగా 2018, 2022లలో జరిగిన అగ్రిమెంట్స్‌లో ఉన్న రెండు షరతులను వాళ్లు అమలు చేయడం లేదు. ముందు వాటిని ఒప్పుకోవాలి. వీటితో పాటు- మరో రెండు షరతులు కూడా ఉన్నాయి. ఇదే విషయాన్ని ఛాంబర్ ద్వారా వాళ్ల దృష్టికి తీసుకొచ్చాం. వాటిపై చర్చించి తుది నిర్ణయం తీసుకుంటే, వేతనాలు పెంచడానికి నిర్మాతలు సిద్ధంగా ఉన్నాం. రూ.2వేలు కన్నా తక్కువ వేతనం తీసుకునే వారికి ఒక పర్సంటేజీ ఆఫర్ చేస్తున్నాం. దాని కన్నా ఎక్కువ వేతనం తీసుకునే వాళ్లకు మరొక పర్సంటేజీ ఇవ్వాలని ప్రతిపాదించాం. ఫెడరేషన్‌లోని అన్ని యూనియన్‌లతో మాట్లాడుకుని వస్తే, దీనిని పరిష్కరిస్తాం. దాదాపు నాలుగు గంటల పాటు- జరిగిన సమావేశంలో అన్ని అంశాలను చర్చించాం. ప్రస్తుతం సానుకూల ధోరణిలో చర్చలు జరుగుతున్నాయని దిల్‌రాజు తెలిపారు.

# పార్టీ మార్పు ఊహాగానాలు మాత్రమే

## ప్రచారాలను తిప్పికొట్టిన పైలట్ రోహిత్ రెడ్డి

వికారాబాద్,

పార్టీ మార్పుపై మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి క్లారిటీ- ఇచ్చారు. తాను పార్టీ మారుతానని వస్తున్న పుకార్లను నమ్మొద్దంటూ తాండూరు మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. సోషల్ మీడియాలో తనపై వస్తున్న వార్తలను ఖండించారు. ప్రజలను మభ్యపెట్టేందుకు తనపై బురదజల్లే కార్యక్రమం చేస్తున్నారన్నారు. గువ్వల బాలరాజును తానే పంపించానని మరికొందరి ఎమ్మెల్యేలను బీజేపీలోకి తీసుకెళ్తానన్నది అవాస్తవమన్నారు. బీజేపీ తనపై ఎన్ని కుట్రలు చేసిన వారికి లొంగలేదని స్పష్టం చేశారు. సొంత లాభంకన్న తాండురు అభివృద్ధి ముఖ్యమన్నారు. బీఆర్ఎస్‌లో సైనికుడిలా పనిచేస్తానని చెప్పారు.. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. త్వరలో నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులతో స్థానిక సంస్థల సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు- తెలిపారు. ఇటీవల అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు సమక్షంలో బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. అయితే, ఆ షాక్ నుంచి బీఆర్ఎస్ పార్టీ తేరుకోక ముందే తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి కారు పార్టీకి రాజీనామా చేసి త్వరలోనే బీజేపీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటు-న్నట్లు-గా వార్తలు వచ్చాయి. సోషల్ మీడియాలో వార్తలు హల్‌చల్ చేశాయి.

# నాగాలాండ్ గవర్నర్ గణేశన్ మృతి

చెన్నై,

నాగాలాండ్ గవర్నర్ లా గణేశన్ కన్నుమూశారు. శుక్రవారం చెన్నైలోని అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తన 80వ ఏట మృతి చెందారు. ఇటీవలే ఆగస్టు 8న చెన్నైలోని తన ఇంట్లో కిందపడటంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. అప్పటి నుంచి అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన తుదిశ్వాస విడిచారు. గణేషన్ తమిళనాడు బీజేపీకి చెందిన సీనియర్ నేత. ఆర్ఎస్ఎస్ నేపథ్యం కూడా ఉంది ఆయనకు. 2023 ఫిబ్రవరి 19 నుంచి నాగాలాండ్ గవర్నర్ గా పనిచేస్తున్నారు. నాగాలాండ్ కు పనిచేసిన వారిలో ఆయన 19వ గవర్నర్. అంతకు ముందు ఆయన మణిపూర్ కు 17వ గవర్నర్ గా కూడా పనిచేశారు. 2021 ఆగస్టు 27 నుంచి 2023 ఆగస్టు 19 మధ్య కాలంలో మణిపూర్ గవర్నర్ గా పనిచేశారు. అదే విధంగా 2022 జులై 18 నుంచి 2022 నంబర్ 17 మధ్య కాలంలో వెస్ట్ బెంగాల్ గవర్నర్ గా అదనపు బాధ్యతలు నిర్వర్తించారు. గవర్నర్ పదవులు చేపట్టక ముందు ఆయన రాజ్య సభ సభ్యునిగా పనిచేశారు. మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభ ఎంపీగా కొనసాగారు. గణేషన్ 1945 ఫిబ్రవరి 16న బ్రాహ్మణ కుటు-ంబంలో ఇలక్కుమిరకవన్, అలమేలు దంపతులకు జన్మించారు. చిన్నతనంలో తండ్రి మరణించడంతో అతని అన్న దగ్గర ఉండి చదువుకున్నారు. ఆ తర్వాత ఆర్ఎస్ఎస్ లో జాయిన్ అయ్యి ప్రచారక్ గా పనిచేశారు. తమిళనాడులో బీజేపీ పార్టీ బలోపేతానికి నిర్విరామంగా కృషి చేసిన గణేషన్ మృతి తీరని లోటని బీజేపీ వర్గాలు భావిస్తున్నాయి.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్




## ధోనీపై కోపంతో ముందే రిటైర్మెంట్ ప్రకటించాలనుకున్నా

### డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ కీలక వ్యాఖ్యలు

విధ్వంసకర బ్యాట్స్‌మన్‌గా వీరేంద్ర సెహ్వాగ్ ఫేమస్. అతనికి బౌలింగ్ చేయాలంటనే మ్యాచ్ ముందు మంచి బౌలర్లు వణికిపోయేవారు. ఎందుకంటే అతను తన వికెట్‌ను సైతం పట్టించుకోకుండా మొదటి బంతి నుంచే భారీ షాట్లు కొట్టడానికి ప్రయత్నించేవాడు. అయితే చాలా సంవత్సరాల తర్వాత భారత డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ ఓ ఆసక్తికర విషయాన్ని షేర్ చేసుకున్నాడు. గతంలో ఎంఎస్ ధోని తనను జట్టు నుండి తీసేసినప్పుడు రిటైర్మెంట్ తీసుకోవాలనుకున్నానని షాకింగ్ విషయాన్ని వెల్లడించాడు. సచిన్ టెండూల్కర్ సలహాతో తాను ఎలా కం బ్యాక్ చేశాడో మాజీ బ్యాటర్ వివరించాడు. యాంకర్ పద్మజిత్




తో సెహ్వాగ్ యూట్యూబ్ ఛానెల్ లో మాట్లాడుతూ.. “2007-08లో ఆస్ట్రేలియాతో జరిగిన సిరీస్ తొలి 3 మ్యాచ్‌ల తర్వాత, ఎంఎస్ ధోని నన్ను జట్టు నుండి తప్పించాడు. ఆ తర్వాత కొంతకాలం నాకు భారత జట్టులో స్థానం దొరకలేదు. అప్పుడు నేను ప్లేయింగ్ 11 లోకి రాకపోతే, వన్డే క్రికెట్ ఆడకూడదని నిర్ణయం తీసుకున్నాను’ అని తెలిపాడు. ఆ తర్వాత సచిన్ దగ్గరకు వెళ్ళానని వీరేంద్ర సెహ్వాగ్ చెప్పాడు. “నేను సచిన్ టెండూల్కర్ దగ్గరకు వెళ్లి వన్డేల నుండి రిటైర్మెంట్ తీసుకోవాలని భావిస్తున్నట్లు చెప్పాను. సచిన్ తాను సైతం 1999 నుండి 2000 వరకు అలాంటి ఇబ్బంది పడ్డానని, రిటైర్మెంట్ తీసుకోవాలనుకున్నానని చెప్పారు. కానీ ఆ కష్టకాలం గడిచిపోయింది. భావోద్వేగంతో ఎలాంటి పెద్ద నిర్ణయాలు తీసుకోకూడదు. 1 లేదా 2 సిరీస్ ల సమయం తీసుకో.. మళ్లీ మంచి రోజులు వస్తాయి.




ఆ తర్వాత ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని సచిన్ నాకు చెప్పారు.” అని సెహ్వాగ్ ఆసక్తికర విషయం తెలిపాడు.వీరేంద్ర సెహ్వాగ్ 1999 నుండి 2013 వరకు భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. 2007 టీ20 వరల్డ్ కప్, 2011 వన్డే ప్రపంచ కప్ నెగ్గిన భారత జట్టులో సభ్యుడు సెహ్వాగ్. 2002 %×జజ% ఛాంపియన్స్ ట్రోఫీని పంచుకున్న టీంలోనూ సభ్యుడు. విధ్వంసకర భారత బ్యాటర్‌గానే కాదు, ప్రపంచంలోనే బెస్ట్ డ్యాషింగ్ బ్యాటర్‌గా పేరు గాంచాడు. తన ప్రదర్శనకు 2008లో విజ్డెన్ లీడింగ్ క్రికెటర్ ఇన్ ది వరల్డ్‌గా నిలిచిన సెహ్వాగ్.. మరుసటి ఏడాది అవార్డు నిలుపుకున్న తొలి భారత బ్యాటర్‌గా నిలిచాడు. %×జజ% క్రికెట్ హాల్ ఆఫ్ ఫేమ్‌లో సైతం చేరాడు. 20 అక్టోబర్ 2015న అన్ని రకాల అంతర్జాతీయ క్రికెట్ నుండి రిటైర్ అయ్యాడు సెహ్వాగ్. వన్డేల్లో రెండు డబుల్ సెంచరీలు చేశాడు. టెస్ట్ క్రికెట్‌లో రెండు ట్రిపుల్ సెంచరీ సాధించిన బ్యాటర్. ప్రపంచంలో వన్డే క్రికెట్లో డబుల్ సెంచరీ, టెస్టుల్లో ట్రిపుల్ సెంచరీ చేసిన ఇద్దరు ఆటగాళ్లలో ఒకడు. సెహ్వాగ్ తరువాత భారత్ నుంచి టెస్టుల్లో ట్రిపుల్ సెంచరీ సాధించిన రెండో బ్యాటర్ కరుణ్ నాయర్. సెహ్వాగ్ 104 టెస్టుల్లో.. 180 ఇన్నింగ్స్ ల్లో 49.34 సగటుతో 8,586 పరుగులు సాధించాడు. ఇందులో 23 సెంచరీలు, 32 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 251 వన్డేల్లో 35.05 సగటు, 104.33తో 8,273 పరుగులు చేశాడు. వన్డేల్లో సెహ్వాగ్ 15 సెంచరీలు, 38 హాఫ్ సెంచరీలు చేశాడు. 19 టీ20ల్లో 145.38 స్ట్రైక్ రేట్‌తో 394 పరుగులు చేశాడు.

## పాండ్యకు నిరాశ తప్పదా?

టీమ్?ఇండియాకు వైట్ బాల్ ఫార్మాట్ కెప్టెన్?గా రోహిత్?కు వారసుడిగా హార్దిక్ పాండ్య సరైన ఎంపిక అని గతంలో చర్చ జరిగింది. బ్యాట్, బంతితో అదరగొట్టగల సామర్థ్యం ఉన్న హార్దిక్ తదుపరి పరిమిత ఓవర్ల కెప్టెన్?గా బాధ్యతలు స్వీకరించడం ఖాయం అనిపించింది. కానీ మారిన పరిస్థితులు హార్దిక్ కెప్టెన్ ఆశలను సన్నగిల్లేలా చేస్తున్నాయి. ఇప్పుడు రేసులో టీమ్ ఇండియా టెస్టు కెప్టెన్ శుభ్ మన్ గిల్ వచ్చేశాడు. పరిమిత ఓవర్లలో భారత జట్టుకు నాయకత్వం వహించేందుకు ముందంజలో ఉన్నాడు. సెప్టెంబర్ 9- 28 వరకు యూఏఈ వేదికగా జరగనున్న ఆసియా కప్ నకు జట్టును ప్రకటించేందుకు టీమ్ ఇండియా సిద్ధమవుతోంది. ఈ క్రమంలో అజిత్ అగార్కర్ నేతృత్వంలోని బీసీసీఐ సెలెక్షన్ కమిటీ ఆగస్టు 19 లేదా 20వ తేదీల్లో జట్టును ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సెంటర్ ఆఫ్



ఎక్సలెన్స్ స్పోర్ట్స్ సైన్స్ బృందం పంపే ఆటగాళ్ల వైద్య నివేదికల ఆధారంగా జట్టును ఎంపిక చేయనున్నారు. ఇటీవలే హెర్నియా సర్జరీ చేయించుకున్న భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఫిట్ నెస్?పై అప్పుడే అనుమానాలు వీడనున్నాయి. ప్రస్తుతమైతే అతడు బెంగళూరులో నెట్స్‌లో ముమ్మరంగా ప్రాక్టీసు చేస్తున్నాడు. ఒకవేళ సూర్య కుమార్ దూరమైతే ఆసియా కప్ నకు ఎవరు కెప్టెన్సీ వహిస్తారనే ఆసక్తి నెలకొంది. పాండ్యకు పగ్గాలు అప్పగిస్తారా? గిల్ వైపునకు మొగ్గు చూపుతారా? అనే ఉత్కంఠ నెలకొంది.గతేడాది శ్రీలంక పర్యటనలో సూర్యకుమార్ టీ20 కెప్టెన్సీ పగ్గాలు చేపట్టాడు. అప్పుడు గిల్ వైస్ కెప్టెన్. ఇటీవల ఇంగ్లాండ్ తో జరిగిన సిరీస్ లో అక్షర్ పటేల్ వైస్ కెప్టెన్?గా వ్యవహరించాడు. హార్దిక్ పాండ్య ట్రాక్ రికార్డ్ బాగున్నప్పటికీ అతడికి కెప్టెన్సీ పదవి ఇటీవల సిరీస్?లలో దక్కలేదు. సూర్యకుమార్ యాదవ్ పొట్టి ఫార్మాట్లో టీమ్ ఇండియాను నడిపించాడు. రోహిత్ టీ20లకు గుడ్ బై చెప్పిన తర్వాత సూర్య ఆధ్వర్యంలోనే భారత జట్టు ఎక్కువ మ్యాచ్?లను ఆడింది.పాండ్య టీ20ల్లో టీమ్ ఇండియాకు సక్సెస్ ఫుల్?గా నాయకత్వం వహించాడు. ఐపీఎల్ లోనూ బలమైన ముద్ర వేశాడు. 2022లో గుజరాత్ టైటాన్స్‌ను ఆ జట్టు తొలి సీజన్ లో టైటిల్?ను అందించాడు. 2023లో ఫైనల్?కు చేర్చాడు. గతేడాది టీ20 ప్రపంచకప్ గెలిచిన అనంతరం రోహిత్ శర్మ పొట్టి ఫార్మాట్?కు గుడ్ బై చెప్పాడు. దీంతో టీ20 ఫార్మాట్?కు కెప్టెన్?గా హార్దిక్ పాండ్యనే బెస్ట్ ఆప్షన్ అని అందరూ భావించారు. అయితే, సెలెక్టర్లు పాండ్యా ఫిట్ నెస్‌పై సందేహాలను వ్యక్తం చేశారు. సూర్యకుమార్ యాదవ్ వైపునకు మొగ్గు చూపి టీ20 పగ్గాలు అప్పజెప్పారు.కెప్టెన్?గా సూర్య బాగానే జట్టును నడిపించాడు. సంజు శాంసన్ వంటి ప్లేయర్ల ప్రతిభను బయటకు తీసుకురావడంతో సూర్యకు ప్రశంసలు దక్కాయి. అయితే పాండ్యకు వైస్ కెప్టెన్?గా అవకాశం దక్కలేదు. గిల్, అక్షర్ ఇప్పటివరకు టీ20 ఫార్మాట్?లో వైస్ కెప్టెన్లుగా వ్యవహరించారు. టీమ్ ఇండియా హెడ్ కోచ్?గా రాహుల్ ద్రవిడ్ స్థానంలో గౌతమ్ గంభీర్ వచ్చిన తర్వాత పరిస్థితి మారిపోయింది. సూర్యను కెప్టెన్?గా నియమించారు. గిల్?ను వైస్ కెప్టెన్?గా పదోన్నతి కల్పించారు. గంభీర్ రాక పాండ్య అవకాశాలను మరింత తగ్గించిందనే వాదనలు ఉన్నాయి. అయితే ప్రస్తుతం టీ20ల్లో పాండ్య ప్రదర్శన కూడా అంతంతమాత్రంగానే ఉంది. 2024 ప్రపంచ కప్ ఫైనల్ లో రాణించాడు. కెప్టెన్?గా టీమ్?ఇండియాకు 10 విజయాలు అందించాడు.టీమ్?ఇండియా యంగ్ బ్యాటర్ శుభ్?మన్ గిల్ అదరగొడుతున్నాడు. ఇటీవల ఇంగ్లాండ్?తో జరిగిన టెస్టు సిరీస్?లో రాణించాడు. సిరీస్ చేజారిపోకుండా సమం అయ్యేలా చూశాడు. అలాగే అదే సిరీస్?లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్?గా నిలిచాడు. గతేడాది శ్రీలంకతో జరిగిన టీ20 సిరీస్?కు వైస్ కెప్టెన్?గా ఉన్నాడు. ఇటీవలే జింబాబ్వేలో జరిగిన టీ20 సిరీస్?కు కెప్టెన్?గా వ్యవహరించాడు. 4-1తేడాతో భారత్ సిరీస్?ను గెలవడంలో కీలక పాత్ర పోషించాడు.అయితే గిల్?పై మాజీ సెలెక్టర్ దేవాంగ్ గాంధీ ప్రశంసలు కురిపించాడు. టీమ్ఇండియాకు గిల్ అన్ని ఫార్మాట్ల కెప్టెన్?గా ఉండాలని అభిప్రాయపడ్డాడు. గిల్ 2017లో విరాట్?కు ఉన్నటువంటి దూరదృష్టి ఉందని చెప్పాడు. గిల్‌ను టెస్ట్ కెప్టెన్‌గా నియమించడం ద్వారా అజిత్ అగార్కర్ గొప్ప దూరదృష్టిని చూపించాడని కొనియాడాడు. “టీ20ల్లో గిల్ నాయకత్వ పాత్ర పోషించాలి. సూర్య తర్వాత ఎవరు బాధ్యతలు స్వీకరిస్తారనే దానిపై స్పష్టమైన సందేశం ఉండాలి. 2000 నుంచి టీమ్ ఇండియా అన్ని ఫార్మాట్లకు ఒకే కెప్టెన్ ఉన్న సమయంలో ఐసీసీ ట్రోఫీలను గెలుచుకుంది. గిల్ ఒక బ్యాటర్ గా రాణిస్తున్నాడు. ఐపీఎల్?లో కెప్టెన్?గా బాధ్యతలు చేపట్టాడు” అని గాంధీ తెలిపాడు.టీ20 ఫార్మాట్?లో టీమ్?ఇండియాకు హార్దిక్ చాలా కీలకం. ఆయన అవసరం జట్టుకు చాలా ఉంది. గేమ్?ను పూర్తిగా మార్చేయగల పవర్ హిట్టర్ పాండ్య. కీలక వికెట్లు తీయగల బౌలర్. కెప్టెన్సీ పదవిని పక్కన పెట్టి ప్రస్తుతం పాండ్య తన ప్రదర్శనపై దృష్టి సారించాలి. బ్యాట్, బంతితో రాణించి తన ఫామ్?ను నిరూపించుకోవాలి.



## 10 ఏళ్ల తర్వాత సాకారం కానున్న సంజు శాంసన్ కల

ఆసియా కప్ 2025 సమరం మొదలవడానికి రంగం సిద్ధమవుతోంది. ముఖ్యంగా ఆసియా కప్ లో అభిమానులు ఎంతగానో ఎదురుచూసే భారత్-పాకిస్తాన్ మ్యాచ్ కోసం క్రికెట్ ప్రపంచం ఆసక్తిగా ఎదురు చూస్తోంది. ఈసారి సెప్టెంబర్ 14న దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో ఈ హై-వోల్టేజ్ మ్యాచ్ జరగనుంది. ఈ పోరులో భారత జట్టులో కీలక పాత్ర పోషించబోతున్న ఒక ఆటగాడి పేరు ఇప్పుడు అందరినీ ఆకర్షిస్తోంది. దాదాపు పదేళ్ల క్రితం టీ20ల్లో అడుగుపెట్టిన ఆ భారత స్టార్ ఇప్పుడు తన కెరీర్‌లో తొలిసారిగా పాకిస్తాన్‌తో తలపడనున్నాడని వార్తలు వస్తున్నాయి. అతనే కేరళ వికెట్ కీపర్ బ్యాటర్ సంజు సామ్సన్.సామ్సన్ 2015లో జింబాబ్వేపై తన టీ20 అంతర్జాతీయ కెరీర్‌ను ప్రారంభించాడు. అయితే, మొదటి కొన్ని సంవత్సరాలు అతనికి సరైన అవకాశాలు దొరకలేదు. కానీ, గత రెండు, మూడేళ్లుగా సామ్సన్ తన అద్భుతమైన




ఫామ్‌తో జట్టులో స్థానం సంపాదించుకున్నాడు. ముఖ్యంగా ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్‌గా తన బ్యాటింగ్‌తో, వికెట్ కీపింగ్‌తో సత్తా చాటాడు. ఇప్పుడు ఆసియా కప్ 2025లో అతడు ఓపెనర్‌గా బరిలోకి దిగవచ్చని తెలుస్తోంది. ఈ మెగా టోర్నీలో పాకిస్తాన్‌తో అతడి తొలి




మ్యాచ్ జరగబోతుండటం విశేషం. ఈ ఆసియా కప్‌లో టీమ్ ఇండియా ఓపెనింగ్ ద్వయంపై ఆసక్తికరమైన ఊహాగానాలు వినిపిస్తున్నాయి. సన్ రైజర్స్ హైదరాబాద్ తరపున ఐపీఎల్‌లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన యువ బ్యాటర్ అభిషేక్ శర్మతో కలిసి సామ్సన్ ఇన్నింగ్స్ ప్రారంభించవచ్చని నివేదికలు సూచిస్తున్నాయి. ఈ నిర్ణయం కనుక ఖరారైతే, ఈ యువ ఓపెనింగ్ జోడీ పాకిస్తాన్ బౌలర్లకు పెద్ద సవాల్ విసిరే అవకాశం ఉంది. సామ్సన్ ఇప్పటివరకు 42 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో 861 పరుగులు చేశాడు, ఇందులో మూడు సెంచరీలు, రెండు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అతని స్ట్రైక్ రేట్ 152.38. ఒక ఓపెనర్‌గా, వికెట్ కీపర్‌గా ఒత్తిడిలో ఎలా రాణిస్తాడనేది అభిమానులందరిలోనూ ఆసక్తిని రేకెత్తిస్తోంది.ఆసియా కప్ చరిత్రలో భారత్ అత్యంత ఆధిపత్యం ప్రదర్శించిన జట్టుగా నిలిచింది. 1984లో తొలిసారి ఈ టోర్నీని గెలుచుకున్న భారత్, ఇప్పటివరకు అత్యధికంగా 7 సార్లు (1984, 1988, 1990%-%91, 1995, 2010, 2016, 2018) టైటిల్ సాధించింది. 2016లో టీ20 ఫార్మాట్‌లో జరిగిన ఏకైక ఆసియా కప్‌ను కూడా భారతే గెలుచుకుంది. ఈ టోర్నీలో శ్రీలంక, పాకిస్తాన్ వంటి బలమైన ప్రత్యర్థులపై భారత దిగ్గజాలు ఎన్నో మరపురాని ప్రదర్శనలు ఇచ్చారు. ఇప్పుడు సామ్సన్ కూడా అదే జాబితాలో చేరి తన ప్రతిభను నిరూపించుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు.

# మహిళలకు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నాం

## ఉచితబస్సు ప్రయాణంపై పవన్ కళ్యాణ్

**విజయవాడ,**

ఎన్నికల సందర్భంగా మహిళలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకానికి శ్రీకారం చుట్టిన సందర్భంగా విజయవాడలో ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఆర్థిక భద్రత, సామాజిక గౌరవం, స్వేచ్ఛ లభిస్తాయన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం 8,450 బస్సులు సిద్ధం చేసినట్టు- చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలను సమర్థంగా అమలు చేస్తున్నామన్నారు. అన్ని రకాల అవరోధాలను అధిగమించి సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం మహిళలకు అండగా ఉంటుందన్నారు. బలమైన అకుంఠిత దీక్ష ఉన్న వ్యక్తి సీఎం చంద్రబాబు.. మన రాష్ట్ర ఆడపడుచులకు ప్రత్యేక ధన్యవాదాలు.. కూటమి ప్రభుత్వం నేటి నుంచి మహిళలకు, బాలికలకు, ట్రాన్స్ జెండర్ల కోసం ఈ పథకం అమలు చేస్తోంది.. కనీసం రూ. 2000 కోట్లు- ఏడాదికి ఖర్చు చేసి ఈ పథకం ఇస్తున్నామని ఆయన పేర్కొన్నారు. 8, 458 బస్సులు ఉచిత ప్రయాణానికి అందుబాటులో ఉంటాయి.. నిర్ణీత ఐడీ చూపించి 5 రకాల బస్సులలో స్త్రీ శక్తి పథకం అమలు చేస్తున్నామని పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు. ప్రతీ బస్సులోనూ సీసీ కెమెరాలు, బాడీ వార్న్ కెమెరాలు కూడా ఏర్పాటు- చేశామని ఉప ముఖ్యమంత్రి పవన్ అన్నారు. ఉండవల్లి నుంచి వస్తుంటే మహిళలతో మాట్లాడుతుంటే రూ. 1500 నుంచి 2 వేల రూపాయల వరకూ పొదుపు అవుతుందని చెపుతున్నారు.. పథకాలు ముందుకు తీసుకెళ్ళడానికి మాపై ప్రజలు పెట్టిన భరోసా కారణం.. ఆ భరోసానే ఇవాళ ఉచిత బస్సు ప్రయాణం తెచ్చింది.. వైజాగ్ స్టీల్ ప్లాంట్, అమరావతికి నిధులు రావడానికి మార్గ నిర్దేశకత్వర చేసిన మోడీ, చంద్రబాబుకు ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని డిప్యూటీ- సీఎం పవన్ పేర్కొన్నారు.

# మహిళలతోనే ఏదైనా సాధ్యం

## మహిళా సాధికారితకు బాబుపెద్దపీట

## చెల్లితో రాఖీ కట్టించుకోలేని జగన్ విమర్శలా

## స్త్రీశక్తి పథకం ప్రారంభోత్సవంలో లోకేశ్

**విజయవాడ,**

అద్భుతాలన్నీ మహిళలతోనే సాధ్యమవుతాయని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేశ్ అన్నారు. మహిళలకు సాధికారత కల్పించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడేదని కొనియాడారు. ఆవకాయ పెట్టాలన్నా.. అంతరిక్షంలోకి వెళ్లాలన్నా.. అది మహిళలతోనే సాధ్యమవుతుందని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారని పేర్కొన్నారు. మహిళల పేరిట ఇళ్ల పట్టాలు, సంక్షేమ పథకాలు అమలు చేసింది సీఎం చంద్రబాబేనని చెప్పారు. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేసిందీ సీఎం చంద్రబాబే అని వెల్లడించారు. మహిళలను అన్ని విధాలా అభివృద్ధి చేసేలా చంద్రబాబు చర్యలు తీసుకున్నారని వివరించారు. మహిళలను కించ పరిచేలా సీరియళ్లు, చిత్రాలు రాకుండా చట్టాన్ని తీసుకురావాలని తాను ప్రభుత్వాన్ని కోరుతున్నానన్నారు. శుక్రవారం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్త్రీ శక్తి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్‌తోపాటు- మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. మహిళలకు ప్రత్యేక వర్సిటీ- ఏర్పాటు- చేసిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతోందని గుర్తు చేశారు. కొంత మంది మహిళలను కించపరిచేలా మాట్లాడుతున్నారంటూ వైసీపీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు లోకేష్. అసెంబ్లీ సాక్షిగా తన తల్లిని అవమానించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. సొంత చెల్లితో రాఖీ కట్టించుకోని అన్న.. మహిళల గురించి మాట్లాడుతున్నారంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మండిపడ్డారు. మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తోలు తీస్తామని హెచ్చరించారు మంత్రి లోకేష్. గతంలో మద్యపాన నిషేధం చేస్తానని ఓ రాక్షసుడు చెప్పాడన్నారు. కానీ.. జే బ్రాండ్స్ తీసుకొచ్చి ప్రజల ప్రాణాలు తీశారంటూ గత వైసీపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. తల్లి, చెల్లిని పట్టించుకోని వ్యక్తి.. ఇతర మహిళలకు న్యాయం చేస్తారా? అంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. తల్లి మీద కేసు గెలిస్తే.. సంబరాలు చేసుకున్నారంటూ జగన్‌పై మంత్రి లోకేష్ నిప్పులు చెరిగారు. తల్లి, చెల్లికి న్యాయం చేశాకే తన గురించి మాట్లాడాలని వారిని కోరుతున్నానంటూ వైసీపీ అగ్రనాయకత్వానికి లోకేష్ కియర్ కట్‌గా స్పష్టం చేశారు. భూమి కంటే ఎక్కువ భారం మోసేది మహిళలేనన్నారు. మహిళల అభ్యున్నతికి పాటు- పడుతున్నది టీడీపేనేనని పేర్కొన్నారు. మహిళలకు ఆస్తిలో సగం వాటా అమలు చేసింది కూడా టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆరే అని గుర్తు చేశారు.

# ఆగివున్న ట్రాక్టర్‌ను ఢీకొన్న బస్సు

## ప్రమాదంలో పదిమంది దుర్మరణం

**కోల్‌కతా,**

స్వాతంత్య్ర దినోత్సవం రోజున విషాద ఘటన చోటు- చేసుకుంది. పశ్చిమ బెంగాల్‌లోని పుర్బా బర్ధమాన్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానిక జాతీయ రహదారి 19లోని నాలా ఫెర్రీ ఘాట్ వద్ద ఈ ఘటన చోటు- చేసుకుంది. శుక్రవారం వేకువజాము బర్ధమాన్ నుంచి దుర్గాపూర్ వెళ్తున్న ప్రైవేట్ ప్యాసింజర్ బస్సు ఆగి ఉన్న ట్రాక్టర్‌ను వెనుక వైపు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 10 మంది ప్రయాణికులు మృతి చెందగా.. 35 మందికి గాయాలయ్యాయి. ప్రయాణికులంతా బిహార్ వాసులని తెలిసింది. వీరంతా గంగా నదిలో పవిత్ర స్నానాలు ఆచరించి తిరిగి వెళ్తున్నారు. ఈ ప్రమాద సమయంలో మొత్తం 45 మంది ప్రయాణికులు బస్సులో ఉన్నారు. చనిపోయిన వారిలో ఎనిమిది మంది పురుషులు, ఇద్దరు మహిళలు ఉన్నారు. అలాగే గాయపడ్డ వారిలో ఆరుగురు పిల్లలు ఉన్నారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే పోలీసులు.. సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి, ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని రాజ్‌నంద్‌గావ్ జిల్లాలోనూ ఇవా(శుక్రవారం) ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ట్రక్కును కారు ఢీకొన్న ప్రమాదంలో ఆరుగురు ప్రాణాలు కోల్పోగా.. ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. బాగ్నాడి పోలీస్ స్టేషన్ పరిధి చిర్చారి గ్రామం సమీపంలో ఈ ఘటన చోటు- చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. 25 నుంచి 34 ఏళ్ల మధ్య వయస్సు గల ఏడుగురు స్నేహితులు.. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నుంచి అంతర్రాష్ట్ర పర్యటనకు బయలుదేరారు. ఉజ్జయిని మహంకాళి
అమ్మవారిని దర్శించుకున్న తర్వాత.. ఛత్తీస్‌గఢ్ మీదుగా ఒడిశాలోని పూరికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. కారు డ్రైవర్ నిద్రమత్తులో ఉండడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని పోలీసుల దర్యాప్తులో తేలింది. డ్రైవర్ నిద్రలోకి జారుకోగానే వాహనం డివైడర్‌ను దూకి ఎదురుగా ఉన్న లేన్‌లోకి దూసుకెళ్లింది. ఈ క్రమంలో ఎదురుగా వస్తున్న ట్రక్కును ఢీకొట్టింది. దీంతో ఐదుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. మరొకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయారు. తీవ్రంగా గాయపడ్డ డ్రైవర్‌కు చికిత్స అందిస్తున్నారు.

-------------

# సూపర్ సిక్స్ ..సూపర్ హిట్

## హామీలన్నీ అమలు చేస్తున్నాం

## అడబిడ్డల గౌరవం పెంచేలా చర్యలు

## ఉచిత బస్సుతో మహిళలు ఎక్కడైనా ప్రయాణించే వీలు

## స్త్రీశక్తి పథకానికి జెండా ఊపిన సిఎం చంద్రబాబు




**విజయవాడ,**


'సూపర్ సిక్స్' హామీల్లో భాగంగా ఏపీలో కూటమి ప్రభుత్వం మరో కీలక హామీని నెరవేర్చింది. విజయవాడలోని పండిట్ నెహ్రూ బస్టాండ్ వద్ద ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో 'స్త్రీశక్తి' పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. విజయవాడలో స్త్రీ శక్తి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత



ప్రయాణాన్ని సీఎం చంద్రబాబు జెండా ఊపి ప్రారంభించే ముందు మాట్లాడారు. మహిళలకు ఆర్థిక స్వాతంత్రమే తమ



లక్ష్యమన్నారు. ఆడబిడ్డల గౌరవం పెంచేందుకు ఎన్డీయే ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు. ఆడబిడ్డలకు మంచి చేశామనే తృప్తి కలుగుతోందన్నారు. రాష్ట్రమంతా మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చని చెప్పారు. ఈ పథకం ద్వారా 2.64 కోట్ల మంది మహిళలకు లబ్ధి చేకూరుతుందన్నారు. ప్రజల ఆశీర్వాదం ఉన్నంత కాలం దూసుకెళ్తామన్నారు. ఈరోజు గర్వంగా చెబుతున్నా సూపర్ సిక్స్.. సూపర్ హిట్ అయ్యింది. రాష్ట్ర పునర్నిర్మాణం దిశగా వేగంగా అడుగులు వేస్తున్నాం. వైకాపా పాలనలో ప్రజలు ఐదేళ్ల పాటు- నవ్వడమే మరిచిపోయారు. ఇంటా, బయట ప్రజలకు ఆనందం లేకుండా పోయింది. ఆడ బిడ్డలకు మహర్దశ వచ్చే వరకు అండగా ఉంటాం అన్నారు. స్వాతంత్య్ర దినోత్సవం రోజు స్త్రీ శక్తి పథకానికి శ్రీకారం చుట్టాం. మహిళలకు మేలు చేస్తున్నామన్న తృప్తి కలుగుతోంది. రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించాం. మహిళా సాధికారిత కోసమే డ్వాక్రా, మెప్మా సంఘాలు ఏర్పాటు- చేశాం. ఆర్టీసీ కండక్టర్లుగా తొలుత మహిళలను తీసుకున్నది మేమే. మహిళలు త్వరలో ఆర్టీసీ డ్రైవర్లుగా కూడా రావాలని కోరుకుంటున్నామని అన్నారు. ఉచిత బస్సు వల్ల 2.62 కోట్ల మంది మహిళలకు లబ్ధి కలుగుతుంది. రాష్ట్రంలో 64 లక్షల మందికి పింఛను ఇస్తున్నాం. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 'తల్లికి వందనం' ఇస్తున్నాం. ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నాం. మనసుంటే మార్గం ఉంటుందని నిరూపించామని సీఎం చంద్రబాబు అన్నారు. విద్య, వైద్యం, ఉద్యోగం, వ్యాపారం, ఆలయ దర్శనం.. ఇలా ఏ పనిమీద అయినా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఇకపై ఉచితంగా ప్రయాణించవచ్చు. ఐదు రకాల బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించే స్త్రీశక్తి పథకం ఇవాళ్టి నుంచి అమల్లోకి వచ్చిందన్నారు. స్త్రీశక్తి పథకం.. పేద, దిగువ మధ్యతరగతి, మధ్యతరగతి కుటు-ంబాలకు ఆర్థికంగా మేలు చేయనుంది. నిత్యం ఉద్యోగాలు, ఉపాధి నిమిత్తం బస్సుల్లో రాకపోకలు జరిపే మహిళలకు ఇకపై ఛార్జీల భారం ఉండదు. ఇంటర్మీడియట్ నుంచి ఉన్నత విద్య వరకు చదువుకునే విద్యార్థినులు బస్ పాస్‌లు కొనాల్సిన అవసరం లేకుండానే బస్సుల్లో రాకపోకలు సాగించవచ్చు. మహిళా రైతులు, వ్యాపారులు, కూలీ చేసుకునేవారు.. తమ గ్రామాల నుంచి దగ్గరలోని పట్టణాలకు ఉచితంగా ప్రయాణించడం ద్వారా ఛార్జీల రూపంలో ఖర్చు మిగులుతుంది. తిరుపతి, అన్నవరం, శ్రీశైలం, సింహాచలం, ద్వారకాతిరుమల, శ్రీకాళహస్తి. విజయవాడ కనకదుర్గమ్మ వంటి ప్రధాన ఆలయాలకు వెళ్లాలనుకున్నా బస్‌ఛార్జీల భారం కారణంగా వెళ్లలేనివారే అధికం. ఇకపై ఇటు-వంటి కుటు-ంబాల్లో మహిళలకు బస్‌ఛార్జీల భారం లేకపోవడంతో.. తక్కువ ఖర్చుతో ఆలయాలకు వెళ్లివచ్చేందుకు అవకాశం ఏర్పడుతోంది. మొత్తంగా స్త్రీశక్తి పథకం ద్వారా ఒక్కో కుటుంబానికి నెలకు సగటున రూ.4 వేల వరకు ఆర్థికంగా మేలు కలుగుతుందని అంచనా. ఐదు రకాల బస్సుల్లో శుక్రవారం సాయంత్రం నుంచి స్త్రీశక్తి పథకం అమల్లోకి వస్తుంది. అప్పటి నుంచి మహిళలకు జీరో ఫేర్ టికెట్లు- జారీచేస్తారు. మహిళలకు ఇచ్చే టికెట్లపై స్త్రీశక్తి పథకం అని ఉంటుంది. ఎక్కడి నుంచి ఎక్కడికి ప్రయాణిస్తున్నారు.. ప్రయాణ ఛార్జీ ఎంతో ఉంటుంది. ఆ సొమ్మును ప్రభుత్వం రాయితీగా ఇస్తుందని.. ప్రయాణికురాలు చెల్లించాల్సింది సున్నా అని ఉంటుంది. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ- ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు ఉచిత ప్రయాణం చేయవచ్చు. కార్యక్రమంలో డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక





# మొదలైన ఏడాదికే విడుదల?

మొదలైన ఏడాదికే ప్రభాస్ సినిమా విడుదలకావడం ఇప్పుడున్న పరిస్థితుల్లో సాధ్యమేనా? అంటే 'అసాధ్యం' అనే సమాధానమే వస్తుంది. కానీ దాన్ని సాధ్యం చేసే పనిలో బిజీగా ఉన్నారు దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా. ప్రస్తుతం ది రాజాసాబ్, ఫౌజీ షూటింగుల్లో బిజీగా ఉన్నారు ప్రభాస్. వీటిలో 'ది రాజాసాబ్' షూటింగ్ దాదాపు పూర్తయింది. ఈ ఏడాది లోపు 'ఫౌజీ' షూటింగును కూడా ప్రభాస్ కంప్లీట్ చేయనున్నారు. వచ్చే ఏడాదంతా ఆయన 'స్పిరిట్' సినిమాకే డేట్స్ కేటాయించారని ఇప్పటివరకూ వార్తలొచ్చాయి. కానీ అందులో ఏ మాత్రం నిజం లేదని సందీప్‌రెడ్డి వంగా టీమ్ చెబుతున్నారు. సందీప్ వర్కింగ్ ట్కస్టైల్ భిన్నంగా ఉంటుందనీ, ఇప్పటికే 'స్పిరిట్' ప్రీప్రొడక్షన్ వర్క్ శరవేగంగా జరుగుతున్నదని, బౌండ్ స్క్రిప్ట్‌తో ఆయన లొకేషన్లోకి ఎంటరవుతారని, షూటింగ్‌కి సందీప్ కేటాయించింది కేవలం ఆరు నెలలు మాత్రమేనని చిత్రబృందం పేర్కొన్నది. మిగతా ఆరు నెలల్లో పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ పూర్తి చేసి, సరిగ్గా షూటింగ్ మొదలైన ఏడాదికి 'స్పిరిట్'ని విడుదల చేసేందుకు సందీప్ ప్లాన్ చేశారట. నిజంగా ఇది డార్లింగ్ అభిమానులకు శుభవార్తే.





# ప్రారంభోత్సవాల జాతర

ప్రపంచ సినీచరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో ఒకేసారి 15 సినిమాలకు శ్రీకారం చుట్టారు నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ. చిత్రపరిశ్రమ ప్రముఖులు పాల్గొనగా.. హైదరాబాద్ సారథీ స్టూడియోలో ఈ వేడుక ఘనంగా జరిగింది. 15 సినిమాలకు 15 కెమెరాలతో 45మంది సినీ ప్రముఖులు క్లాప్, స్విచాన్, గౌరవ దర్శకత్వం వహించడం విశేషం. ఒకేసారి 15 సినిమాలను మొదలుపెట్టడం ప్రపంచ రికార్డనీ, ఇది అందరికీ సాధ్యం కాదని పలువురు సినీ ప్రముఖులు నిర్మాత రామసత్యనారాయణను అభినందించారు. వచ్చే ఏడాది ఆగస్ట్ 15కల్లా 15 సినిమాలూ పూర్తి చేసి గుమ్మడికాయలు కొట్టేందుకు అన్ని సన్నాహాలు చేస్తున్నామని తుమ్మలపల్లి రామసత్యనారాయణ తెలిపారు. యండమూరి వీరేంద్రనాథ్ దర్శకత్వంలో 'జస్టిస్ ధర్మ', ఓం సాయిప్రకాశ్ దర్శకత్వంలో 'నాగపంచమి', జె.కె.భారవి దర్శకత్వంలో 'నా పేరు పవన్‌కల్యాణ్', ఉదయ్‌భాస్కర్ దర్శకత్వంలో 'టాపర్', తల్లాడ సాయికృష్ణ దర్శకత్వంలో 'కె.పి.హెచ్.బి.కాలనీ', సంగంకుమార్ దర్శకత్వంలో 'పోలీస్ సింహం', శ్రీరాజ్ బళ్లా దర్శకత్వంలో 'అవంతిక-2', రవి బసర దర్శకత్వంలో 'యండమూరి కథలు', మోహన్‌కాంత్ దర్శకత్వంలో 'బి.సి -బ్లాక్ కమాండో', హర్ష దర్శకత్వంలో 'హనీకిడ్స్', ఏకరి సత్యనారాయణ దర్శకత్వంలో 'సావాసం', కృష్ణ కార్తీక్ దర్శకత్వంలో 'డార్క్ స్టోరీస్', బి.శ్రీనివాసరావు దర్శకత్వంలో 'మనల్ని ఎవడ్రా ఆపేది', ప్రణయ్‌రాజ్ వంగరి దర్శకత్వంలో 'ది ఫైనల్ కాల్', డా.సతీష్ దర్శకత్వంలో 'అవతారం'.. చిత్రాల ప్రారంభోత్సవాలు ఈ రోజు జరిగాయి.

# నిజమైన నేరానికి సాక్షి



రమణ్, వర్షా విశ్వనాథ్ జంటగా రూపొందుతున్న విభిన్న కథాచిత్రం 'మటన్ సూప్'. 'విట్‌నెస్ ది రియల్ క్రైమ్' అనేది ఉపశీర్షిక. రామచంద్ర వట్టికూటి దర్శకుడు. మల్లికార్జున ఎలికా(గోపాల్), అరుణ్‌చంద్ర వట్టికూటి, రామకృష్ణ సనపల నిర్మాతలు. నిర్మాణం తుదిదశకు చేరుకున్న ఈ చిత్రం త్వరలోనే విడుదల కానుంది. ప్రచారంలో భాగంగా ఈ సినిమా టైటిల్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. అగ్ర నిర్మాత కె.ఎస్.రామారావు పోస్టర్‌ని ఆవిష్కరించి, చిత్రయూనిట్‌కు శుభాకాంక్షలు అందించారు. ఇష్టంతో కష్టపడి ఈ సినిమా చేస్తున్నామని, ఆదరిస్తారని నమ్మకంతో ఉన్నామని హీరో రమణ్ అన్నారు. యదార్థ సంఘటనల ఆధారంగా ఈ సినిమా చేశామని త్వరలోనే విడుదల చేయనున్నామని నిర్మాతలు తెలిపారు. ఇంకా దర్శకుడు రామచంద్ర వట్టికూటి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ పర్వతనేని రాంబాబు, లైన్ ప్రొడ్యూసర్ కొమ్మా రామకృష్ణ, ఎడిటర్ లోకేష్ కదలి కూడా మాట్లాడారు.



# ఒక పార్వతి ఇద్దరు దేవదాసులు

'ఒక పార్వతి ఇద్దరు దేవదాసులు' పేరుతో ఓ భిన్నమైన ప్రేమకథ తెరకెక్కనున్నది. తోట రామకృష్ణ స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న ఈ చిత్రంలో సిద్ధార్థ్ మీనన్, దిలీప్ హీరోలుగా, రాశీ సింగ్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. ఇదొక కళాశాల నేపథ్యంలో సాగే ట్రయాంగిల్ లవ్‌స్టోరీ అనీ, యువతను ఆకట్టుకునేలా ఈ సినిమాను రూపొందిస్తున్నామని దర్శక, నిర్మాత తోట రామకృష్ణ తెలిపారు. రఘుబాబు, కశిరెడ్డి రాజ్‌కుమార్, వీరశంకర్, గౌతంరాజు, రాకెట్ రాఘవ, గుండు సుదర్శన్, రవితేజ, రజిత తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: శ్రీనివాసరాజు, సంగీతం: మోహిత్ రహమానియాక్, నిర్మాణం: మహిష్మతి ప్రొడక్షన్స్.



# అడుగు అడుగునా..

రోహిత్ సాహిని, గౌతమ్ ప్రధాన పాత్రధారులుగా రూపొందుతున్న సస్పెన్స్ థ్రిల్లర్ 'మిస్టీరియస్'. మహీ కోమటిరెడ్డి దర్శకుడు. జయ్ వల్లందాస్ నిర్మాత. ప్రస్తుతం ఈ సినిమా నిర్మాణ దశలో ఉంది. చిత్రబృందం ప్రమోషన్స్‌ని వేగవంతం చేసింది. ఇందులో భాగంగా 'అడుగు అడుగునా..' అంటూ సాగే ఈ సినిమాలోని ఓ సందేశాత్మక గీతాన్ని హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ సీవీ ఆనంద్ విడుదల చేసి చిత్ర బృందానికి శుభాకాంక్షలు అందించారు. ఎం.ఎల్.రాజా ఈ గీతాన్ని రాసి, స్వరపరచగా, ఎం.ఎల్.ఆర్ కార్తికేయన్ ఆలపించారు. పోలీసుల నిబద్ధతను తెలియజేసేలా ఈ పాట సాగింది.

# వాలీబాల్ జిల్లా జట్టుకు పాముకుంట విద్యార్థినుల ఎంపిక




**రాజపేట,**

మండలంలోని పాముకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఇద్దరూ వాలీబాల్ జిల్లా జట్టుకు ఎంపికయ్యారు.యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ - 15 సబ్ జూనియర్ వాలీబాల్ పోటీలకు 9వ తరగతి విద్యార్థినులు రంగ అభిక్షిత,నాయిని సుకన్య ఎంపికయ్యారు.ఎంపికైన ఈ విద్యార్థినులు ఈ నెల 18,19 తేదీలలో సరూర్ నగర్ లోని వాలీబాల్ అకాడమీలో జరగనున్న రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీలలో జిల్లా తరపున పాల్గొంటారు. ఎంపికైన విద్యార్థినులను మరియు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు ఏ. ప్రభని ఎంఈఓ చందా రమేష్ గుప్తా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తోటి విద్యార్థులు అభినందించారు.

# రాజాపేటలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు





**రాజాపేట**

ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి జన్మదిన వేడుకలు రాజాపేట మండల కేంద్రంలో గాంధీ కూడలి వద్ద బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టుతిరుమలేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుతూ జన్మదిన శుభాకాంక్షలు జన్మదిన తెలుపుకున్నారు.

# గ్లోబల్ యూత్ ఐకాన్ అవార్డు-25కు అంగత్ సింగ్ మంత్రి ఎంపిక

**-ఈనెల 19న అంతర్జాతీయ యువజన దినోత్సవ ముగింపు ఉత్సవాలలో అందజేత**

హైదరాబాద్, తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఈనెల 19న అబిడ్స్ బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో అంతర్జాతీయ యువజన దినోత్సవ ముగింపు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు టీసీసీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్లోబల్ ఐకాన్ యూత్ అవార్డు-2025, జాతీయ ఐక్యత అవార్డు-2025 లను సామాజిక సేవలందిస్తున్న గ్లోబల్ యూత్ ఐకాన్ అవార్డు-25కు అంగత్ సింగ్ మంత్రిని ఎంపిక చేశామన్నారు. శాసనమండలి డిప్యూటీ చైర్మన్, మాజీ ఎంపీ డాక్టర్ బండ ప్రకాష్, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్ గుప్తా, బీసీ దళ్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ దండ్రు కుమారస్వామి, ప్రముఖ విద్యావేత్త వైద్య రత్న లైయన్ డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి సభాధ్యక్షులుగా నిర్వహిస్తారని, డిస్టిక్ చైర్ పర్సన్, జంతు సంరక్షణ లైన్స్ ఇంటర్నేషనల్ 320 డి లయన్ ప్రేమ్ చంద్ మునోట్ జైన్ గౌరవ అతిధులుగా పాల్గొంటారని తెలిపారు.



# న్యూజిలాండ్‌లో తెలంగాణ కళాకారులు పేరిణి నృత్య ప్రదర్శన





**హైదరాబాద్:**

న్యూజిలాండ్ ప్రభుత్వము ఇండియా ఎంబసీ తెలంగాణ ప్రభుత్వము సంయుక్తంగా భారతదేశ 79వ స్వతంత్ర దినోత్సవాన్ని న్యూజిలాండ్, ఆక్లాండ్ తో పాటు ఇతర ప్రదేశాల్లో భారతీయ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను విశ్వవ్యాప్తం చేయడం కోసం సాంస్కృతిక సంబరాల పేరిట కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశ వ్యాప్తంగా నుండి వెళ్ళడంతో పాటు తెలంగాణ నుండి ప్రముఖ కళాకారులు పేరిణి రాజ్ కుమార్ నాయక్, ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ అవార్డు గ్రహీత సూర్యాపేట జిల్లా వాస్తవ్యులు, పెరమండ్ల సంతోష్ పేరిణి, నిజాంబాద్ జిల్లా నుండి ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ అవార్డు గ్రహీత, డాక్టర్ చౌదర్పల్లి రవికుమార్, అశోక్, జనగామ జిల్లా నుండి డాక్టర్ అందే భాస్కర్, సిద్దిపేట జిల్లా నుండి ఉస్తాబ్ బిస్మిల్లా ఖాన్ అవార్డు గ్రహిత, డాక్టర్ నల్లపాగస్వామి, నాగర్ కర్నూలు జిల్లాకు చెందిన ఇద్దరు డప్పు వాయిద్య కారులు ప్రదర్శనలో పాల్గొన్నారు. న్యూజిలాండ్ ప్రధాన మంత్రి క్రిస్టోఫర్ లక్సన్ ప్రదర్శనను తిలకించి కళాకారులను అభినందించారు. ఇండియా, న్యూజిలాండ్ ప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వం, భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ ప్రోత్సాహంతో వీరు తెలంగాణ వాణీని తెలంగాణ కళా గౌరవాన్ని దేశ కళా సంపదను ప్రపంచవ్యాప్తంగా పరిచయం చేయడానికి బయలుదేరారు. అనంతరం కళాకారులను న్యూజిలాండ్ ప్రభుత్వం అభినందించారు.

# ఆదివాసీల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వాలు పనిచేయాలి

**దసలి పట్టు రైతులను అటవీ అధికారుల దాడుల నుండి రక్షించాలి**

**కోట శ్రీనివాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం టాగ్స్**

**ఆదివాసి హక్కుల రక్షణకు ఐక్య ఉద్యమాలు చేయవలసిన అవసరముందని, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కోట శ్రీనివాస్ పేర్కొన్నారు.**

**చెన్నూర్,**

తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం పురస్కరించుకొని, వారం రోజుల పాటు వారోత్సవాలు నిర్వహించి, ముగింపు సందర్భంగా కోటపల్లి మండలం లోని సూపాక గ్రామంలో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్మ పున్నం అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. ఆదివాసి హక్కుల కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని, ఐక్యరాజ్య సమితి చెప్పిందని, దానినీ సమీక్షించడం కోసం ఒకరోజు ఉండాలని ఆగస్టు 9 నీ ఆదివాసి హక్కుల రక్షణ దినంగా పాటించాలని సూచించింది అని పేర్కొన్నారు. కానీ భారతదేశంలో ఉన్న పాలకవర్గాలు ఐక్యరాజ్యసమితి చెప్పినటువంటి హక్కులను కాపాడట్లేదని, భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల ను సైతం హరించి వేస్తున్నాయని, దానిలో భాగంగా నే అటవీ హక్కుల చట్టాన్ని తుంగలో తొక్కుతూ, అడవులను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడం కోసం 2023 నూతన అటవీ సంరక్షణ చట్టం తీసుకు వచ్చిందని అన్నారు. కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పి ఆలోచన వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ జిల్లాలో దసలి పైన ఆధారపడి దీవిస్తున్న ఆదివాసి రైతులు సుమారు 700కు పైగా ఉన్నారు. 90 సంవత్సరాలు కాలంగా దీనిపైన ఆధారపడి జీవిస్తున్నారు, ఇలాంటి ఆదివాసి రైతులను అటవీ శాఖ అధికారులు అడవిలో ఉన్న నల్లమందుల పైన పట్టుపురుగులను పెంచి ప్రభుత్వానికి ఆదాయం అందిస్తున్న ఆదివాసుల పైన ఇంత ఘర్షంగా వ్యవహరిస్తూ, ఉంటే ఈ ప్రభుత్వాలు చూస్తూ ఊరుకోవడం దుర్మార్గం, పట్టుపురుగులను చంపడం, రైతులను బంధించి భయభ్రాంతులకు గురి చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ప్రపంచంలోనే మంచి నాణ్యమైన పట్టు దారాన్ని అందిస్తుంది ఇక్కడ ఆదివాసీలే అని అన్నారు. జీవో 49 నీ తాత్కాలికంగా నిలపుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రద్దు చేసేంతవరకు పోరాటాలు చేపట్టాల్సినటువంటి అవసరం ఉందనీ పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఆదివాసీలు ఉన్నచోట మాత్రమే అడవి ఉందని, ఆదివాసీలు లేని చోట అడవి లేదని దీనిని ప్రజలంతా గమనించాలని కోరారు. ఆదివాసి హక్కుల రక్షణకు కు ఆదివాసులు అందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం (టాగ్స్) రాష్ట్ర నాయకులు నెర్పల్లి అశోక్, జిల్లా నాయకులు తలండి ముత్తయ్య, మదే వెంకటస్వామి, తలండి మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సంకే రవి, కిసాన్ మిత్ర జిల్లా కోఆర్డినేటర్ సిడం రమేష్, మత్స్య కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చందు, మాజీ సర్పంచ్ లక్ష్మణ్ గౌడ్, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు దాగం వలిహైదర్, మాజీ ఎంపీటీసీ తిరుపతి, మాజీ ఎంపీపీ వెంకటస్వామి, మాజీ ఉప సర్పంచ్ తలండి శంకర్, ఐద్వా జిల్లా కార్యదర్శి ఉమారాణి, ఆదివాసి నాయకులు సిడం సమ్మక్క, మాయక్క్, భాగాల రాజేందర్, సంపత్, రాజేష్ వివిధ గ్రామాల ఆదివాసీలు తదితరులు పాల్గొన్నారు.





# జాతీయ ఐక్యత అవార్డు-25కు కందకట్ల సిద్ధురెడ్డి ఎంపిక

**-ఈనెల 19న అంతర్జాతీయ యువజన దినోత్సవ ముగింపు ఉత్సవాలలో అందజేత**

**హైదరాబాద్,**

తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఈనెల 19న అబిడ్స్ బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో అంతర్జాతీయ యువజన దినోత్సవ ముగింపు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు టీసీసీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్లోబల్ ఐకాన్ యూత్ అవార్డు-2025, జాతీయ ఐక్యత అవార్డు-2025 లను సమాజ సేవలందిస్తున్న సిద్ధు రెడ్డిని ఎంపిక చేశామన్నారు. 1981లో శంషాబాద్‌లో కందకట్ల కృష్ణారెడ్డి-బుచ్చమ్మ దంపతులకు జన్మించిన సిద్ధు రెడ్డి ఒక దార్శనిక వ్యాపారవేత్త, దాత, విద్యావేత్త కందకట్ల కెఎస్ఆర్ ప్రాజెక్ట్స్‌ను స్థాపించారు. శాసన మండలి డిప్యూటీ చైర్మన్, మాజీ ఎంపీ డాక్టర్ బండ ప్రకాష్, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్ గుప్తా, బీసీ దళ్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ దండ్రు కుమారస్వామి, ప్రముఖ విద్యావేత్త వైద్య రత్న లైయన్ డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి సభాధ్యక్షులుగా నిర్వహిస్తారని, డిస్టిక్ చైర్ పర్సన్, జంతు సంరక్షణ లైన్స్ ఇంటర్నేషనల్ 320 డి లయన్ ప్రేమ్ చంద్ మునోట్ జైన్ గౌరవ అతిధులుగా పాల్గొంటారని తెలిపారు.



# ఉప్పొంగి ప్రవహిస్తున్న పాలవాగు

**వరద ఉధృతికి కొట్టుకుపోయిన అక్కేపల్లి పాలవాగు బ్రిడ్జి వంతెనను సందర్శించిన బిజెపి నాయకులు**

**చెన్నూర్,**

చెన్నూర్ మండలంలోని అక్కేపల్లి వద్ద ఉన్న పాలవాగు బ్రిడ్జి రాత్రి నుండి కురుస్తున్న వర్షానికి సగం కూలిపోయి. పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి, ఇప్పటివరకు అధికారుల నుండి ఎలాంటి స్పందన లేదని స్థానికులు పేర్కొన్నారు. కాళేశ్వరం లేద అటు వైపు వెళ్ళివచ్చే చెన్నూర్ పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజల రాకపోకలకు ఈ వంతెన మార్గాని వాడుతారు. వంతెన కూలిన విషయం తెలియక వాహనదారులు, వరద ఉధృతికి కొట్టుకపోయే ప్రమాదం ఉంది. అందులో పడి ప్రాణనష్టం జరిగితే ఎవరిది బాధ్యత? ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి. రాకపోకలు నిలిపివేసి, బ్రిడ్జ్ కి వెంటనే మరమ్మతులు చేపట్టాలని, ు కోరుతున్నారు.



# నేటి నుంచి నంది నాటకోత్సవాలు

## గుంటూరు విజ్ఞాన మందిరంలో ఏర్పాట్లు

**గుంటూరు జిల్లా ప్రతినిధి :**

రాష్ట్ర స్థాయి నంది నాటకోత్సవాలు శనివారం నుంచి గుంటూరులోని శ్రీ వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో వారం పాటు జరగనున్నాయి. 73 అవార్డుల కోసం 38 నాటక సమాజాలు 1200 మంది నటీనటులు పోటీపడనున్నారు. ఈ ఉత్సవాలను మంత్రి చెన్నుబోయిన వేణుగోపాలకృష్ణ ప్రారంభించనున్నారు. నాటక ప్రదర్శనలు పరిశీలించి వాటికి స్వర్ణ, రజత, కాంస్య నందుల విజేతలను ఎంపిక చేయడానికి 15 మంది న్యాయ నిర్ణేతలు హాజరుకానున్నారు. శనివారం ఉదయం 11 గం. 'శ్రీ కాళహస్తీశ్వర మహత్యం' (పద్య నాటకం), మధ్యాహ్నం 2.30కు 'ఎర్ర కలువ', సాయంత్రం ఐదుగంటలకు 'నాన్నా%ొా% నేనొచ్చేస్తా%ొా%', 6 .30కు శ్రీ రామ భక్త తులసీ దాసు (పద్య నాటకం) ప్రదర్శించనున్నారు. కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ టి.విజరు కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉత్సవాల నిర్వహణ, ఏర్పాట్లు జరగనున్నాయి. నంది నాటకోత్సవాల సందర్భంగా గుంటూరు కలెక్టరేట్‌లో ఎన్‌టిఆర్ రంగస్థల పురస్కారం, డాక్టర్ వైఎస్‌ఆర్ రంగస్థల పురస్కారానికి విజేతల ఎంపిక కోసం మొత్తం 27 మంది న్యాయనిర్ణేతలు సమావేశమై విజేతలను ఎంపిక చేశారు. ఎన్‌టిఆర్ రంగస్థల అవార్డు 2022 సంవత్సరానికి డా. మీగడ రామలింగ స్వామిని, డా. వైఎస్‌ఆర్ అవార్డు 2023 సంవత్సరానికి కాకినాడ యంగ్ మెన్స్ హ్యాపీ క్లబ్ ఎంపిక అయినట్టు ఫిలిం డెవలప్‌మెం ట్ కార్పొరేషన్ చైర్మన్ పోసాని కృష్ణమురళి శుక్రవారం రాత్రి మీడియాకు వెల్లడించారు.

# ఎందుకు పర్యటించడం లేదు ?

వైజాగ్ స్టీల్‌ను రక్షించుకోవడానికి 1144 రోజులు పోరాటం కొనసాగుతున్నా ఏనాడూ ప్లాంట్ పర్యటనకు చంద్రబాబు రాలేదు. కార్మికులను కలవడంగానీ, వారి పోరాటానికి మద్దతు ప్రకటించడంగానీ చేయలేదు. ఇది స్టీల్‌ప్లాంట్ కార్మికుల్లో తీవ్ర అసంతృప్తిని కలిగించింది. కేంద్రం స్టీల్ ప్లాంట్‌ను ప్రయివేటీకరించాలని నిర్ణయిస్తే ఆ పార్టీతో మీరెలా పొత్తుపెట్టుకున్నారంటూ ఉక్కులో టిఎన్‌టియుసి నేతలను మిగతా కార్మికులు ప్రశ్నిస్తుండడంతో వారి నోట సమాధానం రావడం లేదు. విశాఖ స్టీల్‌ప్లాంట్ వద్ద లేదా రాష్ట్రంలో ఎక్కడ సభ నిర్వహించినా వైసిపి కబంధ హస్తాల్లో రాష్ట్రం చిక్కుకుందంటూ చంద్రబాబు, పవన్ కల్యాణ్ అన్నారే తప్ప, స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ సరైంది కాదని ప్రకటించలేదు. టిడిపి నాయకుడు పల్లా శ్రీనివాసరావు (గాజువాక టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి) దీక్ష చేసినప్పుడు సైతం ఆయనను పరామర్శించడానికి రాలేదంటే బిజెపి నిర్ణయాన్ని వ్యతిరేకించే ఉద్దేశం చంద్రబాబుకు లేదని స్పష్టమవుతోంది.

# నాగర్‌నార్ ఉక్కు ఫ్యాక్టరీ ప్రతిపక్షాల ఆందోళనతో నిలవలేదా ?

కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలపై ప్రజలు, కార్మికులు చేస్తోన్న పోరాటాలు ఆయా రాష్ట్రాల్లోని అధికార పక్షం లేదా ప్రతిపక్షం కలిసి వస్తే విజయం అవుతాయి. దీనికి ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని నాగర్‌నార్ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణ పోరాటం తాజా ఉదాహరణ. ఈ ఫ్యాక్టరీని బిజెపి ప్రయివేటీకరణకు పెట్టిన సందర్భంగా అక్కడి ప్రతిపక్షాలు పోరాడి నిలుపుదల చేశాయి. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ విషయంలో మన రాష్ట్రంలో అధికార, ప్రతిపక్షాలు రెండూ బిజెపి నిర్ణయాన్ని గట్టిగా వ్యతిరేకించడం లేదు. 2024 ఎన్నికల్లో అధికారం కోసం ఆశిస్తోన్న టిడిపి, ఈ రాష్ట్ర జనహితం, భవిష్యత్తు కోసం దేనికైనా సిద్ధం అని చెప్పుకుంటున్న జనసేన కూడా బిజెపికి వంతపాడుతూ వస్తున్నాయి. బిజెపితో పొత్తు జనహితమేనని జనసేన అధినేత పవన్ కల్యాణ్ చెబుతున్నప్పుడు వైజాగ్ స్టీల్‌ప్లాంట్ జనహితం కాదా? అనేది చెప్పాలి.

# క్యాబేజీ ఉత్పరివర్తనంలో పరివర్తనమా..!

క్యాబేజీ మొక్క డిఎన్‌ఏలోని ఒక చిన్న భాగాన్ని తొలగించడం ద్వారా తెగుళ్ళు రాకుండా పంట దిగుబడిని పెంచవచ్చని, ఇటీవల పరిశోధకులు వెల్లడించారు. బీజింగ్‌లోని చైనీస్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్‌కు చెందిన స్టేట్ కీ లేబొరేటరీ ఆఫ్ వెజిటబుల్ బయోబ్రీడింగ్ పరిశోధకుల ఫలితం విస్తారమైన పంటకు నాంది పలికింది. ఇప్పుడు మనం చూస్తున్న బిటి విత్తనాల కారణంగా మనకెదురవుతున్న నష్టం వీటి ద్వారా ఉండదని శాస్త్రవేత్తలు హామీ ఇస్తున్నారు. మరి అదేమిటో తెలుసుకుందాం. మన దేశంలో పూర్వం నుంచి సాంప్రదాయ వ్యవసాయం ఆనవాయితీ. అంటే పంట దిగుబడిలోంచి కొన్ని విత్తనాలను మరుసటి సంవత్సరం పంటకోసం దాచుకుని వాడుకోవటమే. కానీ 2002 నుంచి బిటి విత్తనాల ద్వారా అధిక దిగుబడి వస్తుందనే ఆశతో రైతు బిటి విత్తనాలనాశ్రయించడంతో ఇప్పుడు వ్యవసాయమే నిస్సారమైపోయింది. మరి ఇప్పుడు చెప్పేదీ హైబ్రిడు విత్తనాల గురించే కదా.. అంటే ఒక తేడా ఉంది అంటున్నారు నిపుణులు. బిటి విత్తనాలంటే విత్తనం లోపలికి టాక్సిన్ ప్రోటీన్‌ను ఇంజెక్ట్ చేస్తారు. దాంతో పంట తయారైనప్పుడు కీటకాలు వాటిని తినలేవు. అయితే ఇప్పుడు ఈ బయో బ్రీడింగ్‌లో ఎలాంటి టాక్సిన్ మొక్కకు చేరదు. ఒక జన్యుభాగాన్ని తొలగించడం ద్వారా పంట దిగుబడిని పెంచవచ్చునన్నది ఈ ప్రయోగ ఫలితంగా చెబుతున్నారు పరిశోధకులు.



**న్యూక్లియోటైడ్ బేసెస్..**

డిఎన్‌ఏ అణువు రెండు పొడవాటి తంతువులను కలిగి ఉంటుంది. ప్రతి తంతువు న్యూక్లియోటైడ్ బేసెస్ అని పిలువబడే నాలుగు సమ్మేళనాలతో కూడి ఉంటుంది. అవి ఎడినిన్, సైటోసిన్, గ్వానైన్, థైమిన్‌లు. వీటిద్వారా ఏర్పడే రసాయన బంధాలను హైడ్రోజన్ బంధాలు అంటారు. ఎడినిన్, థైమిన్ ఒకతంతువుపై, గ్వానైన్, సైటోసిన్ బేస్‌పెయిర్స్ అంటాము. ఇవి డిఎన్‌ఏ తంతువులను విడిపోకుండా కలిపి ఉంచుతాయి.క్యాబేజీ మొక్క (బ్రాసికా ఒలేరేసియా) జన్యువు 18 క్రోమోజోమ్‌లు, 1.06 బిలియన్ బేస్–జతలను కలిగి ఉంటుంది. ప్రతి కణం ఒక్కొక్కటి రెండు చొప్పున తొమ్మిది జతలను కలిగి ఉంటుంది. రెండు క్రోమోజోమ్‌ల జతల్లో, ఒక క్రోమోజోమ్ పుప్పొడి నుండి వస్తుంది. ప్రతి క్రోమోజోమ్ జతలోని డిఎన్‌ఎ ఒకే విధమైన బేస్–జతల క్రమాన్ని కలిగి ఉంటుంది.

**హైబ్రిడైజేషన్..**

జతలోని క్రోమోజోమ్‌లలో ఒకదానిలో మాత్రమే ఉత్పరివర్తన జన్యువు ఉన్నట్లయితే, మొక్క పుప్పొడిని తయారుచేయదు. రెండు క్రోమోజోమ్‌లలో ఉంటేనే పుప్పొడి తయారై, పరివర్తన చెందుతుంది. అధిక సామర్థ్యం కలిగిన పురుష–స్టైరైల్ ఉత్పరివర్తన జన్యువుల ద్వారా హైబ్రీడ్ విత్తనాలు ఏర్పడతాయి. ఈ ప్రక్రియలో పుప్పొడి తయారయేటప్పుడు ప్రోటీన్ స్థాయి క్రమంగా ఉంటుంది. బేస్–పెయిర్‌ను తొలగించడం ద్వారా క్యాబేజీ పంటలో హైబ్రీడ్ విత్తనాలను ఉత్పత్తి చేయవచ్చు. ఆ తొలగించిన జన్యువు పేరు వీర–షస1. ఈ జన్యువును జొఖీ ప్రోటీన్ బంధిస్తుంది. అలా బంధింపబడిన సమయంలో ప్రోటీన్ తయారు కాకపోయినా, పుప్పొడిని కప్పి ఉంచకపోయినా ఆ జన్యువు సామర్థ్యాన్ని కోల్పోతుంది. అంటే వంధ్యత్వం వస్తుంది. వీర–షస1 ప్రోటీన్ స్థాయి సమతుల్యంగా ఉంటే ఉత్పరివర్తన సక్రమంగా జరిగి పంట దిగుబడి అధికంగా ఉంటుంది.ఇవి సహజ ఫలదీకరణ ద్వారా ఏర్పడిన విత్తనాల కంటే బలమైన మొక్కలను ఉత్పత్తి చేస్తాయి. ఎందుకంటే కృత్రిమ ఫలదీకరణ లేదా హెటిరోసిస్ వలన త్వరగా, బలంగా పెరిగేందుకు కావలసిన పోషకాలు మొక్కకు అందుతాయి. అయితే హైబ్రిడ్ మొక్కలు విత్తనాలనివ్వవు. సహజంగా ఫలదీకరణ చెంది, ఏర్పడిన విత్తనాలే మరల మొలకెత్తుతాయి. కానీ ఈ ఉత్పరివర్తన ద్వారా ఏర్పడిన విత్తనాలు వంధ్యత్వాన్ని పొందకుండా స్థిరంగా ఉంటాయని కొత్త అధ్యయనాలు వివరిస్తున్నాయి. అదే భవిష్యత్తులోనూ కొనసాగితే ఉత్పరివర్తన వంగడాల ద్వారా మంచి దిగుబడి పంటలను ఆశించగలం.

# సైన్స్ వైపు మళ్లిద్దాం..!

సైన్స్ అనేది నిత్యజీవితంలో ఒక భాగం. కానీ అది వాస్తవమని తెలిసినా.. మన ఆలోచనలు మాత్రం అశాస్త్రీయంగానే ఉంటాయి. ప్రతి మనిషి తనకు తెలియకుండానే సైన్సును ఆచరిస్తూనే ఉంటాడు. కానీ ఆ వైపుగానే మనం కొనసాగాలని చెబితే.. అంగీకరించేవారు తక్కువ. సైన్స్ లేనిదే జీవం లేదు. అందుకే ముందు పెద్దవాళ్లుగా మనం ఆ వైపు ఆలోచిస్తూ.. పిల్లల్ని సైన్స్ వైపు మళ్లించడం అవసరం.. ఆవశ్యం..నేడు మన చుట్టూ అనేక అశాస్త్రీయ ఆలోచనలు చుట్టుముట్టి ఉన్న తరుణంలో.. పిల్లల్ని సైన్స్ వైపు అడుగులు వేయించడం అవసరం. అందుకు ముందు పెద్దల ఆలోచనల్లో మార్పు రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. మనం మూఢ నమ్మకాల నుంచి బయటపడకుండా పిల్లల్ని ఆవైపు మళ్లించలేము.



**అపోహలు కల్పించొద్దు..**

లేనివి ఉన్నట్లు.. ఉన్నవి లేనట్లు చెప్పడం అస్సలు చేయకూడదు. పిల్లలకు దెయ్యాల గురించి చిన్నప్పటి నుంచి కథల్లో చెప్తుంటాం. అవి లేవన్న వాస్తవం మనం ముందు అవగాహన చేసుకోవాలి. అలాంటి అభూత కల్పనల్ని వాస్తవమన్నట్లు చిత్రీకరించే భావజాలం పిల్లల్లో కలిగించవద్దు. అవి లేవనీ, కల్పన మాత్రమే అనేది చెప్పాలి. అలా చెప్పక పోతే పిల్లలు రాత్రివేళల్లో భయపడుతుంటారు. ఒంటరిగా బాత్రూమ్‌కి వెళ్లడానికీ వణికిపోతారు. అందులోనూ దెయ్యం అంటే తెల్లని దుస్తుల్లో ఉందని చెప్పడం మరింతగా అపోహలు కలిగించడమే. దీనివల్ల పిల్లలు చీకట్లో ఎవరైనా తెల్లని దుస్తుల్లో వస్తుంటే, దెయ్యమనే భ్రమపడతారు. అందుకే పిల్లలకు ఇలాంటి అపోహలు కల్పించవద్దు.

**అసత్యాలు చెప్పకండి..**

పిల్లలకు పిల్లి ఎదురైతే కీడు జరుగుతుందని, ఎవరైనా తుమ్మితే వెళ్లడం ఆగిపోవాలని.. అలా చేయకపోతే వెళ్లే పని అవ్వదని చెప్పడం సరికాదు. పిల్లిని చూడటానికి కీడు జరగడానికి ఎలాంటి సంబంధం లేదు. అలాంటి అసత్యాలు పిల్లలకు చెబితే పనులపై అలసత్వం ఏర్పడుతుంది. అలాగే తుమ్ము రావడానికి మనం వెళ్లేదానికీ పొంతనే లేదు. సమయానికి వెళ్లకపోతే పనులు జరగకపోవడం ఖాయం. అంతేగానీ తుమ్ములతో కూర్చుంటే అసలుకే పనికాదు. ఇలాంటివి పిల్లలకు చిన్నప్పటి నుంచి చెప్పడం వల్ల మూఢనమ్మకాలను నేర్పించినవారమవుతాం. గ్రహణాల గురించి కూడా పెద్దలం చాలా అపోహలకు లోనవుతుంటాం. అవే పిల్లలకు నేర్పిస్తూ ఉంటాం. ఇందులో సైన్స్ తెలుసుకుని, పిల్లలకు చెప్పండి.

**వక్రీకరణలు ఆపండి..**

పిల్లలకు ఈ రోజుల్లో మూరు?లు చెప్పే మాటల్ని పట్టుకుని వక్రీకరణలు వాస్తవంగా చెప్పకండి. అవి పక్కా వక్రీకరణలే. ప్లాస్టిక్ సర్జరీ పురాణకాలంలోనే జరిగిందనీ, విమానాలు కూడా అప్పుడే కనిపెట్టారనే మాటలన్నీ బూటకాలే. ప్రజల్ని పక్కదారి పట్టించేవిలాంటి అభూతకల్పనలను మీరూ నమ్మకండి.. పిల్లలకీ చెప్పకండి.. ఇలాంటి వక్రీకరణలను ఎండగట్టాలి.

**ప్రయోగాలకు నిలబడాలి..**

ఏదైనా ప్రయోగాలకు నిలబడాలి. నిరూపితం కానివి అబద్ధాలే. అందుకే మీరు నిర్ధారణకు రావాలన్నా.. ఎవరేమి చెప్పినా ప్రయోగానికి నిలిస్తేనే నమ్మండి. అదే విషయం పిల్లలకూ చెప్పండి. ఏదైనా చెప్పినప్పుడు అది ఎలాగో నిరూపించమని నిలదీయాలి. సైన్స్ ఎప్పుడూ పరిశోధనలతో తేటతెల్లం చేసినవే చెప్తుంది. భూమి ఏర్పడిన దగ్గర నుంచి.. ఆకాశం, నీరు అన్నీ మీకు తెలియకపోతే తెలియదని చెప్పండి. అంతేగానీ.. లేనిపోనివి కల్పించి చెప్పకండి. వర్షం ఎందుకు? ఎలా? ఎక్కడ నుంచి అంటే.. చాలామంది తల్లిదండ్రులు దేవుడు స్నానం చేస్తున్నాడనీ, మూత్రం పోసుకుంటున్నాడనీ కథలు చెప్తుంటారు. కానీ వర్షం ఎలా? ఎందుకు? ఎక్కడ నుంచి పడుతుందో తెలిసినా చెప్పరు. ఇదే పిల్లల్ని మూరు?లుగా, తెలియనివారిగా తయారుచేస్తుంది.మనిషి పుట్టుక కూడా ఎలా జరిగిందో మనకు తెలుసు. కానీ ఆ జీవ పరిణామక్రమాన్ని మాత్రం పిల్లలకు చెప్పం. దీనివల్ల పిల్లలు సైన్సు కన్నా.. ఇలాంటి అపోహల్నే నమ్ముతూ ఎదుగుతారు. కొందరు పిల్లల్ని చిన్నప్పటి నుంచి ప్రశ్నిస్తుంటారు. మన దగ్గర సరైన సమాధానం లేనప్పుడు.. వాళ్లను నోరుమూయిస్తుంటాం. అది సరికాదు. తెలియంది తెలుసుకుని చెప్పండి. తెలియకపోతే అది పిల్లల వద్ద ఒప్పుకోండి. అంతేగానీ.. విసుక్కుని వాళ్ల జిజ్ఞాసను అణచివేయొద్దు. శాస్త్రీయంగా ఆలోచిస్తేనే మానవుడు మొన్న చంద్రయాన్–3 వరకూ ఎదిగాడు. అంతరిక్షంలోకి వెళ్లగలిగాడు. ఈ రోజు మనమంతా ఇలా ఉన్నామంటే సైన్స్ వల్లే. ఎలాంటి రోగాలకైనా మందులు కనిపెట్టగలుగుతున్నారంటే సైన్స్ కారణం.

# కళ్లకు గంతలతో సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల నిరసన



**మన్యం :**

రాష్ట్రవ్యాప్తంగా సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు చేస్తున్న సమ్మె శనివారంతో నాలుగో రోజుకు చేరింది. ప్రతిపక్ష హోదాలో పాదయాత్ర సందర్భంగా %ొా% జగన్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అందర్నీ రెగ్యులర్ చేస్తానన్న హామీని అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, 4 నెలల పెండింగ్ వేతనాలు తక్షణం చెల్లించాలని, పీఎఫ్, ఈ.ఎస్.ఐ అమలుచేయాలని ఉద్యోగులంతా నినాదాలు చేశారు. మన్యంలో సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులంతా నల్లటి రిబ్బన్లతో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు.

# 12వ రోజు కొనసాగుతోన్న అంగన్వాడీల నిరవధిక సమ్మె

**అమరావతి :**

తమ సమస్యలను పరిష్కరించాలంటూ అంగన్వాడీలు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె శనివారంతో 12వ రోజుకు చేరుకుంది. కనీస వేతనం అమలు చేయాలని, అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే కార్యక్రమాన్ని వివిధ రూపాలలో ఉద్రిక్త చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. చెవిలో పూలు పెట్టుకొని పలుచోట్ల ధర్నా నిర్వహించారు.



# జిల్లాలోని రైతులకు సరిపోయేంత యూరియా

## జిల్లా కలెక్టర్ కే. హేమావతి

అక్షర కలం /ప్రతినిధి :




శనివారం జిల్లా కలెక్టర్ ఒక ప్రకటన విడుదల చేస్తూ ముఖ్యంగా ఈ మధ్య రైతులు కొంతమంది యూరియా లేదు అని చెప్పి భయాందోళనలు చెందుతున్నారు. కానీ మన జిల్లా అవసరాలకు సరిపడా యూరియాను ప్రభుత్వం సరఫరా చేస్తుంది. ఈ వానాకాలంకు సంబంధించి మన జిల్లాకి ఆగస్టు 31931 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా 26,500 మెట్రిక్ టన్నుల యూరియాను ఆగస్టు 15 వరకు మనకి ప్రభుత్వం ఇవ్వడం జరిగిందని ఆ యూరియాని ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో రైతులకు సరఫరా చేయడం జరిగిందని అన్నారు. ఇప్పటికి ప్రభుత్వం తరఫున 21 వేల మెట్రిక్ టన్నుల యూరియా, ప్రైవేట్ డీలర్స్ ద్వారా 5500 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 26,500 మెట్రిక్ టన్నుల యూరియా చేయడం జరిగింది. ఇంకా ఆగస్టు 31 వరకు మరో 5500 మెట్రిక్ టన్నుల యూరియాను ప్రభుత్వం మన జిల్లాకి అలాట్మెంట్ చేయడం జరిగిందని సోమవారం నుంచి 3000 మెట్రిక్ టన్నులు వస్తాయని అదే విధంగా వచ్చేవారం ఇంకొక 3000 మెట్రిక్ టన్నులు మొత్తం 6000 మెట్రిక్ టన్నుల యూరియా గవర్నమెంట్ నుంచి వస్తదని మనకు కావలసింది రిక్వైర్మెంట్ 5500 ఉంటే మనకు గవర్నమెంట్ 6000 మెట్రిక్ టన్నుల దాకా సరఫరా చేయడం జరుగుతుందన్నారు. అలాగే ప్రైవేట్ డీలర్స్ ద్వారా మరొక వెయ్యి మెట్రిక్ టన్నుల యూరియా ఇస్తుంది. ఈ సీజన్ కు సంబంధించి రైతులకు సరిపడే అయ్యే యురియాను రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రతిరోజు ఏ మండలాల్లో ఎంత యూరియా రైతులకు సరఫరా చేయడం జరిగిందో ఇంకెంత అవసరమవుతుందో సరిచూసుకొని ఆయా మండలాల షాపులకు సరఫరా చేయడం జరుగుతుందని, రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి, జిల్లాలో ఇన్చార్జి మంత్రివర్యులు మరియు జిల్లా మంత్రి వర్యులు రెగ్యులర్గా రైతులకు యూరియా సరఫరాపై పర్యవేక్షిస్తూ కావలసినంత ఏరియా జిల్లాకు వచ్చేలా కృషి చేస్తున్నారని యూరియా సరఫరాకు ఎక్కడ కొరతలేదని రైతులు ఎలాంటి ఆందోళన చెందరాదని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ఉత్తమ రవాణా శాఖ అధికారిగా ప్రశంసా పత్రం



అక్షర కలం /భద్రాచలం

భద్రాచలం రవాణా శాఖ యూనిట్ కార్యాలయంలో మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్‌గా, అలాగే అసోసియేషన్ ఆఫ్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్స్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మరియు %u+ూం% భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడుగా విధులు నిర్వహిస్తున్న సంగం వెంకట పుల్లయ్య , తన వృత్తి ద్వారా సమాజానికి రోడ్డు భద్రత %-% ప్రమాదాలు నివారణ కోసం వినూత్న పద్ధతుల్లో అవగాహన తరగతులు నిర్వహిస్తూ, ప్రజల్లో రహదారి భద్రతపై చైతన్యం కల్పించడంలో విశిష్టమైన సేవలు అందించారు.రోడ్డు భద్రత అవగాహనతో పాటు ఆయా సందర్భాలు పురస్కరించుకొని హెల్మెట్స్ పంపిణి చేయడం,ప్రతి ఒక్కరూ పుట్టిన రోజు, పెండ్లి రోజు వంటి ప్రత్యేక సందర్భాలలో, అలాగే లెర్నింగ్ లైసెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ సందర్భాలలో కనీసం ఒక మొక్కను నాటి ప్రేమతో పెంచాలని పర్యావరణ పరిరక్షణకు ప్రోత్సహిస్తున్నారు.రక్తదానం ద్వారా అవసరార్థుల ప్రాణాలను కాపాడాలని,రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు బాధితులను గోల్డెన్ అవర్ లో ఆసుపత్రికి చేర్చేలా చర్యలు తీసుకుని గుడ్ సమారిటన్ గా నిలవాలని పౌర బాధ్యతను గుర్తు చేస్తున్నారు.ఈ సేవలను గుర్తించి, 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా "ఉత్తమ రవాణా శాఖ అధికారి" గా ప్రశంసా పత్రంతో సన్మానించారు. ఈ అవార్డును గౌరవ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారి చేతుల మీదుగా అందుకున్నారు.ఈ కార్యక్రమంలో గౌరవ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, %xూూ%, గౌరవ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బి. రోహిత్ రాజు, %ఖూూ%, జిల్లా అధికారులు, ఉద్యోగులు, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంగం వెంకట పుల్లయ్య మాట్లాడుతూ, "నాకు ఈ అవార్డు రావడానికి తోడ్పాటు అందించిన జిల్లా రవాణాశాఖాధికారి వి.వెంకట రమణ గారికి, ఎంపిక చేసిన గౌరవ జిల్లా కలెక్టర్ గారికి, అలాగే నాతో పాటు విధుల నిర్వహణలో భాగస్వామ్యమైన అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. నాకు ప్రోత్సాహం అందించిన మరియు అందిస్తున్న రవాణా శాఖ ఉన్నతాధికారులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ అవార్డు నా వృత్తిపట్ల మరింత బాధ్యతను పెంచింది. ఇకపై ఇంకా ఉత్తమ సేవలు అందించడానికి కృషి చేస్తాను అని తెలియజేసారు అలాగే వారితో పాటు ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసా పత్రాలు అందుకున్న జిల్లా టీజీవో కార్యవర్గ సభ్యులు, గెజిటెడ్ అధికారులు, ఉద్యోగులు, కార్మికులు మరియు రవాణా శాఖలోని ఉద్యోగులందరికీ %u+ూం% భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు" తెలియజేశారు.

# భద్రాచలంలో వీధి కుక్కల స్వయ విహారం

అక్షర కలం/ భద్రాచలం

భద్రాచలం పట్టణంలో వీధి కుక్కల స్వయ విహారం రోడ్డుమీద నడవాలంటే భయపడుతున్న జనంకాలనీలో బయట రోడ్డుమీద ఎక్కడ చూసినా వీధి కుక్కలు స్వయం విహారం చేస్తున్నాయి ఒకవైపు వీధి కుక్కలు మరోవైపు ఆవులు రోడ్ల పైన అడ్డంగా రావడంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది. గతంలో బస్సులు ఢీకొని ఆవులు గాయపడ్డ సందర్భాలు చీకట్లో కుక్కల్ని ఢీకొని కింద పడ్డ వాహనదారులు ఇలా అనేక సంఘటనలు ఉన్నప్పటికీ అధికారులు మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోవట్లేదు అనే విమర్శలు వస్తున్నాయి. బయట పరిస్థితి ఇలా ఉంటే కాలనీలో ఉండేవారు అర్ధరాత్రి పూట ఇంటికి చేరుకునే సమయంలో.. ఉదయం పూట డ్యూటీ కి వెళ్లే సమయంలో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంటుందని వాపోతున్న స్థానికులు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుకుంటున్న పట్టణవాసులు.



# సఖి కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి....

నల్లగొండ,అక్షర కలం/ ప్రతినిధి :




ఈరోజు జిల్లా కలెక్టర్ శ్రీమతి ఇలా త్రిపాఠి ఐఏఎస్ గారు సఖి కేంద్రాన్ని సందర్శించి సఖి సెంటర్లోని అందిస్తున్న సేవలు అందులోని విజేతలుగా ఉన్నటువంటి మహిళలని జిల్లాలో గుర్తించి వారికి గ్రామ్య రిసోర్స్ సెంటర్ ఫర్ ఉమెన్ మరియు సెంటర్ ఫర్ ఓల్డ్ సాలిదారిటీ వారి ఆర్థిక సౌజన్యంతో జిల్లాల్లో గుర్తించబడిన సఖి విజేతలకు ఈరోజు 17 మందికి కుట్టు మిషన్లను పంపిణీ చేసి బాధితులకి ప్రభుత్వం అండగా ఉంటుందని వారికి అందుతున్న సేవలలోసేవలలో జాప్యం జరిగినట్లయితే ప్రభుత్వం చిత్తశుద్ధితో పోలీస్ మరియు న్యాయ శాఖల సమన్వయంతో త్వరితగతిన న్యాయం జరగడం కోసం కృషి చేస్తామని ఆమె అన్నారు ఈ సందర్భంగా సఖి విజేతలకు మరియు వారి యొక్క సమస్యల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండి వారికి ఏ విధమైనటువంటి సహాయం చేసినట్లయితే భవిష్యత్తులో మీరు ముందుకెళ్లగలుగుతారు వీరిని ముందుకు తీసుకెళ్లడం కోసం వివిధ ప్రభుత్వల యొక్క శాఖల సమన్వయం ఏ మేరకు అవసరము ఉన్నదో గుర్తించి వీరి కోసం జిల్లా స్థాయిలో ఒక ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సఖి విజేతలకు న్యాయం జరిగేలా చూడడం జరుగుతుందని అన్నారు సఖి కేంద్రం నందు నెలకు సుమారుగా 60 నుంచి 70 కేసులు రావడం జరుగుతుందని వారికి జిల్లాలో ఐదు రకాలైనటువంటి సేవలును ఒకేచోట అందించడంతోపాటు వారికి త్వరితగతిన న్యాయం జరిగేలా సిబ్బంది కృషి చేయడం జరుగుతుందని అన్నారు సఖి విజేతలు మానసిక స్థైర్యాన్ని పెంపొంది బలంగా దృఢంగా ఉండి వారు వారి కుటుంబ సభ్యుల సహకారంతో విజేతలుగా తయారవ్వాలని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని కె.వి కృష్ణవేణి గారు గ్రామ్య రిసోర్స్ సెంటర్ ఫర్ ఉమెన్ డైరెక్టర్ సుమలత గారు సఖి సిబ్బంది సునీత వరుణ శ్రీ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక



అక్షర కలం /భద్రాచలం

ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీ పులికంటి వెంకటేశ్వర్లు సమక్షంలో తెలంగాణ పంచాయతీ రాజ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం భద్రాచలం %డ% సమితి యూనిట్ నూతన కార్యవర్గము ఏకగ్రీవంగాఎన్నుకోవడం జరిగింది ఇందులో భాగంగా బూర్గంపాడు, భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల, మండలాలలో పనిచేస్తున్నటువంటి నాలుగో తరగతి ఉద్యోగులందరూ పాల్గొని ఈ క్రింది వారిని ఎన్నుకోవడం జరిగింది, అధ్యక్షులుగా పెరుమాళ్ళ అజయ్ కుమార్, కార్యదర్శిగా కె సందీప్, అసోసియేట్ అధ్యక్షులుగా శ్రీమతి మడివి రత్తమ్మ, ఉపాధ్యక్షులుగా కే లక్ష్మయ్య, సహాయ కార్యదర్శిగా ఎన్ మోహన్ రావు, కోశాధికారిగా జి సుబాకర్, కో ఆప్షన్ సభ్యులుగా కే యూసుఫ్, మహిళా అధ్యక్షురాలుగా బి. అనిత, కార్యదర్శిగా ఎస్ స్వాతి ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

# రేవంత్ తీరుతో నిర్మాణరంగం కుదేలు

## కెసిఆర్ వైభవం కల్పిస్తే..రేవంత్ దెబ్బతీసారు

## బిఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజ్ శ్రవణ్ విమర్శలు

హైదరాబాద్,

తెలంగాణలో నిర్మాణ రంగం కుదేలవటానికి ముఖ్య కారణం రేవంత్ రెడ్డి అని దాసోజు శ్రవణ్ ఆరోపించారు. బ్రాండ్ హైదరాబాద్ క్రియేట్ చేసిందే కేసీఆర్, కేటీ–ఆర్ అని తెలిపారు. నిర్మాణరంగానికి ముఖ్యమంత్రి నమ్మకం కల్పించలేకపోయారని పేర్కొన్నారు. బాధ్యత లేని వ్యక్తి ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చుంటే ఎలా ఉంటు–ందో చూస్తున్నామని విమర్శించారు. ఈ మేరకు సీఎం రేవంత్ సర్కార్‌పై ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా గోల్కొండలో, క్రెడాయక్ కార్యక్రమంలో సీఎం రేవంత్ సొల్లు పురాణం చెప్పారని విమర్శించారు. రేవంత్ రెడ్డికి విషం ఎక్కువ.. విషయం తక్కువ.. అని ఎద్దేవా చేశారు. మధ్యతరగతి వాడినని చెప్పుకునే రేవంత్ రెడ్డి.. తన బూట్లు–, బెల్ట్, టీ– షర్టులు ఎంత విలువనో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇతర వ్యాపారాల మీద ఉన్న యావ రేవంత్‌కు ఇంగ్లీష్ నేర్చుకోవటంలో లేదన్నారు. కుక్కతోక వంకర మాదిరి రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పోలీసులను వాడుకుని రేవంత్.. బీఆర్ఎస్ నేతలను హింసిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డికి విజన్ లేదు.. విజ్ఞం లేదని శ్రవణ్ ఆరోపించారు. ఎంత సేపు కేసీఆర్‌ను తిట్టడం, చంద్రబాబును పొగడటం తప్ప ఆయనకు ఏదీ చేత కాదని విమర్శించారు. హైదరాబాద్ అనేది రెవెన్యూ ఇంజిన్ అని పేర్కొన్నారు. నిర్మాణ రంగం బాగుంటేనే అన్ని బాగుంటాయని సూచించారు. కేసీఆర్, కేటీ–ఆర్‌ల చొరవతో హైదరాబాద్ పెట్టు–బడులకు గమ్యస్థానంగా మారిందన్నారు. హైదరాబాద్ ఇమేజ్ రేవంత్ పాలనలో డ్యామేజీ అయ్యిందని అసహనం వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీలో భవన నిర్మాణ అనుమతులు తగ్గిపోయాయని పేర్కొన్నారు. హెచ్ఎండీఏలో కార్యకలాపాలు పడకేశాయని తెలిపారు. రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీని అడ్డం పెట్టుకుని రేవంత్ బిల్డర్లను బెదిరిస్తున్నారని దాసోజు శ్రవణ్ ధ్వజమెత్తారు.---------------



# కృష్ణమ్మ పరవళ్ళు ...

## నిండుకుండలా నాగార్జునసాగర్ జలాశయం..

## 20 గేట్ల ద్వారా నీటి విడుదల....

అక్షర కలం/ ప్రతినిధి :

నాగార్జున సాగర్ లో శనివారం నాడు కృష్ణాష్టమి సెలవు దినం కావడంతో నాగార్జునసాగర్ డ్యాం అందాలను తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుండి పోటెత్తారు. గత వారం రోజులుగా నాగార్జునసాగర్ డ్యాం అందాలను చూసేందుకు పర్యాటకులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. శనివారం ఉదయం నుండి వరద ప్రవాహం స్వల్పంగా పెరగడంతో 14 గేట్ల నుండి సాయంకాలం వరకు 20 గేట్ల 5 ఫీట్లు మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.డ్యాం గేట్ల నుండి జాలు వారుతున్న నీటి సుయగాలను తిలకించేందుకు పర్యటకులు అధిక సంఖ్యలో రావడం జరిగింది.దీంతో సాగర్ పరిసర ప్రాంతాల్లో కిలోమీటర్‌కు పైగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. నాగార్జునసాగర్ డ్యామ్ అందాలను వీక్షించేందుకు రెండు తెలుగు రాష్ట్రాల పర్యటకలు పోటీ పడుతున్నారు. క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తుండడంతో కృష్ణమ్మ అందాలను తిలకించేందుకు కొన్ని వందల వాహనాలతో వేలమంది సందర్శించారు.శనివారం ఉదయం నుండి డ్యామ్ వద్ద కొత్త బ్రిడ్జి, జల విద్యుత్ కేంద్రం,





శివాలయం పుష్కర ఘాట్ పరిసర ప్రాంతాలు పర్యాటకులతో కిక్కిరిసిపోయాయి. కుటుంబ సభ్యులతో ,స్నేహితులతో సరదాగా సెల్ఫీలు దిగుతూ ఆనందంతో పరవశించిపోయారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎగువన ఉన్న డ్యాములు నుండి వరద ప్రవాహం వస్తుండడంతో వరద ఇలాగే కొనసాగితే మరో రెండు మూడు రోజులు గేట్లు తెరిచే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర టూరిజం లాంచి స్టేషన్ వద్ద ఉదయం నుండి పర్యటకులతో కిటికీటలాడింది.



### నాగార్జున సాగర్ నీటి సమాచారం :-

పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 587.50 అడుగులవద్ద నీరు నిల్వవుంది.డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 305 టీఎంసీల నీరు నిల్వ ఉంది.క్రస్ట్ గేట్ల ద్వారా 20 గేట్లు 5 ఫీట్లు 1,56,760 జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 28,217 క్యూసెక్కుల నీటిని,కుడి కాలువ ద్వారా 6006 క్యూసెక్కుల నీటిని,ఎస్.ఎల్.బి.సి ద్వారా 2,400 క్యూసెక్కుల నీటిని, నాగార్జునసాగర్ జలాశయానికి మొత్తం ఇన్ఫ్లో 1,99,544 క్యూసెక్కులు కాగా ,రిజర్వాయర్ నుండి మొత్తం 1,95,450 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు...



# నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక



అక్షర కలం /భద్రాచలం

ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీ పులికంటి వెంకటేశ్వర్లు సమక్షంలో తెలంగాణ పంచాయతీ రాజ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం భద్రాచలం %డ% సమితి యూనిట్ నూతన కార్యవర్గము ఏకగ్రీవంగాఎన్నుకోవడం జరిగింది ఇందులో భాగంగా బూర్గంపాడు, భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల, మండలాలలో పనిచేస్తున్నటువంటి నాలుగో తరగతి ఉద్యోగులందరూ పాల్గొని ఈ క్రింది వారిని ఎన్నుకోవడం జరిగింది, అధ్యక్షులుగా పెరుమాళ్ళ అజయ్ కుమార్, కార్యదర్శిగా కె సందీప్, అసోసియేట్ అధ్యక్షులుగా శ్రీమతి మడివి రత్తమ్మ, ఉపాధ్యక్షులుగా కే లక్ష్మయ్య, సహాయ కార్యదర్శిగా ఎన్ మోహన్ రావు, కోశాధికారిగా జి సుబాకర్, కో ఆప్షన్ సభ్యులుగా కే యూసుఫ్, మహిళా అధ్యక్షురాలుగా బి. అనిత, కార్యదర్శిగా ఎస్ స్వాతి ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

# ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు వెంటనే గృహ నిర్మాణ పనులు ప్రారంభించుకోవాలని రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

అక్షర కలం /ప్రతినిధి :

శనివారం ఆయన సూర్యాపేట జిల్లా, పెన్ పహాడ్ మండలం, అన్నారం గ్రామం జె ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డితో కలిసి లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ప్రభుత్వం సూచించిన విధంగా 400 నుంచి 600 చదరపు అడుగులలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని చెప్పారు. ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం దశలవారీగా బిల్లులు చెల్లిస్తుందని ,ముగ్గులు పోసిన తర్వాత బేస్ మెంట్ పూర్తి కాగానే లక్ష రూపాయలు, స్లాబ్ లెవెల్ గోడలు పూర్తి కాగానే మరో లక్ష రూపాయలు, స్లాబ్ పూర్తి కాగానే 2 లక్షల రూపాయలు, ఇల్లు పూర్తి కాగానే లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల ఖాతాకు జమ చేయటం జరుగుతుందని, ఇలా నాలుగు దశలలో 5 లక్షల రూపాయలను ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. ఇండ్లు పొందిన లబ్ధిదారులు వెంటనే ముగ్గులు పోసుకొని ఇల్లు కట్టుకోవడం ప్రారంభించాలని కోరారు.రేషన్ కార్డుల పై అయన మాట్లాడుతూ పేదవారి ఆత్మ గౌరవానికి రేషన్ కార్డులు చిహ్నం అని అన్నారు. రేషన్ కార్డులతో పాటు, సన్న బియ్యం లాంటి గొప్ప పథకాలు సూర్యాపేట జిల్లా నుండే ప్రారంభం కావడం జిల్లా వాసుల అదృష్టమని అన్నారు. పేదవారు సైతం సన్నబియ్యంతో భోజనం చేయాలన్న సదుద్దేశంతో ప్రభుత్వం రేషన్ కార్డులు ఉన్న లబ్ధిదారులకు సన్న బియాన్ని పంపిణీ



చేస్తున్నదని తెలిపారు. రేషన్ కార్డులు రాని వారు ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని, కొత్త కార్డులు జారీ నిరంతర ప్రక్రియ అని, కొత్త కార్డుకు మీ- సేవ ద్వారా ధరఖాస్తు చేసుకోవాలని ,దరఖాస్తును పరిశీలించి అర్హత ఉంటే పౌర సరఫరాల శాఖ ద్వారా కార్డు మంజూరు చేస్తారని తెలిపారు. సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి మాట్లాడుతూ అర్హత కలిగిన వారందరికీ నూతన రేషన్ కార్డులు ఇవ్వటం అలాగే సన్నబియ్యం ఇవ్వటం చాలా సంతోషం అని అన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాల మేరకు ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలు అమలు చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన ప్రతి లబ్ధిదారుడు ఇల్లు త్వరగా పూర్తి చేసుకొని గృహప్రవేశం చేసుకొని సంతోషంగా ఉండాలని కోరారు. కాగా పెనపహాడ్ మండలంలో 1477 నూతన రేషన్ కార్డులు, 613 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ పి. రాంబాబు, ఆర్డీఓ వేణుమాధవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మండల ఇంచార్జ్ అధికారి అండ్ ఎస్టి సంక్షేమ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ నాయక్, డి ఎస్ ఓ మోహన్ బాబు, పి డి హౌసింగ్ జి. సిద్ధార్థ, డి ఇ జబ్బార్ అహ్మద్, ఏ. ఇ పి రాంబాబు, పాల్గొన్నారు .

# ఆర్థిక సాయం అందజేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న.....

అక్షర కలం / ప్రతినిధి :

అనుముల మండలం పంగవానికుంట తండా గ్రామ పంచాయతీ పరిధిలోని అల్వాల అడ్డరోడ్డు లో నివాసం ఉంటున్న షేక్ మిన్మూల్లా ను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసి నేనున్నానంటూ ఆ కుటుంబానికి భరోసా ఇచ్చిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న . నాగార్జునసాగర్ నియోజకవర్గంలో అప్పన్న హస్తంగా మారిన బుసిరెడ్డి ఫౌండేషన్ ,ఆపదలో ఉన్నాను అంటే , నేనున్నానని తక్షణమే సాయం చేసి బాధ్యత కుటుంబాలకు అండగా ఉండి ధైర్యాన్ని నింపుతున్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి, అనుముల మండలం మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ , గుడి మాజీ ఛైర్మన్ బుర్రి రామిరెడ్డి,మాజీ సర్పంచ్ దశరథ, అల్వాల డీలర్ శ్రీనివాస రెడ్డి,ఓర్సు కొండలు,చామల జయంత్ రెడ్డి, కాబోయే సర్పంచ్ మెగావత్ రవి,అల్వాల తండా సీతయ్య, షేక్ ముస్తాఫ,కొడుమూరు వెంకటరెడ్డి,పోలోజు రమేష్ చారి, ఇస్రం లింగస్వామి, అనుముల కోటేష్, గజ్జల నాగార్జున రెడ్డి, గజ్జల శివారెడ్డి, షేక్ అబ్దుల్ కరీం మరియు అల్వాల అడ్డరోడ్డు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...



# 24న వురిమళ్ల ఫౌండేషన్ వార్షికోత్సవ మహోత్సవం

- 'భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం స్మారక పురస్కారం అందుకోనున్న ప్రముఖ కవి మాల్యాశ్రీ
- వురిమళ్ల శ్రీరాములు, వురిమళ్ల పద్మజ స్మారక కథల, కవితల పోటీల విజేతలకు పురస్కారాలు
- బాలల కథల పోటీల సంకలనం ఆవిష్కరణ






అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఈ నెల 24న ఖమ్మంలోని బివికె హాల్‌లో వురిమళ్ల ఫౌండేషన్ వార్షికోత్సవ మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు వ్యవస్థాపకులు భోగోజు ఉపేందర్‌రావు, వురిమళ్ల సునంద(భోగోజు) తెలిపారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వురిమళ్ల సునంద మాట్లాడుతూ సమాజంలో తనకు గుర్తింపు తెచ్చిన అక్షరం రుణం తీర్చుకునేందుకు 2019లో వురిమళ్ల ఫౌండేషన్‌ను ప్రారంభించామన్నారు. 'మా తాత నేర్పిన విలువలతో నా జీవితం సాగింది. సోదరి లాగా కాకుండా అమ్మ తర్వాత అమ్మగా సేవలు చేసిన నా సోదరి అత్త, భర్తల రాక్షసత్వానికి బలైంది. వారిద్దరి జీవితాలను ఈ సమాజానికి గుర్తు చేసేందుకు వారి పేరు మీదన కథల, కవితల పోటీలు నిర్వహిస్తూ నగదు పురస్కారాలు అందచేస్తున్నాం. మా వారిని, వారి కుటుంబ సభ్యులను ఎంతో ఉన్నతంగా తీర్చిదిద్దిన మా అత్త, మామ పేరు మీద ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎనలేని సాహిత్య సేవ చేస్తున్న సాహితీ మూర్తులకు భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం స్మారక సాహిత్య పురస్కారం అందచేస్తున్నామని తెలిపారు. అంతేగాకుండా ప్రతి ఏడాది అంతర్జాతీయ స్థాయిలో వర్ధమాన రచయితలతో పాటు బాలలకూ కథలు, కవితల పోటీలు నిర్వహిస్తూ పురస్కారాలను అందచేస్తున్నామన్నారు.

భోగోజు సముద్రమ్మ - పురుషోత్తం పురస్కారం :

ప్రతి ఏడాది ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని లబ్ధప్రతిష్టులైన సాహితీవేత్తలకు భోగోజు సముద్రమ్మ - పురుషోత్తం పురస్కారంతో పాటు పది వేల నగదు బహుమతిని అందచేస్తున్నామని సునంద తెలిపారు. ఈ ఏడాది ప్రముఖ కవి మాల్యాశ్రీకి ఈ పురస్కారాన్ని అందచేయనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం స్మారక పురస్కారాన్ని 2019లో ఉమ్మడి ఖమ్మం జిల్లా అభినవ మొల్ల చక్రవర్తుల లక్ష్మీ నర్సమ్మకి, 2020లో ప్రముఖ సాహితీ వేత్త, ఆంగ్ల అధ్యాపకులు కీ.శే పొత్తూరి వేంకట సుబ్బారావుకు, 2021లో ప్రముఖ కవి, రచయిత, అధ్యాపకులు డాక్టర్ దిలావర్‌కి, 2022 లో ప్రముఖ కవయిత్రి, తెలంగాణ గజల్ రచయిత్రి కీ.శే భైరి ఇందిరకి, 2023లో ప్రముఖ రచయిత, నంది అవార్డు గ్రహీత తాటికొండాల నర్సింహారావుకు, 2024లో ప్రముఖ కథా రచయిత్రి సమ్మెట ఉమాదేవికి అందచేశామని తెలిపారు.

వురిమళ్ల శ్రీరాములు, వురిమళ్ల పద్మజ స్మారక కథల, కవితల పోటీలు :

అంతర్జాతీయ స్థాయిలో వురిమళ్ల శ్రీరాములు స్మారక కథల పోటీలు, వురిమళ్ల పద్మజ స్మారక కవితల పోటీలు నిర్వహించామని, విజేతలకు ఈ వార్షికోత్సవంలో నగదు పురస్కారాలను అందచేయనున్నామని సునంద తెలిపారు. వురిమళ్ల శ్రీరాములు స్మారక కథల పోటీల్లో 5 వేల నగదు పొందిన ప్రథమ బహుమతిని రంగనాథ్ సుదర్శన్(ఇల్లందు) రాసిన మైలంటని మహాలక్ష్మీ కథ, 4 వేల నగదు పొందిన ద్వితీయ బహుమతిని యస్వీ కృష్ణ(హైదరాబాద్) రాసిన ఇంధనం కథ గెలుచుకుందన్నారు. 3వేల నగదు పొందిన తృతీయ బహుమతిని జివి హేమలత(గుంటూరు) రాసిన గ్రహణం కథ గెలుచుకుందన్నారు. వెయ్యి రూపాయల కన్సోలేషన్ బహుమతులను మంత్రిపగడ శ్రీనివాసరావు(ఖమ్మం), పెమ్మరాజు విజయరామచంద్ర(హైదరాబాద్), ఎస్బిఎస్ శ్రీనివాస్ పోలిశెట్టి(కాకినాడ) రాసిన కథలు గెలుచుకున్నాయన్నారు. వురిమళ్ల పద్మజ స్మారక కవితల పోటీల్లో 4 వేల నగదు ప్రథమ బహుమతిని చిందం రమేష్(జగిత్యాల) రాసిన కవిత, 3 వేల నగదు ద్వితీయ బహుమతిని పొత్తూరి సీతారామరాజు(కాకినాడ) రాసిన సాగనీ పయనం కవిత, 2 వేల నగదు తృతీయ బహుమతిని అవ్వారు శ్రీధర్‌బాబు(నెల్లూరు) రాసిన జూమ్ చెయ్ కవిత గెలుచుకుందన్నారు. వెయ్యి రూపాయల పొందే కన్సోలేషన్ బహుమతులను శింగరాజు శ్రీనివాసరావు(ఒంగోలు), కటుకోజ్వల రమేష్(ఖమ్మం), మామిడిశెటిట శ్రీనివాసరావు(పశ్చిమగోదావరి) రాసిన కవితలు గెలుచుకున్నాయన్నారు.

బాలసాహిత్య సేవ :

'నాకిష్టమైన బాలసాహిత్యాన్ని ప్రోత్సహించేందుకు ప్రతి ఏటా విద్యార్థులకు కథల, కవితల పోటీలు నిర్వహిస్తూ విజేతలకు బహుమతులు అందచేస్తున్నామని' సునంద తెలిపారు. ఇప్పటికే బాలల కోసం అనేక రచనలు చేశాను. ప్రతి ఏటా బాలలతో రాయించి పుస్తకాన్ని తీసుకొస్తున్నామని తెలిపారు. ఈ వార్షికోత్సవంలో రెండు పుస్తకాలను ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. వార్షికోత్సవ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండి ప్రముఖ కవులు ముఖ్య అతిథులుగా హాజరు కానున్నట్లు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని సాహితీవేత్తలు, సాహితీ అభిమానులు, కవులు, రచయితలు, కళాకారులు ఈ కార్యక్రమానికి హాజరై విజ యవంతం చేయాలని కోరారు. ఈ మీడియా సమావేశంలో అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్ పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం అర్హత ఉన్న వారందరికీ రేషన్ కార్డుల మంజూరు

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట,అక్షర కలం/ ప్రతినిధి :

శనివారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సమావేశ మందిరంలో తెలంగాణ పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ వీణా రెడ్డి, అదనపు కలెక్టర్ పి. రాంబాబు లతో కలిసి సూర్యాపేట రూరల్ , చివ్వెంల మండలాలకు చెందిన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను, ఇందిరమ్మ ఇండ్ల మంజూరీ పత్రాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....రాష్ట్ర వ్యాప్తంగా హుజూర్నగర్ నుండి సన్నబియ్యం , తిరుమలగిరి నుండి నూతన్ రేషన్ కార్డులు పంపిణి చేయటం సూర్యాపేట జిల్లా అదృష్టం అని అన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాల పంపిణీలో భాగంగా, శనివారం చివ్వెంల మండలంలో 1856 నూతన రేషన్ కార్డులు, 526 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు ఇవ్వడం జరుగుతున్నదని, అలాగే సూర్యాపేట రూరల్ మండలంలో 1654 రేషన్ కార్డ్స్, 740 ఇందిరమ్మ ఇల్లు మంజూరి పత్రాలు అందజేయడం జరుగుతున్నదని తెలిపారు. రేషన్ కార్డులు రాని వారు ఆందోళన పడాల్సిన అవసరం లేదని, కొత్త కార్డుకు మీ -సేవ ద్వారా ధరఖాస్తు చేసుకోవాలని, అర్హత ఉంటే తహసీల్దార్ పరిశీలించి పౌర సరఫరాల శాఖ ద్వారా కార్డు మంజూరు చేస్తారని తెలిపారు. సన్నబియ్యం పంపిణిలో రేషన్ డీలర్లుకీలక పాత్ర పోషించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం 400 నుంచి 600 చదరపు అడుగులలోపే ఇంధీరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని చెప్పారు.ముగ్గులు పోసిన తర్వాత ఫొటో క్యాప్చర్ చేస్తామని, బేస్ మెంట్ పూర్తి కాగానే లక్ష రూపాయలు, స్లాబ్ లెవెల్ గోడలు పూర్తి కాగానే లక్ష రూపాయలు, స్లాబ్ పూర్తి కాగానే 2 లక్షల రూపాయలు, ఇల్లు పూర్తి కాగానే లక్ష రూపాయలు ఇలా నాలుగు దశలలో 5 లక్షల రూపాయలను ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తుందని తెలిపారు. ఇండ్లు పొందిన లబ్ధిదారులు వెంటనే ఇండ్ల నిర్మాణం ప్రారంభించుకోవాలని కోరారు.ఇందిరమ్మ ఇళ్ల కొరకు ప్రభుత్వం ఇసుకను ఉచితంగా ఇస్తుందని, ట్రాన్స్పోర్ట్ ఖర్చులు లబ్ధిదారులు భరించాలని , తాపీ మేస్త్రీలు, సిమెంటు,ఇనుము తదితర నిర్మాణసామాగ్రి ధరలు అదుపులో ఉంచేందుకు మండల స్థాయిలో ధరల నియంత్రణ కమిటీ ఏర్పాటు చేశామని, ఈ బృందం సమావేశం ఏర్పాటు చేసుకొని మేస్త్రీలతో, వ్యాపారస్తులతో మాట్లాడి ధరలను అదుపులో ఉంచేలా చూస్తుందని తెలిపారు.ఏమైనా సందేహాలు ఉంటే మండల స్థాయిలో హౌసింగ్ ఏ ఇ ని, గ్రామస్థాయిలో గ్రామ సెక్రెటరీ ని సంప్రదించాలని, నిర్మాణాలు పూర్తయిన ఇండ్లను పరిశీలించి ప్రతివారం నగదును లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తారని కలెక్టర్ తెలిపారు.తెలంగాణ రాష్ట్ర పర్యాటక సంస్థ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ పేదవారి ఆత్మ గౌరవనికి రేషన్ కార్డులు చిహ్నం అని అన్నారు. సూర్యాపేట జిల్లా నుండే సన్నబియ్యం , నూతన్ రేషన్ కార్డులు పంపిణీ ప్రారంభించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. దేశంలో ఏ నాయకుడు ఆలోచించని విధంగా ధనవంతులతో పాటు, పేదవారు సన్న బియ్యం తినాలనే ఆలోచన మన ముఖ్యమంత్రికి,మంత్రికి రావటం వారి గొప్పతనం అని కొనియాడినారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇల్లు ఇవ్వాలని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు 20 లక్షల ఇండ్లు నిర్మించారాని, తిరిగి ఇప్పుడు నియోజవర్గానికి 3500 చొప్పున మొత్తం 5 సంవత్సరాలలో 20 లక్షల ఇండ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రతి పేదవాడికి కడుపునిండా భోజనం అందించదానికే సన్న బియ్యం అందిస్తున్నామని, ఆరోగ్య శ్రీ ద్వారా 10 లక్షల వైద్య ఖర్చులు అందిస్తున్నామని, 200 యూనిట్ల ఉచిత కరెంటు, 500 రూపాయలకు ఎల్ పి జి గ్యాస్, రైతు రుణమాఫీ అమలు చేశామని, సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇచ్చామని, వ్యవసాయం దండగ అన్నదాన్ని పండగ చేసి చూపించామని చెప్పారు. సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి మాట్లాడుతూ అర్హత కలిగిన వారందరికీ నూతన రేషన్ కార్డులు ఇవ్వటం, అలాగే సన్నబియ్యం ఇవ్వటం చాలా సంతోషం అని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రేషన్ కార్డు లో ఎంతమంది ఉన్నా నలుగురికి మాత్రమే 4 కేజీ ల చొప్పున బియ్యం ఇచ్చారని, తెలంగాణ ఏర్పడిన తర్వాత కార్డులో ఉన్న అందరికి 6 కేజీ ల చొప్పున ఇచ్చామని తెలిపారు.ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాల మేరకు ప్రభుత్వం ఏర్పాటు చేసాక అన్ని అమలు చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన ప్రతి లబ్ధిదారుడు ఇల్లు త్వరగా పూర్తి చేసుకొని గృహప్రవేశానికి తనను ఆహ్వానించాలని కోరారు. మార్కెట్ కమిటీ చైర్మన్ వీణా రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉన్నదని, గతంలో ఎన్నడు లేని విధంగా ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు అర్హత ఉన్న ప్రతి పేదవాడికి అందేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్డీఓ వేణుమాధవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్,డి ఎస్ ఓ మోహన్ బాబు, హౌసింగ్ పి .డి జి. సిద్ధార్థ, డి ఇ జబ్బార్ అహ్మద్, ఏ. ఇ పి రాంబాబు, హౌసింగ్ ఇన్స్పెక్టర్ అబ్దుల్లా, తదితరులు, పాల్గొన్నారు.



## యుద్ధం వద్దు శాంతి ముద్దు




**అక్షర కలం /ప్రతినిధి :**

డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం నల్గొండ క్లాక్ టవర్ సెంటర్లో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ మాట్లాడుతూ ఇజ్రాయిల్ యుద్ధోన్మాదం ఖండించాలని పాలస్తీనా పై గత ఏడాదిన్నరగా ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని ఆపాలని ప్రపంచ శాంతిని కాపాడాలన్నారు. లిప్రపంచ శాంతిని కాపాడాలని ఆగస్టు 18న నల్గొండలో జరిగే శాంతి ర్యాలీలో ప్రముఖులు మేధావులు యువకులు విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలన్నారు. అమెరికా అండతో ఇజ్రాయిల్ యుద్ధం పేరిట పాలస్తీనాలో చిన్నపిల్లలను సైతం వదల కుండా చంపుతున్నారు, ఇప్పటివరకు 85000 మంది చిన్న, పెద్ద చనిపోయారు లక్షల మంది నిరాశ్రయులయ్యారు, అనేక భవనాలు నేలమట్టమయ్యాయి. యుద్ధాన్ని ప్రపంచానికి తెలియజేస్తున్నరు అన్ని 245 మంది జర్నలిస్టులను చంపారు. పాలస్తీనా పై ఇజ్రాయిల్ యుద్ధాన్ని ఆపాలని ఐక్యరాజ్యసమితి సూచనలు చేసిన అమెరికా సామ్రాజ్యవాద నియంతృత్వ ధోరణితో వివరిస్తున్న తీరును మేధావులు శాంతికాముకులు వామపక్షాలు ఖండించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పుల్లెంల శ్రీకర్, గుండాల నరేష్ డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి,వడ్డగాని మహేష్, గద్దపాటి సుధాకర్ ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు కిరణ్, సైఫ్ జిల్లా నాయకులు పోకల శశి,బొడ్డుపల్లి నరేష్, గంజి రాజేష్,వంశీ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో చనిపోయిన బర్రె...



**అక్షర కలం /ప్రతినిధి :**

నీలగిరి, ఆగస్టు16. విద్యుత్ షాక్తో బర్రె మృతి చెందిన సంఘటన శుక్రవారం సాయంత్రం నల్లగొండ పట్టణంలోని గిరికబాయిగూడెం జరిగింది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన బండారు రమణమ్మ గెదెలను మోపుకుంటూ జీవనం సాగిస్తుంది. ఎప్పటిలాగే పట్టణ శివారు ప్రాంతం అయిన గిరికబాయిగూడెంకు బర్రెలను మోపేందుకు వెళ్లగా అందులో ఒకటి తప్పించుకుని వెళ్లింది. ఎప్పుడు కూడా అలా తప్పించుకున్న బర్రె దూడకోసం ఇంటికి వచ్చేదని కానీ శుక్రవారం మాత్రం రాకపోవడంతో వెతికి చూడగా పోలంలో విద్యుత్ వైర్లకు తగిలిఉందని తెలిపారు. వెంటనే కరెంటు అధికారులకు పోన్ చేసి విద్యుత్ను నిలినివేసి బర్రెను చూడగా అప్పటికే చనిపోయిందని పేర్కొన్నారు. చనిపోయిన బర్రె ప్రతిరోజు పది లీటర్ల పాలు ఇచ్చేదని బర్రె మరణంతో రమణమ్మకు సుమారు రెండు లక్షల వరకు నష్టం వాటిల్లిందని తెలిపారు. విద్యుత్ అధికారులు తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## మున్నేరు, పాలేరు రిజర్వయర్ ప్రాంతాలను సందర్శించిన అడిషనల్ డీసీపీ

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఎగువ ప్రాంతంలో అధిక వర్షాల మూలంగా ఖమ్మం మున్నేరులో వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేట మున్నేరు, పాలేరు రిజర్వయర్ ప్రాంతాలను అడిషనల్ డీసీపీ లా %ఒ% అర్డర్ ప్రసాద్ రావు సందర్శించి, పోలీస్ అధికారులను, స్థానిక ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నీట మునిగిన రోడ్లు,వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని, చేపాల వేటాకు వెళ్లవద్దని, పశువుల కాపర్లు చెరువులు,వాగులు దాటవద్దని,



యువకులు సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లవద్దనిసూచించారు. అత్యవసర సమయాల్లో డయల్ 100కు, స్థానిక పోలీసులకు, పోలీస్ కంట్రోల్ సెల్ నెంబర్ 8712659111 సమాచారం అందిచాలని సూచించారు. వాగుల వద్ద పోలీస్ పెట్రోలింగ్ పెంచి ప్రమాద హెచ్చరికలను తెలియజేసేలా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చెరువులు,వరద నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకొని వంతెనలు, చప్టలపై బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రమాదాల భారీన పడకుండా వాహనాల రాకపోకలను నిషేధించాలని పోలీస్ అధికారులకు సూచించామని తెలిపారు.



# శిలాఫలకం వేశారు నిర్మాణాలు మరిచారు

**నల్లగొండ,అక్షర కలం ప్రతినిధి :**

సిపిఎం ప్రజా సమస్యల అధ్యయనంలో బయటపడిన మైనార్టీ గురుకుల బాలికల పాఠశాల. 2007 ఆగస్టులో నల్గొండ పట్టణంలో మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల నిర్మాణానికి శిలాఫలకం వేసి నిర్మాణం మరిచిన విధానం మైనారిటీల పట్ల ఉన్న చిత్తశుద్ధి కనిపిస్తుందని సిపిఎం నల్గొండ జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య అన్నారు శనివారం సిపిఎం స్థానిక సమస్యల సర్వే లో భాగంగా కలెక్టర్ వెనుక భాగంలో 6 ఎకరాల స్థలంలో మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల నిర్మాణానికి వేసిన శిలాఫలకాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2007లో ఎమ్మెల్యేగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉన్న కాలంలో నలగొండ పట్టణంలో అద్దె భవనంలో కొనసాగుతున్న మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలకు సొంత భవనం నిర్మించడం కోసం 6 ఎకరాల స్థలం కేటాయించి 50 లక్షల రూపాయల



వ్యయంతో నిర్మించడానికి శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. 18 సంవత్సరాలు గడిచిన శిలాఫలకం శిథిలావస్థకు చేరిందే తప్ప పాఠశాలకు పునాది రాయి కూడా పడలేదని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు అభివృద్ధి అంటూ వేసిన శిలాఫలకాలలో నిర్మాణం జరిగినవి ఎన్ని శిథిలావస్థకు చేరినవి ఎన్ని ఒకసారి పరీక్షించుకోవాలని కోరారు నల్గొండ పట్టణంలో మైనారిటీ గురుకుల పాఠశాల అద్దే భవనంలో కొనసాగుతూ మౌలిక సదుపాయాలు మరుగుదొడ్లు ఆటో స్థలం మంచినీటి సదుపాయం లేకుండా బాలికలు విద్య ఎలా కొనసాగిస్తారని ప్రశ్నించారు. మైనారిటీల పట్ల ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల నిర్మాణం చేసి బాలికల విద్య కొనసాగే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు లిఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, అవుట రవీందర్ ,గాదె నరసింహ, సలివోజు సైదాచారి, గంజి రాజేష్, లాజర్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనారిటీల ఐక్యతకు ఆర్.పి.వి..



**100 కమిటీల స్ఫూర్తితో ఖమ్మం కార్పొరేషన్ లో రాజ్యాంగ పరిరక్షణ వేదిక ప్రవేశం..**

**ఖమ్మం నగరంలో ఆర్పి వి నూతన కమిటీల అరంగేట్రంతో నేతల్లో ఫుల్ జోష్..**

**నూతన కమిటీ నేతలకు ఆర్పివి సంస్థ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ**



**ఘన సత్కారం..**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి**

ముస్లిం మైనారిటీల ఐక్యతకు రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ కార్యక్రమాలే నిదర్శమని ఆ సంస్థ ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ అన్నారు.. ఖమ్మం జిల్లాతో పాటు సమీప జిల్లాలైన సూర్యాపేట మహబూబాబాద్ జిల్లాలలో 100 కమిటీలను దిగ్విజయంగా పూర్తి చేసుకొని ఖమ్మం కార్పొరేషన్లో అడుగుపెట్టడం శుభపరిణామని ఆయన ఉద్ఘాటించారు.. తమ సంస్థ కార్యక్రమాల అంశంలో ఖమ్మం కార్పొరేషన్ లో కూడా సంస్థ కార్యక్రమాలను వేగవంతం చేయడంలో భాగంగా నూతన కమిటీలను నియమించేందుకు సన్నాహాలు చేశామని ఆయన అన్నారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో ముస్లిం మైనార్టీల ఆదరాభిమానాలు ఆప్యాయత అనురాగాలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. 100 కమిటీల స్ఫూర్తితో ఖమ్మం కార్పొరేషన్ లో రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ కార్యక్రమాల కార్యచరణ ప్రవేశం జరిగిందని వెల్లడించారు. ఖమ్మం నగరంలో ఆర్పి వి నూతన కమిటీల అరంగేట్రంతో నేతల్లో ఫుల్ జోష్ హర్షించదగ్గ అంశమని తెలిపారు..

**ఖమ్మం నగరంలోని మోమినాన్ ప్రాంతంలో నూతన కమిటీ నియామకం.**

అధ్యక్ష, కార్యదర్శులుగా షేక్ నూరుల్ హక్ (అడ్వకేట్), మహమ్మద్ పాషా, గౌరవ సలహా దారులుగా హాఫీస్ జాకివునల్లాహ్, సయ్యద్ ఇస్మాయిల్ ల నియామకం..

అధ్యక్ష, కార్యదర్శులుగా షేక్ నూరుల్ హక్ (అడ్వకేట్), మహమ్మద్ పాషా, గౌరవ సలహా దారులుగా హాఫీస్ జాకివునల్లాహ్, సయ్యద్ ఇస్మాయిల్, సహాయ కార్యదర్శిగా సయ్యద్ అబ్దుల్ హలీం, కార్యవర్గ సభ్యులుగా షేక్ ఖాదర్ బాషా మహమ్మద్. జుబేర్ మహమ్మద్ ఫరీద్, మహమ్మద్ ఖలీద్ ఇమ్రాన్, సయ్యద్ వసి, మహమ్మద్ ఆసిఫ్ ఖాన్, మహమ్మద్ తఖి, సయ్యద్ యాకుబ్, సయ్యద్ సలీం,సయ్యద్ అశ్వాక్, సోషల్ మీడియా ఇన్చార్జిగా అబ్దుల్ అహద్ (జర్నలిస్ట్) లను జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ నియమించారు. అనంతరం నూతన కమిటీ నేతలకు ఆయన ఘనంగా సత్కారించారు..అనంతరం నూతన కమిటి నేతలకు , సభ్యులకు సీనియర్ నాయకులు ఖలీల్ అహ్మద్ (విశ్రాంత ఉపాధ్యాయులు), నిజాంపేట ముస్లిం మైనార్టీ నాయకులు డాక్టర్ ఖైసర్, అహ్మద్ పాషా, పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ నజీరుద్దీన్, పాండురంగాపురం మస్జిద్ - ఎ - ఖుబా మాజీ సదర్ మహమ్మద్, రెహమాన్ శుభాకాంక్షలు తెలిపారు.

# స్థానిక సంస్థలల్లో సత్తా చాటుతాం...

**కాంగ్రెస్ పార్టీ మండల స్టీరింగ్ కమిటీ నియామకం...**

**పుల్ల రామకృష్ణ మండల ఇంచార్జి.**

**అక్షర కలం /ప్రతినిధి :**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని పటిష్ట పరిచి అన్ని స్థానాల్లో స్థానిక ప్రజా ప్రాతినిధ్యాన్ని పెంచాలని కాంగ్రెస్ మండల పార్టీ ఇంచార్జి పుల్ల రామకృష్ణ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం రేషన్ కార్డుల పంపిణీ, సన్న బియ్యం పథకం, 200 యూనిట్ల ఉచిత కరెంటు మరియు మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం లాంటి అనేక సంక్షేమ పథకాలతో సామాన్య ప్రజలు ఆనందంగా ఉన్నారని అన్నారు. మరోవైపు మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ పలు అభివృద్ధి పనులకు కోట్లాది రూపాయలు వెచ్చించి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి పాటుపడుతున్నారని అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి మండలంలోని అన్ని గ్రామాలలో ప్రచారం చేస్తూ స్థానిక నాయకత్వం బలపడేలా పార్టీని మరింత పటిష్టం చేయాలన్నారు. ప్రజల్లో ఉన్న ఆదరాభిమానాలతో మండలంలో కాంగ్రెస్ పార్టీ ఎదురులేని శక్తిగా ఎదిగిందని అన్నారు. కార్యకర్తలను సమన్వయపరుస్తూ పార్టీ కార్యకలాపాలను కొనసాగించేందుకు మండల స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్టీరింగ్ కమిటీలో కంది తిరుపతిరెడ్డి (మార్కెట్ కమిటీ చైర్మన్), గీకురు రవీందర్ (మాజీ జెడ్పిటిసి సభ్యులు), చిట్టుమల్ల రవీందర్ (డిసిసి ప్రధాన కార్యదర్శి), ఐరెడ్డి సత్యనారాయణరెడ్డి (డీసీసీ అధికార ప్రతినిధి), కూతురు రవీందర్ రెడ్డి (సింగిల్ విండో డైరెక్టర్), వంగర మల్లేశం, పిట్టల రజిత (మాజీ సర్పంచులు) పూదరి వేణు గోపాల్, అందె సురేష్, బోయిని వంశీకృష్ణ మరియు కానుగంటి సత్యనారాయణ రెడ్డి సభ్యులుగా ఉంటారు. ప్రత్యేక ఆహ్వానితులు పోలు స్వప్న (మండల మహిళా అధ్యక్షురాలు) బోయిని వేణు గోపాల్ (మండల యువజన అధ్యక్షులు). సోషల్ మీడియా మండల కన్వీనర్ గా గట్టు ప్రశాంత్, కో-కన్వీనర్లుగా బుర్ర శ్రీనివాస్, జిల్లెల్ల రమేష్, మిట్టపెల్లి ఆదర్శ్, మార్క రాజు, బోయిని ప్రశాంత్, బొడ్డు ప్రశాంత్ లను నియామకం చేసినట్లు ఆయన తెలిపారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955